శనివారం
17•3•2018
హైదరాబాద్
• వెల.5 రూ.
• సంపుటి 7 • సంచిక 279
• పేజీలు : 22 + (24/16)

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE



PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

జాతీయస్థాయిలో బలపడుతున్న ప్రత్యామ్నాయ వేదికలు.. బలహీనపడుతున్న ఎన్డీయే



ప్రాంతీయశక్తుల పునరేకీకరణ!

బీజేపీకి దూరమవుతున్న కీలక పక్షాలు

రానున్న ఎన్నికల్లో నరేంద్ర మోదీ నాయకత్వానికి సవాల్!

సంకేతాలిస్తున్న తాజా రాజకీయ పరిణామాలు

టీడీపీ అవిశ్వాస తీర్మానం.. మద్దతిచ్చిన వివిధ ప్రాంతీయ, జాతీయ పార్టీలు

న్యూఢిల్లీ, మార్చి 16:

వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అనూహ్యంగా ఉండబోతున్నాయా? 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత క్రమక్రమంగా దేశమంతటా విస్తరిస్తున్న కమలనాథుల దూకుడుకు.. ప్రధాని నరేంద్రమోదీ హవాకు అడ్డుకట్ట పడనున్నదా? నాలుగేండ్లుగా తలోదిక్కున ఉన్న పలు ప్రాంతీయ పార్టీలు మోదీ సర్కారుకు కలిసికట్టుగా 'సెగ' పెడుతాయా? దేశవ్యాప్తంగా కొద్ది రోజులుగా చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, పునరేకీకృతమవుతున్న ప్రాంతీయ పార్టీలు, ముందుకొస్తున్న 'కొత్త కూటమి' ప్రయత్నాలు, ఎన్డీయే కూటమికి రోజురోజుకు దూరమవుతున్న భాగస్వామ్యపక్షాలు, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో బీజేపీకి కలవరం కలిగించిన పరిణామాలను గమనిస్తే.. అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. లోతుల్లోకి వెళ్లి గమనిస్తే ఇవి ఎన్డీయే భవిష్యత్తును అగమ్యగోచరం చేస్తున్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కేవలం రెండు పార్లమెంటు నియోజకవర్గాలు మాత్రమే ఉన్న త్రిపురలో సాధించిన విజయాన్ని గొప్పగా చెప్పుకొని, తమ అప్రతిహత యాత్రలో ఇదొక భాగమని భావించిన బీజేపీకి దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం యూపీలో ఎస్పీ-బీఎస్పీ ప్రయోగాత్మక ఐక్యత కోలుకోలేని షాక్ ఇచ్చింది. అక్కడి సీఎం, డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహించిన గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ స్థానాల్లో బీజేపీ దారుణ పరాజయాన్ని చవిచూసింది. దానికితోడు బీహార్‌లోని అరారియా లోక్‌సభ నియోజకవర్గంలో ఆర్జేడీ గెలుపు బీజేపీకి మింగుడు పడటంలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జాతీయస్థాయిలో బలమైన ప్రజాకూటమి ఏర్పాటుకు ప్రయత్నాలు మొదలుపెట్టడం, అందుకు మమతాబెనర్జీ వంటి ముఖ్యనేతలు మద్దతు పలుకడంతో జాతీయ రాజకీయాల్లో కీలకమైన మలుపు మొదలైందని అంటున్నారు. ఇప్పటికే తెలంగాణ అభివృద్ధి తీరుతెన్నులను వివిధ రాష్ట్రాలకు, కేంద్ర ప్రభుత్వానికి అధ్యయనాంశంగా మార్చిన కేసీఆర్.. తెలంగాణ తరహా ప్రయోగాన్ని జాతీయ స్థాయిలో చేసేందుకు సిద్ధపడుతుండటంతో రాజకీయ చర్చ మొదలైంది. మరోవైపు వరుసగా ఒకొక్కక్క భాగస్వామ్య పక్షాన్ని కోల్పోతున్న ఎన్డీయేకు తాజాగా టీడీపీ షాక్ ఇచ్చింది. తాను ఎన్డీయే కూటమినుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించడం, ఎన్డీయే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఇవ్వడం, దానికి కాంగ్రెస్, వామపక్షాలతోపాటు మమతాబెనర్జీ నాయకత్వంలోని తృణమూల్‌కాంగ్రెస్, ఇతర ఎన్డీయేయేతర పక్షాలు మద్దతు పలుకడంతో ఎన్డీయేకు బీటలు వారుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

యూపీతో బీజేపీకి ఇక్కట్లు మొదలు?

గత లోక్‌సభ ఎన్నికల్లో యూపీ నుంచి తన మిత్రపక్షాలతో కలిపి 73 స్థానాలను బీజేపీ గెలుచుకున్నది. కానీ.. గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాలు బీజేపీకి దిగ్భ్రాంతి కల్గించాయి. ఎస్పీ-బీఎస్పీ ఐక్యతాప్రయోగం ఇక్కడ సత్ఫలితాన్నిచ్చింది. ఇదే పరంపర కొనసాగితే ఈ రెండు పార్టీలు యూపీలో 57 స్థానాల్లో గెలిచే అవకాశాలు ఉంటాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ ఇక్కట్లు ఈ రాష్ట్రంతోనే మొదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక బీహార్‌లో లాలూ తనయుడు, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్.. అధికార జేడీయూ – బీజేపీ కూటమిని గట్టిగా ఢీకొట్టి అరారియా లోక్‌సభ స్థానంతోపాటు మరో అసెంబ్లీ స్థానంలో విజయం సాధించారు. 2015లో జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేతో కలిసి పనిచేసిన మాజీ సీఎం జీతన్‌రాం మాంఝీ ఈ ఉప ఎన్నికల్లో ఆర్జేడీకి మద్దతు పలికారు. ఇది కూడా రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఇబ్బందికర పరిస్థితులను సృష్టించే అవకాశం ఉంది. మరోవైపు 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని మహారాష్ట్రలో ఎన్డీయే మిత్రపక్షం శివసేన ప్రకటించింది. ఇప్పటికే పంజాబ్‌లో అధికారానికి దూరమైన అకాలీదళ్.. బీజేపీతో అంటీముట్టనట్లే వ్యవహరిస్తున్నదన్నది. పశ్చిమబెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ బలమైన శక్తిగా ఉన్నది. జమ్ముకశ్మీర్‌లోని పీడీపీ, బీజేపీ ప్రతి అంశంలోనూ పరస్పరం విభేదిస్తున్నాయి. ఇటువంటి సమయంలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ కూడా బీజేపీకి దూరం కావడం

మిగతా 5వ పేజీలో

ఎండల్లో ఊరట

- అనూహ్యంగా మారిన వాతావరణం.. చల్లబడిన రాష్ట్రం
- పలుచోట్ల తేలికపాటి వర్షాలు.. అచ్చంపేటలో వడగండ్లు
- రాష్ట్రంపై క్యుములోనింబస్ మేఘాల ప్రభావం
- నేడు, రేపు పలుచోట్ల చిరుజల్లులు



నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో వర్షానికి వేరుశనగ తడువకుండా కవర్లు కప్పిన రైతులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:

ప్రచండభానుడి ప్రభావంతో బెంబేలెత్తిపోయిన రాష్ట్ర ప్రజలు.. వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ఊరట చెందుతున్నారు. రెండురోజుల కిందటివరకు అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదై ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన జనం.. మబ్బులు పట్టి చిరుజల్లులు కురువడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. శుక్రవారం హైదరాబాద్‌తోసహా రాష్ట్రంలోని పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో గంటపాటు

మిగతా 2వ పేజీలో

దేశమంతటా కేసీఆర్ వైద్యం

తెలంగాణ బాటలో మోదీ హెల్త్‌కేర్!.. రాష్ట్రానికి వచ్చి అధ్యయనం చేసిన కేంద్ర అధికారులు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పలు పథకాలు ఇతర రాష్ట్రాలతోపాటు, కేంద్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. రాష్ట్రంలో అమలవుతున్న పలు పథకాలను ఇప్పటికే అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి. తాజాగా పేదలకు వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన విధానాలను దేశవ్యాప్తంగా అమలుచేయాలని కేంద్రం భావిస్తున్నది. నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ స్కీమ్ కింద దేశవ్యాప్తంగా ప్రజలకు వైద్యం అందించేందుకు కేంద్రం ప్రకటించిన హెల్త్‌స్కీమ్‌కు సీఎం కేసీఆర్ చేపట్టిన ఆరోగ్యపథకాలే స్ఫూర్తినిచ్చాయి. 60% కేంద్రం, 40% రాష్ట్రాల నిధులతో మోదీ హెల్త్‌కేర్ పథకాన్ని అమలుచేయాలని కేంద్రం సంకల్పించింది. దీని విధివిధానాల రూపకల్పనలో భాగంగా ఇటీవల కేంద్ర వైద్యశాఖ అధికారులు హైదరాబాద్‌కు వచ్చి వైద్యరంగంలో తెలంగాణ అమలుచేస్తున్న విధానాలను అధ్యయనం చేసివెళ్లారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. ప్రజలందరికీ వైద్యసేవలు అందించడానికి సమగ్ర ప్రణాళికలను రూపొందించి పకడ్బందీగా అమలుచేస్తున్నారు. దీంతో 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అన్న దానినుంచి 'నేను పోతా అమ్మో సర్కారు దవాఖానకు' అనేవిధంగా తెలంగాణలో వైద్యవ్యవస్థ తీరుమారింది. రోగం వచ్చిన తరువాత వైద్యం చేయించుకోవడం కంటే.. రోగం రాకముందే ముందస్తు జాగ్రత్తే ముఖ్యమని భావించి.. ఆ మేరకు చర్యలు

మిగతా 2వ పేజీలో





గనుల్లో అక్రమాలు సహించం

ఒక్క ఫోన్‌కాల్ తో రాష్ట్రంలో ఎవరికైనా ఇసుక సరఫరా

త్వరలో శాండ్‌ట్యాక్సీ విధానం.. రాక్‌శాండ్ వినియోగాన్ని పెంచాలి

ఇసుక రీచ్‌ల వేలంతో లక్ష్యాన్ని మించి ఆదాయంలో వృద్ధి

బయ్యారం స్టీల్‌ప్లాంట్ కోసం మళ్లీ కేంద్ర మంత్రులను కలుస్తాం

గనులశాఖపై సుదీర్ఘ సమీక్షలో మంత్రి కే తారకరామారావు వెల్లడి

3

సేవలరంగం దూకుడు

- భారీ కేటాయింపులు, పకడ్బందీ చర్యలతో రాష్ట్ర జీడీపీ ఉరకలు
- రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తిలో అత్యధిక వాటా
- జాతీయ వృద్ధిరేటునూ దాటడం వెనుక కీలకపాత్ర
- కొత్తరాష్ట్రంలో పుంజుకున్న వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

తెలంగాణ రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జీఎస్డీపీ)ని పరుగులు తీయించడంలో సేవలరంగం ప్రధాన భూమిక పోషిస్తున్నది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకన్నా సేవల రంగం వాటా దాదాపు 55 శాతం వరకు ఉండటం గమనార్హం. ఇలా సేవల రంగం ఇబ్బడిముబ్బడిగా పెరుగడానికి ప్రభుత్వం ప్రతియేటా సామాజిక, సేవా రంగాలకు బడ్జెట్‌ను భారీగా పెంచడం కూడా ఒక కారణమని ఆర్థికవేత్తలు చెప్తున్నారు. 2015-16లో సుమారు రూ.30 వేల కోట్ల బడ్జెట్‌ను సామాజిక రంగానికి కేటాయించగా.. తాజా (2018-19) బడ్జెట్‌లో అది రూ.55 వేల కోట్లకు చేరడం గమనార్హం. దీనివల్ల తలసరి ఆదాయం పెరుగుతుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. ప్రజలు ఏదో ఒక పనిలో నిమగ్నమవుతున్నారు. ఉత్పత్తులు పెరుగుతున్నాయి. దీని ప్రభావం జీఎస్డీపీపై ఉంటున్నది. తద్వారా దేశంలోనే అత్యధికంగా జీఎస్డీపీ వృద్ధిరేటును నమోదుచేసుకుని సగటున జాతీయ వృద్ధిరేటును దాటి పరుగులు పెడుతున్నాం. 2017-18లో సేవల రంగంలో మన రాష్ట్ర వృద్ధిరేటు 15.3% ఉండగా.. జాతీయ వృద్ధిరేటు 12.2% ఉండటం దీనికి నిదర్శనంగా చెప్పవచ్చు.

ముందుకు వచ్చిన మూడోరంగం

2017-18లో జీఎస్డీపీ రూ.7.33 లక్షల కోట్లు కాగా, అందులో ప్రాథమిక (వ్యవసాయ) రంగం వాటా రూ.1.20 లక్షల కోట్లు, ద్వితీయ (పారిశ్రామిక) రంగం వాటా 1.08 లక్షల కోట్లు ఉండగా సేవల రంగం

మిగతా 2వ పేజీలో





శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం పొందుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

ఉగాది కానుకగా తెలంగాణ వెలుగు పుస్తకం

- కోటి పది లక్షల మందికి పంపిణీ
- వరంగల్‌లో ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: శ్రీ విళంబి నామ ఉగాది కానుకగా 'తీయనైన తెలుగు-తెలంగాణ వెలుగు' పేరుతో చిన్న పుస్తకాన్ని తెలంగాణ ప్రభుత్వం ఇంటింటికీ అందజేయనున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా భాషా సాంస్కృతికశాఖ ఇంటింటికీ చేరేలా కోటి పది లక్షల పుస్తకాలను ప్రచురించింది. ఈ పుస్తకాన్ని శుక్రవారం వరంగల్‌లో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ఆవిష్కరించారు. అన్నీ జిల్లాల్లో ఆదివారం మంత్రులు, కలెక్టర్లు ఆవిష్కరిస్తారు. తెలంగాణ దర్వాజలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాన్ని పొందుపరిచి మొదటిపేజీని డిజైన్ చేశారు. మొదటిపేజీ నుంచి చివరిపేజీ వరకు మామిడి తోరణాల చిత్రాలున్నాయి. చివరిపేజీలో తెలంగాణ తల్లి బొమ్మ, తెలంగాణ కళలు ఆకర్షణీయంగా ఉన్నాయి.

రేపు ప్రగతిభవన్‌లో ఉగాది వేడుకలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: శ్రీ విళంబినామ సంవత్సర ఉగాది వేడుకలను ఆదివారం ప్రగతి భవన్ జనహితలో నిర్వహించనున్నారు. సీఎం కే చంద్రశేఖర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. మండలి చైర్మన్ స్వామిగౌడ్, అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి, డిప్యూటీ సీఎంలు కడియం శ్రీహరి, మహమూద్ అలీ విశిష్ట అతిథులుగా హాజరవుతారు. మంత్రులు చందూలాల్, ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని, పద్మారావు, నాయిని, మహేందర్‌రెడ్డి, ఎంపీ దత్తాత్రేయ, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, చింతల రామచంద్రారెడ్డి, హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్, ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి దేశపతి శ్రీనివాస్, బేగంపేట కార్పొరేటర్ తరుణి గౌరవ అతిథులుగా పాల్గొంటారు.



గాయకుడు కేబీకే మోహనరాజు కన్నుమూత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రముఖ తెలుగు సినీ నేపథ్య గాయకుడు కొండబాబు కృష్ణ మోహనరాజు (84) శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లో అనారోగ్యంతో కన్నుమూశారు. 1934లో విజయవాడలో జన్మించిన మోహనరాజుకు నలుగురు కుమారులు, ఓ కూతురు ఉన్నారు. 1960-70 దశకంలో తెలుగుసినిమాల్లో ఆయన పాటలు పాడారు. 1968లో వచ్చిన పూలరంగడు సినిమాలోని 'చిగురులు వేసిన కలలన్నీ' పాట నేపథ్య గాయకుడిగా ఆయనకు గుర్తింపును తెచ్చింది. తన సినీ ప్రయాణంలో 'ముసురేసిందంటే మామ' (విధివిలాసం), 'అన్నావదినా' (పెద్దన్నయ్య), 'ఎవరికి వారే ఈ లోకం' (సాక్షి), 'మరుమల్లెలు' (పెళ్లి కాని పెళ్లి), 'ప్రేమించే మనసొకటుంటే' (మహాత్ముడు), 'పాడలా పాడలా గట్ల నడుమా' (మా భూమి), 'రాధను నేనైతే' (ఇన్‌స్పెక్టర్ భార్య), 'కనబడని చెయ్యేదో' (తాసిల్దారుగారి అమ్మాయి)తో పాటు వందకుపైగా సినీగీతాలను ఆలపించారు. ఆలిండియా రేడియో, సినిమా, దూరదర్శన్‌లలో తన అరుదైన గళంతో ఐదు దశాబ్దాలుగా తెలుగువారిని అలరించారు. ఆయన మృతి పట్ల చిత్ర ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన కూతురు వీణ కూడా గాయనిగా పేరు తెచ్చుకున్నారు.

సేవల రంగం దూకుడు!

మొదటిపేజీ తరువాయి...

వాటా రూ.4.32 లక్షల కోట్లకుపైగా ఉండటం విశేషం. ఇందులోనూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక పూర్వం సేవల రంగంలో పెరుగుదల కాస్త తక్కువగా ఉంటే.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ప్రాథమిక, ద్వితీయ రంగాల్లో నమోదవుతున్న వృద్ధిరేటు కంటే.. సేవలరంగంలో నమోదవుతున్న వృద్ధి రేటు ఎక్కువగా ఉండటాన్ని గమనించవచ్చు. ఫలితంగా జీఎస్డీపీలో సేవల రంగం వాటానే గరిష్ఠంగా ఉంటున్నట్టు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన జీఎస్‌డీపీపై రాష్ట్ర ఆర్థిక, గణాంకశాఖ తాజాగా విడుదల చేసిన గణాంకాలు సూచిస్తున్నాయి. రాష్ట్ర సామాజిక, ఆర్థిక ముఖచిత్రం-2018 పేరుతో విడుదల చేసిన ఈ నివేదికలో గడిచిన ఆరేడు సంవత్సరాలుగా మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, తలసరి ఆదాయం, జాతీయ స్థూల ఉత్పత్తిలో మన భాగస్వామ్యం తదితర అంశాలను లోతుగా విశ్లేషించారు. మన రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జీఎస్డీపీ) 2011-12లో కేవలం రూ.3.60 లక్షల కోట్లుగా ఉన్న జీఎస్డీపీ 2017-18లో రూ.7.33 లక్షల కోట్లకు చేరుకున్నది.

జీఎస్డీపీలో గణనీయ అభివృద్ధి

గడిచిన ఏడేండ్లుగా మన రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జీఎస్డీపీ)ని తాజాధరల్లో పరిశీలిస్తే.. 2011-12 ఆర్థిక సంవత్సరంలో రూ.3,59,434 కోట్లుగా ఉన్న జీఎస్‌డీపీ 2017-18 వచ్చేసరికి రూ.7,32,657 కోట్లకు చేరుకున్నది. అంటే ఏడేండ్లలో సుమారు 102 శాతం పెరుగుదల ఉందని అర్థమవుతుంది. ఏడేండ్లుగా చూసుకుంటే.. ప్రతి సంవత్సరం సగటున 12.5 శాతం కంటే ఎక్కువ వృద్ధి రేటు ఉన్నట్టుగా చెప్పవచ్చు. అయితే ఏడేండ్లలో 2017-18లో మాత్రం గరిష్ఠంగా 14.1 శాతం వృద్ధిరేటు నమోదు కావడం వెనుక తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న పకడ్బందీ ప్రణాళిక, ఖచ్చితమైన అమలు, అన్ని రంగాల్లోనూ చేపట్టిన చర్యలు, ప్రోత్సాహకాలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని, పాలసీలను రూపొందించడం వంటివి ఉన్నాయి.

వ్యవసాయం వాటా తక్కువే

జీఎస్డీపీని లెక్కించడంలో మూడురంగాలను పరిగణనలోకి తీసుకుంటే.. అందులో సేవల రంగానికి ఉన్న ప్రాధాన్యం ఎనలేనిది. రాష్ట్రంలో ఉన్న 3.5 కోట్ల మంది జనాభాలో దాదాపు 55 శాతానికిపైగా ప్రజలు వ్యవసాయంలో ఉన్నప్పటికీ.. ఆ రంగం నుంచి వచ్చే ఉత్పత్తుల విలువ.. జీఎస్డీపీలో చాలాతక్కువగా ఉంటున్నది. 2011-12 నాటి స్థిరధరలతో చూసుకుంటే.. ప్రతియేటా ప్రాథమిక రంగం నుంచి వచ్చే ఉత్పత్తుల్లో సగటున 6 శాతం వృద్ధి కనపడుతున్నది. ఇందులో పంట ఉత్పత్తులు, ఫిషింగ్, పశు సంపదల భాగస్వామ్యం ఎక్కువగా ఉంటున్నది. ఇక ద్వితీయ రంగాన్ని తీసుకుంటే.. సగటున 6.1 వృద్ధిరేటుతో పరుగులు తీస్తున్నది. ఇందులో తయారీ విభాగం (మ్యానుఫ్యాక్చరింగ్) నుంచి అత్యధికంగా భాగస్వామ్యం ఉంటున్నది. మూడోదైన సేవల రంగంలో.. సగటున 11.1 శాతం వృద్ధిరేటు కనిపిస్తున్నది. వ్యాపారం, వాణిజ్యం, హోటళ్లు, రెస్టారెంట్లు, రవాణా, స్టోరేజీ, కమ్యూనికేషన్స్, ఆర్థికసేవలు, వృత్తులు తదితర సేవల విభాగాలలో గణనీయమైన వృద్ధి నమోదవుతూ ఉంటుంది. అందుకే మొదటి రెండు రంగాల కంటే తృతీయ రంగమైన సేవల రంగంలో అభివృద్ధి ఎక్కువగా కనబడుతుంది. తద్వారా జీఎస్డీపీలో సేవల రంగం వాటా ఎక్కువగా ఉంటున్నది. మొదటి రెండు రంగాల నుంచి వచ్చే వస్తూత్పత్తుల విలువ కంటే.. సేవల రంగంలో నుంచి వచ్చే ఉత్పత్తుల విలువనే ఎక్కువగా ఉంటున్నది. అదే 2017-18 సంవత్సరానికి వచ్చేసరికి ప్రాథమిక, ద్వితీయ రంగాల నుంచి వరుసగా.. రూ. 1,20,120 కోట్లు, రూ. 1,08,412 కోట్ల వస్తూత్పత్తుల విలువ కాగా.. కేవలం సేవల రంగం నుంచి రూ. 4,32,520 కోట్లు రావడం గమనార్హం. అంటే మొదటి రెండు రంగాల నుంచి వచ్చే మొత్తం కన్నా.. అధికంగా సేవల రంగం నుంచి జీఎస్డీపీ వస్తున్నది. మొదటి రెండు రంగాల్లో వృద్ధి కంటే..సేవల రంగంలో వృద్ధి అనేది శరవేగంగా పరుగులు పెడుతుండటంతోనే.. మన రాష్ట్ర జీఎస్డీపీలోనూ అదేస్థాయి వేగం మనకు కనపడుతున్నది.

2017-18లో రాష్ట్ర, జాతీయ వృద్ధిరేటు

రంగం	రాష్ట్ర వృద్ధి రేటు	జాతీయ వృద్ధి రేటు
ప్రాథమిక రంగం	9.2	5.3
ద్వితీయ రంగం	9.0	7.6
సేవల రంగం	15.3	12.2
జీఎస్డీపీ/జీడీపీ	14.1	9.8

పక్కా ప్రణాళిక, అమలు వల్లే సాధ్యం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితుల కంటే.. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ మూడు రంగాల్లోనూ వృద్ధికి తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న చర్యలు, పక్కా ప్రణాళికలు, పకడ్బందీగా అమలు, సరైన సమయంలో నిర్ణయాలు, భవిష్యత్తు అవసరాలను గుర్తించడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించడం కారణం. రాష్ట్రం రాకముందు.. ద్వితీయ రంగంలో.. 2011-12లో రూ. 92,778 కోట్లు ఉండగా.. మరుసటి సంవత్సరానికల్లా.. రూ.84,906 కోట్లకు పడిపోయింది. దీనికి ప్రధాన కారణం.. నిరంతర విద్యుత్ లాంటివి లేకపోవడం. పారిశ్రామిక, తయారీ రంగాల్లో ఉత్పత్తి మూలనపడింది. గృహాలతోపాటు పారిశ్రామిక రంగాలకు 24 గంటల విద్యుత్‌ను అందించడం ప్రారంభించగానే.. 2015 నుంచి 2018 వరకు వరుసగా మూడు సంవత్సరాల్లోనూ వరుసగా.. రూ.94,364 కోట్లు, రూ.99,425 కోట్లు, రూ.1,08,412 కోట్లుగా నమోదైంది. అదే సేవలరంగంలోనైతే.. 2015 నుంచి 2018 వరకు వరుసగా.. రూ.42 వేల కోట్లు, రూ.47 వేల కోట్లు, రూ.57 వేల కోట్ల చొప్పున పెరుగుతూ వచ్చింది.

గత ఏడేండ్లలో తెలంగాణ జీఎస్డీపీ, రంగాలవారీగా..

సంవత్సరం	ప్రాథమిక రంగం (రూ. కోట్లలో)	ద్వితీయ రంగం	సేవల రంగం	జీఎస్డీపీ
2011-12	65,676	92,778	1,77,597	3,59,434
2012-13	80,049	84,906	2,10,308	4,01,594
2013-14 (టీఆర్ఈ)	89,016	90,440	2,42,273	4,51,580
2014-15 (టీఆర్ఈ)	90,828	89,660	2,86,011	5,05,849
2015-16 (ఎస్ఆర్ఈ)	93,408	94,364	3,28,754	5,63,356
2016-17 (ఎఫ్ఆర్ఈ)	1,10,032	99,425	3,75,179	6,41,985
2017-18 (ఏఈ)	1,20,120	1,08,412	4,32,520	7,32,657

సీపీఎస్‌ను రద్దుచేయాలి

- తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శం కావాలి
- తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ కారం రవీందర్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలువాలని తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ కారం రవీందర్‌రెడ్డి ఆకాంక్షించారు. సీపీఎస్ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పాలకులపై, అమలుచేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం పోయిందని అన్నారు. శుక్రవారం తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ సారథ్యంలో భూపరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయంలో జరిగిన సమాయత్త సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ నెల 25న సరూర్‌నగర్ మైదానంలో జరిగే సకల ఉద్యోగుల మహాసభకు ఉద్యోగులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో ఏర్పడే మూడోఫ్రంట్ ద్వారానే కాంట్రిబ్యూటరీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని రవీందర్‌రెడ్డి అన్నారు. కాంట్రిబ్యూటరీ ఉద్యోగులకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.15కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. టీఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాజేందర్ మాట్లాడుతూ జూలై నుంచి అమలులోకి వచ్చే విధంగా పీఆర్సీని ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 22 వరకు వరుసగా అన్ని జిల్లాల్లో సన్నాహక సదస్సులను నిర్వహిస్తామని, 25న జరిగే మహాసభకు లక్షల సంఖ్యలో ఉద్యోగులను సమీకరిస్తామని చెప్పారు. 31 జిల్లాల్లో పాత జిల్లాకేంద్రాల్లో ఉన్న సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారని, అన్ని జిల్లాల్లో క్యాడర్‌స్ట్రెంత్‌ను స్థిరీకరించాలని ఉద్యోగ సంఘాల జేఏసీ సెక్రటరీ జనరల్ వీ మమత కోరారు. అంతర్రాష్ట్ర బదిలీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని టీజీవో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ విజ్ఞప్తిచేశారు.

ఉద్యోగులతో ఉండే అనుబంధం గొప్పది: శ్రీనివాస్‌గౌడ్

ఉద్యోగులతో తనకు గొప్ప అనుబంధం ఉన్నదని, ఉద్యోగ సంఘాల జేఏసీ ద్వారానే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే వీ శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. సీపీఎస్ రద్దుకోసం ఉద్యోగులందరూ సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సీపీఎస్‌ను రద్దుచేయడం సీఎం కేసీఆర్‌కే సాధ్యం

- టీఎస్‌సీపీఎస్ ఈయూ ఆశాభావం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) అధ్యక్షుడు స్థితప్రజ్ఞ, ప్రధానకార్యదర్శి శ్రీకాంతాచారి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో 1.23 లక్షల మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు సీపీఎస్‌లో పనిచేస్తున్నారని, వారి కుటుంబాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపుతారనే ఆశ తమకు ఉన్నదని పేర్కొన్నారు. హోంగార్డులు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించినట్లుగానే సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను సీఎం పరిష్కరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

ఓర్వలేకనే కాంగ్రెస్ నేతల పిల్లి శాపాలు

- వారివన్నీ దొంగదీక్షలు..
- ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మండిపాటు
- దేశ రైతన్నల బాగుకోసమే జాతీయ రాజకీయాల్లోకి కేసీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతూ దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచిన వైనాన్ని చాటిచెప్పేలా ఉన్న 2018-19 వార్షిక బడ్జెట్‌ను చూసి ఓర్వలేకపోతున్న కాంగ్రెస్ నాయకులు 'పిల్లి శాపనార్థాలు' పెడుతున్నారని టీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ధ్వజమెత్తారు. టీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు గాంధీభవన్‌లో దొంగదీక్షలు, గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 'కాంగ్రెస్ అనే దొంగపిల్లి పెరుగు దొంగతనానికి వచ్చి ముంత అందలేదని ఉట్టికట్టినవాడిని తిట్టిపోసినట్టుంది ఆ పార్టీ నాయకుల తీరు' అని ఎద్దేవా చేశారు. దయనీయ పరిస్థితుల్లో ఉన్న దేశ రైతన్న దారిద్ర్యాన్ని పారదోలేందుకే సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వస్తున్నారని కర్నె ప్రభాకర్ అన్నారు. అన్నివర్గాల ప్రజలు కండ్లకద్దుకుంటున్న బడ్జెట్ గురించి వాస్తవాలు మాట్లాడకుండా తప్పుడు విమర్శలు చేయడం కాంగ్రెస్‌కు పట్టిన మాయదారి రోగమన్నారు. ప్రతి ఏడాది పెరుగుతున్న బడ్జెట్‌ను చూస్తే గతంలో మాదిరిగా మూస పద్ధతులు, అంకెలగారడీ లేకుండా వాస్తవ దృక్పథంతో బడ్జెట్ కూర్పు ఉందని పేర్కొన్నారు. అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉన్నందునే సీఎం కేసీఆర్ ప్రజలబాగు కోసం ఏ నిర్ణయం తీసుకున్నా అది అమలయ్యేవరకు విశ్రమించరని నొక్కిచెప్పారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నందునే అభివృద్ధి, సంక్షేమాల్లో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని అన్నారు. జాతీయ వృద్ధిరేటు కన్నా తెలంగాణ రాష్ట్ర వృద్ధిరేటే ఎక్కువని గుర్తుచేశారు. తెలంగాణ జీడీపీ ఏటేటా పెరుగుతూ రాష్ట్రం ఎంతగొప్పగా అభివృద్ధి చెందుతున్నదో వెల్లడిస్తున్నదని చెప్పారు. గత ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 95 శాతం నిధులను తమ ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ తాజా బడ్జెట్ అన్నివర్గాల ప్రజల ఆదరణను చూరగొన్నదని, ముఖ్యంగా నీటిపారుదల, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని ప్రభాకర్ చెప్పారు. ఇంత చక్కని బడ్జెట్‌తో ప్రజలకు మరింత చేరువ అవుతుండటాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతున్నదని అన్నారు. ఇక తమకు పుట్టగతులుండవనే భయం ఆ పార్టీ నాయకులకు పట్టుకుందని పేర్కొన్నారు. టీఆర్‌ఎస్‌లో చేరితే కాంట్రాక్టు పనులు ఇస్తామని ప్రలోభపెట్టినట్టు మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆరోపించడంపై కర్నె ఫైర్ అయ్యారు. అలాంటి తెరవెనుక విద్యలు చేయడంలో కాంగ్రెస్ నాయకులే సిద్ధహస్తులన్నారు. సంపత్ వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ అని మండిపడ్డారు. గాంధీభవన్‌లో దొంగదీక్ష చేసిన వెంకట్‌రెడ్డి, సంపత్.. సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డిపై నోటికొచ్చినట్టు మాట్లాడటం దారుణమని అన్నారు. హత్యారాజకీయాల గురించి కోమటిరెడ్డి మాట్లాడటం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని చెప్పారు. హత్యారాజకీయాల చరిత్ర కోమటిరెడ్డిదేనని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి జోలికి వస్తే ఊరుకునేది లేదని కర్నె ప్రభాకర్ హెచ్చరించారు. 2014లో ప్రజలు కాంగ్రెస్‌కు అధికారమిస్తే ఇప్పటికే రాష్ట్రాన్ని అమ్ముకుని పోయేవారని, ఇది ముందుగానే గుర్తించినందున ప్రజలు విజ్ఞతతో టీఆర్‌ఎస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు.



శుక్రవారం టీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

ముహూర్తం

సూర్యోదయం: 6.26 గంటలకు

సూర్యాస్తమయం: 6.23 గంటలకు

హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, అమావాస్య సాయంత్రం 6.43 వరకు, తదుపరి విళంబి నామ సంవత్సరం, చైత్రమాసం శుక్లపక్షం, పాడ్యమి, నక్షత్రం: పూర్వాభాద్ర రాత్రి 7.44 వరకు తదుపరి ఉత్తరాభాద్ర, అమృతఘడియలు: ఉదయం 11.24 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు, రాహుకాలం: ఉదయం 9.25 నుంచి 10.55 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 6.26 నుంచి 8.02 వరకు, వర్జ్యం: తె. 1.25 నుంచి తె. 3.01 వరకు.

లోకం పోకడ





దేశమంతా కేసీఆర్ 'వైద్యం'

మొదటిపేజీ తరువాయి...

చేపట్టారు. తాజాగా రాష్ట్రంలో ప్రజలందరికీ వైద్యపరీక్షలు నిర్వహించి, హెల్త్ ప్రొఫైల్ రూపొందించడానికి తెలంగాణ సర్కారు కార్యాచరణ చేపట్టింది. ఏప్రిల్ 1 నుంచి అందరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా కండ్లద్దాలు అందించేందుకు సిద్ధమైంది. గర్భిణులకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్స్ పథకాలు, జిల్లా దవాఖానల్లో ఐసీయూ, ఉచిత క్యాన్సర్ పరీక్షా కేంద్రాలు, 34 ప్రభుత్వ దవాఖానల్లో డయాలసిస్ సెంటర్లు, హైదరాబాద్‌లో ఎమర్జెన్సీ మోటార్ సైకిల్ సేవలు, 50 టీకాబండ్లతో బస్తీలో తిప్పుతూ పేదపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడం వంటి అనేక కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. అదేవిధంగా పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్యశ్రీ పథకాన్ని విజయవంతంగా అమలుచేస్తున్నది. ఆరోగ్యశ్రీ వర్తించని వైద్య సేవలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహకారం అందించడంతోపాటు, ఉద్యోగులకు, జర్నలిస్టులకు హెల్త్‌స్కీమ్‌ను తీసుకువచ్చింది. ఇలా పేదరోగులకు సైతం అత్యాధునిక వైద్యసేవలు అందేలా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య పథకాలు జాతీయస్థాయిలో వివిధ సంస్థల నుంచి అవార్డులు, ప్రశంసలు అందుకున్నాయి. తెలంగాణమార్గంలో కేంద్రం దేశవ్యాప్తంగా పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ స్కీమ్ కింద మోదీ హెల్త్ కేర్ పథకాన్ని అమలుచేయాలని నిర్ణయించింది. ఇంకా విధివిధానాలను రూపొందించని ఈ పథకంపై కేంద్రం రాష్ట్రాల అభిప్రాయాలను కూడా తీసుకుంటున్నది. అయితే, కేంద్రంతో సంబంధం లేకుండానే తెలంగాణ ప్రభుత్వం పలు కార్యక్రమాల ద్వారా పేదలకు వైద్యసేవలు అందిస్తున్నది. విధివిధానాలను రూపొందించిన తరువాత వాటిని పరిశీలించాకే మోదీ హెల్త్‌కేర్‌పై ఆలోచిస్తామని రాష్ట్ర వైద్యశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

ఎండల్లో ఊరట

మొదటిపేజీ తరువాయి...

వడగండ్ల వాన కురిసింది. అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని హైదరాబాద్ వాతావరణకేంద్రం అధికారి నాగరత్న శుక్రవారం 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడటంతో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురుస్తున్నాయని చెప్పారు. శని, ఆదివారాల్లోనూ రాష్ట్రంలో ఇదే రకమైన వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. వాతావరణం చల్లబడటంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల మేర తగ్గినట్టు టీఎస్‌డీపీఎస్ (తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ) నివేదిక తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో 2 నుంచి 3 డిగ్రీల మేర పెరుగుదల నమోదవుతున్నట్టు పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జోగుళాంబ-గద్వాల్ జిల్లాలో 37.6 డిగ్రీలు, భద్రాద్రి-కొత్తగూడెంలో 37.3 డిగ్రీలు, నాగర్‌కర్నూల్, ఖమ్మంలో 37.2 డిగ్రీలు, వనపర్తిలో 37 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కనిష్ఠ ఉష్ణోగ్రతలు జోగుళాంబ-గద్వాల్ జిల్లాలో 23.8 డిగ్రీలు, భద్రాద్రి-కొత్తగూడెంలో 22.5 డిగ్రీల చొప్పున నమోదైనట్టు టీఎస్‌డీపీఎస్ నివేదిక వెల్లడించింది. అల్పపీడన ప్రభావంతో ఆదిలాబాద్ జిల్లాలో 6.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. జిల్లాకేంద్రంతోపాటు జైనథ్, బేల, ఇచ్చోడ, బోథ్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్‌తోపాటు పలు మండలాల్లో జల్లులు పడ్డాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పలు మండలాల్లో అకాల వర్షం కురిసింది. అచ్చంపేటలో గంటపాటు వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. రైతులు వ్యవసాయ మార్కెట్‌కు తీసుకొచ్చిన వేరుశనగ తడిసిపోయింది. వంగూరు మండలం వెంకటాపూర్‌లో పిడుగుపాటుకు ఓ గేదె మృతి చెందగా, పదర, అమ్రాబాద్, ఉప్పునుంతల మండలాల్లో తేలికపాటి వర్షాలు పడ్డాయి. కామారెడ్డి, వరంగల్ అర్బన్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల్లో చిరుజల్లులు కురిశాయి. నిజామాబాద్‌తోపాటు నల్లగొండ జిల్లా అనుముల, గుర్రంపోడు, తిరుమలగిరి(సాగర్) మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. హాలియాలో అరగంటపాటు ఎడతెరిపి లేకుండా వానకురిసింది. చింతపల్లి మండలంలోని నెల్వలపల్లిలో ఈదురుగాలులకు చెట్లు నేలకూలాయి. కొత్తగా నిర్మిస్తున్న చర్చి రేకులు గాలికి ఎగిరిపోయాయి. వాతావరణంలో మార్పుల ప్రభావంతో మామిడికాయల పిక్కకు పురుగు ఆశించే అవకాశాలున్నాయని ఉద్యానశాఖ అధికారులు పేర్కొంటున్నారు. వాతావరణం చల్లబడటంతో పంటలు చేతికొచ్చి మార్కెట్‌కు తరలించిన రైతులు కాస్త ఆందోళనకు గురయ్యారు. యార్డులు, వ్యవసాయక్షేత్రాల్లో ఎండబెట్టిన దిగుబడులను కాపాడుకొనేందుకు అప్రమత్తమయ్యారు.



20 ఏండ్లు దాటిన వాహనాలకు చెల్లుచీటీ!

వెహికిల్ స్క్రాప్ పాలసీకి కేంద్ర అత్యున్నతస్థాయి సమావేశం ఆమోదం

న్యూఢిల్లీ: నల్లని పొగలు విరజిమ్ముతూ కాలుష్యాన్ని వెదజల్లే వాహనాలు మరో రెండేండ్ల తరువాత రోడ్లపై కనిపించవు. కాలం చెల్లిన వాహనాలను వినియోగం నుంచి తొలిగించేందుకు ప్రభుత్వం రూపొందించిన వెహికిల్ స్క్రాప్ పాలసీని ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంవో)లో శుక్రవారం జరిగిన అత్యున్నత స్థాయి సమావేశం సూత్రప్రాయంగా ఆమోదించింది. తన పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక అధికారి ఈ సంగతి వెల్లడించారు. ఈ విధానం అమలులోకి వస్తే 20 ఏండ్లకు పైబడిన వాణిజ్యవాహనాల వినియోగాన్ని 2020 ఏప్రిల్ ఒకటి నుంచి నిషేధిస్తారు. అటువంటి పాత వాహనాలను తప్పనిసరిగా వినియోగం నుంచి తప్పించి చిత్తు సామాను కేంద్రాలకు పంపించాల్సిందే. ఇందుకోసం ప్రత్యేకంగా స్క్రాప్ సెంటర్లను ఏర్పాటు చేస్తారు. వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి ఉద్దేశించిన ఈ విధానాన్ని దాదాపు ఖరారు చేశామని కేంద్ర రోడ్లు, రవాణాశాఖమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన తరువాత పీఎంవోలో ఈ సమావేశం జరిగింది. ప్రధానమంత్రి ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన జరిగిన భేటీలో వివిధ మంత్రిత్వశాఖలకు చెందిన కార్యదర్శులు, నీతి ఆయోగ్ సీఈవో అమితాతభ కాంత్ తదితరులు పాల్గొన్నట్లు ఆ అధికారి పేర్కొన్నారు.

ఆహారభద్రత, అంత్యోదయకు దరఖాస్తుల ఆహ్వానం

- మీసేవ ద్వారా చేసుకోవచ్చని ఉత్తర్వులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఆహారభద్రత, అంత్యోదయ కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని పౌరసరఫరాలశాఖ శుక్రవారం సర్క్యులర్ జారీ చేసింది. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారితోపాటు కొత్తగా ఇచ్చేవారి దరఖాస్తులు కూడా స్వీకరించి తదుపరి ప్రక్రియను కొనసాగించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు అన్నిజిల్లాల జాయింట్ కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. పౌరసరఫరాలశాఖ ప్రక్షాళనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో అతి ముఖ్యమైంది ఈ-పాస్ విధానం. రాష్ట్రవ్యాప్తంగా ఈ-పాస్ సజావుగా అమలవుతుండటంతో ఎక్కడ, ఎంత బియ్యం వినియోగదారులకు చేరుతుందనే వివరాలు పక్కాగా తెలుస్తున్నాయి. ఈ విధానం అమల్లోకి వచ్చాక బియ్యం పెద్దమొత్తంలో ఆదా అవుతున్నది. ప్రతినెలా 12 నుంచి 15 శాతం వరకు బియ్యం మిగులుతున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి. అక్రమాలకు దాదాపుగా తెరపడటంతో కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తులకు ఇక మార్గం సుగమమైంది. ఆకలితో ఏ ఒక్కరు ఉండరాదన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం 85 లక్షలమందికి కార్డులు జారీచేయగా, వీటి ద్వారా నెలకు 2.75 కోట్లమంది ప్రయోజనం పొందుతున్నారు.

గురుకులాల ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు పెంపు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కేజీ టు పీజీ విద్యావిధానం అమలులో భాగంగా నిర్వహిస్తున్న గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 20 వరకు పొడిగించారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం శుక్రవారంతో గడువు ముగిసింది. విద్యార్థులకు మరింత అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నెల 20 వరకు పొడిగించినట్టు ఎస్సీ, ఎస్టీ గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమశాఖల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 497 గురుకుల విద్యాలయాలలో 5వ తరగతిలో చేరదలచిన విద్యార్థులకు ఏప్రిల్ 8న అర్హత పరీక్షను ఏప్రిల్ 8న నిర్వహించనున్నట్టు ప్రవీణ్‌కుమార్ తెలిపారు.



కేసీఆర్ పేర రాసిన కవితను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు

సీఎం కేసీఆర్‌కు ఆంధ్రులు ఫిదా!

- కేసీఆర్‌పై కవిత్వం రాసిన రిటైర్డ్ టీచర్
- ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్: రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లోనూ స్థానం సంపాదించుకుంటున్నారు. రాష్ట్రం ఆవిర్భవించిన అనతికాలంలోనే రాష్ట్రాన్ని మొదటిస్థానంలో నిలుపడమే కాకుండా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఫిదా అవుతున్నారు. ఈ క్రమంలో ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా పెరవళి మండలం ముక్కామల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొంపల్ల పట్టాభిరామం.. 'కల్వకుంట్ల వారి కరుణాల హృదయుడు, చంద్రశేఖరుడు' అనే కవిత రాశారు. దీనిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని శంభీపూర్‌లో రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శుక్రవారం ఆవిష్కరించారు. సీఎం కేసీఆర్ కీర్తి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా విరాజిల్లుతున్నదని చెప్పారు. ఇందుకు ఈ కవితయే నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు నాగరాజుయాదవ్, సర్పంచ్ ఆగం పాండు, బౌరంపేట శ్రీనివాస్ రెడ్డి, బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

గనుల్లో అక్రమాలు సహించం

ఒక్క ఫోన్‌కాల్‌తో రాష్ట్రంలో ఎవరికైనా ఇసుక సరఫరా

- త్వరలో శాండ్‌ట్యాక్సీ విధానం.. రాక్‌శాండ్ వినియోగాన్ని పెంచాలి
- ఇసుక రీచ్‌ల వేలంతో లక్ష్యాన్ని మించి ఆదాయంలో వృద్ధి
- బయ్యారం స్టీల్‌ప్లాంట్ కోసం మళ్లీ కేంద్ర మంత్రులను కలుస్తాం
- గనులశాఖపై సుదీర్ఘ సమీక్షలో మంత్రి కే తారకరామారావు వెల్లడి



శుక్రవారం హైదరాబాద్ క్యాంప్ ఆఫీసులో గనులశాఖపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కే తారకరామారావు. చిత్రంలో ఐటీ, పరిశ్రమలశాఖల ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, గనులశాఖ అధికారులు కూడా ఉన్నారు.

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

గనులశాఖలో అక్రమాలను ఉపేక్షించేది లేదని, మైనింగ్‌లో ఎక్కడైనా అక్రమాలు జరిగితే క్రిమినల్ కేసులు నమోదుచేయాలని అధికారులను గనులశాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు. అక్రమాలకు పాల్పడేవారు ఎంతటివారైనా వదిలిపెట్టవద్దని శుక్రవారం హైదరాబాద్ క్యాంప్ ఆఫీసులో గనులశాఖపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో సూచించారు. గనులశాఖలో జియోఫెన్సింగ్, జియోట్యాగింగ్, ఉపగ్రహ చిత్రాల ఉపయోగం, డ్రోన్లను వినియోగించుకోవాలని కోరారు. ఈ-వేలం ద్వారానే గనులు, ఇసుక రీచ్‌ల లీజు జరుగాలని సూచించారు. సున్నపురాయి గనుల లీజుకు అంతర్జాతీయ స్థాయివేలం నిర్వహించాలని ఆదేశించారు. పర్యావరణ సమతుల్యత కోసం రాక్‌శాండ్ వినియోగాన్ని పెంచాలని, సాగునీటి ప్రాజెక్టులు, అర్అండ్‌బీశాఖ చేపట్టే నిర్మాణాల్లో ఉపయోగించేందుకు ఆయాశాఖల ఇంజినీరింగ్ శాఖాధిపతులతో సమావేశం ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరుతామని పేర్కొన్నారు. టీఎస్‌ఎండీసీ సైతం రాక్‌శాండ్ క్రషర్ల ఏర్పాటును పరిశీలించాలని కోరారు. పలు జిల్లాల్లో చేపట్టిన శాండ్‌ట్యాక్సీ విధానం విజయవంతమైనందున రాష్ట్రవ్యాప్త అమలుకు సిద్ధంకావాలని చెప్పారు. ఒక్క ఫోన్‌కాల్‌తో రాష్ట్రంలో ఎవరికైనా ఏ ధర లో ఇసుక లభిస్తుందో తెలిసేలా విధానం ఉండాలన్నారు.

ఇసుక లక్ష్యం రూ.388 కోట్లు.. వచ్చింది రూ.538 కోట్లు


ఈ ఆర్థిక సంవత్సరానికి గనులశాఖ ఆదాయం లక్ష్యాన్ని సాధించిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. నిర్దేశిత రూ.3,166 కోట్ల లక్ష్యానికి మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా ఫిబ్రవరి నెలాఖరుకు సుమారు రూ.3,500 కోట్లు(110 శాతం)ఆదాయం వచ్చిందని చెప్పారు. ఇసుక ఆదాయ లక్ష్యం రూ.388 కోట్లు కాగా, రూ.538 కోట్లు(139 శాతం) అధికంగా లభించిందని వివరించారు. ఇసుక అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపడంతో పెద్దఎత్తున ఆదాయం పెరిగిందని తెలిపారు. గనుల ద్వారా లభించే ఆదాయం ప్రజల ఆస్తి అని, అది వారి అభివృద్ధికే ఉపయోగపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకే మైనింగ్ ఆదాయంలోని లీకేజీలను సాధ్యమైనంత ఎక్కువగా అరికట్టామని తెలిపారు. త్వరలో తీసుకొనిరానున్న మైనింగ్ పాలసీలో దేశంలోని అత్యుత్తమ విధానాలను చేర్చాలని సూచించారు. ఈ పాలసీని చట్టరూపంలో తీసుకొస్తున్నట్టు తెలిపారు. బయ్యారం స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. ఎన్ఎండీసీ డైరెక్టర్ (ప్రొడక్షన్) శత్పథి, ఇతర ప్రతినిధులతో ఇనుప ఖనిజం కేటాయింపులపై చర్చించారు. బయ్యారంలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుచేయాలని ఇప్పటికే పలుసార్లు కేంద్రాన్ని కోరినా నిర్ణయం తీసుకోవడం లేదని మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. బయ్యారంలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై త్వరలోనే కేంద్ర గనులు, ఉక్కుశాఖల మంత్రులను కలుస్తామని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఏడాదికాలంలో గనులశాఖలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వరంగల్, హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతీయ కార్యాలయాల పరిధిలో 354 చోట్ల తనిఖీలు నిర్వహించామని, కార్యకలాపాలు నిర్వహించని 477 లీజులను రద్దుచేశామని వివరించారు. సమీక్షలో గనులశాఖ డైరెక్టర్ సుశీల్‌కుమార్, టీఎస్ఎండీసీ ఎండీ మల్సూర్, గనులశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



భార్య, కూతురుతో స్వరూప్ గోపాల్‌దాస్(ఫైల్‌ఫొటో)

ఆర్థిక సమస్యలకు తాళలేక.. స్వర్ణకారుడి కుటుంబం ఆత్మహత్య

బేగంపేట: ఆర్థిక సమస్యలతో ఓ స్వర్ణకారుడు తన భార్య, ఇద్దరు పిల్లలకు సైనైడ్ ఇచ్చి తానూ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన సికింద్రాబాద్ మహంకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం వెలుగుచూసింది. పశ్చిమబెంగాల్ హౌరా జిల్లాలోని ఘోష్‌పారా డోంగార్ ప్రాంతానికి చెందిన స్వరూప్ గోపాల్‌దాస్ (37) నాలుగేండ్ల క్రితం ఉపాధి నిమిత్తం కుటుంబంతో సహా సికింద్రాబాద్‌కు వచ్చాడు. భార్య దీప (30), కుమార్తె తిత్లి దాస్ (06), బాబు(5 నెలలు)తో కలిసి కండోజిబజార్‌లో నివాసం ఉంటున్నాడు. బంగారు ఆభరణాలకు మెరుగులు, చిన్నపాటి మరమ్మతులను ఆర్డర్‌పై చేసే అతడు కుటుంబం గడువక అప్పులు చేశాడు. అవి తీర్చేమార్గంలేక, అప్పులు ఇచ్చినవారి ఒత్తిడులు తట్టుకోలేక రోజువారీ పనుల్లో ఉపయోగించే సైనైడ్‌ను భార్యాపిల్లలకు ఇచ్చి తానూ తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరమ్మతుల కోసం ఇచ్చిన బంగారాన్ని తీసుకునేందుకు బంగారం వర్తకుడు విమల్‌దాస్.. స్వరూప్‌దాస్ ఇంటికి వచ్చి తలుపుకొట్టినా ఎవరూ తీయలేదు. కిటికీ తెరిచిచూడగా మంచం నలుగురూ విగతజీవులుగా కన్పించారు. వెంటనే విమల్‌దాస్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. మహంకాళి ఏసీపీ వినోద్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ రమేశ్ ప్రాథమిక దర్యాప్తు చేస్తున్నారు.



వ్యక్తి ఆలోచనలు, అభిప్రాయాలు కాకుండా సామూహికంగా ప్రజాభిప్రాయాలకు ఎక్కువ విలువ ఉంటుంది. ఈ క్రమంలోనే నేను టిబెట్ ప్రజాకాంక్షలకు అనుగుణంగా నడుచుకుంటాను. టిబెట్ తన జాతి ప్రయోజనాల కోసం చైనాలో అంతర్భాగంగానే ఉండాలని కోరుకుంటున్నది. చైనా వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేస్తానన్నదానికి అనుగుణంగా టిబెట్‌ను అభివృద్ధి చేయాలి.

దలైలామా, టిబెట్ ఆధ్యాత్మిక నేత

పార్లమెంట్‌లో ఏం జరుగుతున్నదో గమనిస్తున్నాం. ఏ పార్టీ, ఏ దిశగా నడుస్తున్నదో చూస్తున్నాం. ఎన్నికలు రాబోతున్న వేళ అనేక డిమాండ్లు, సమస్యలు ముందుకు తెస్తారు. వాటన్నింటిపై ఇప్పుడే మాట్లాడటం సమంజసం కాదు. ఎన్నికల్లో అనుసరించబోయే ఎత్తుగడలు పార్లమెంట్‌లో ప్రతిఫలించటం సహజం.

ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ, కేంద్రమంత్రి



చరిత్రలో నేడు



1521
ఫిలిప్పీన్స్ చేరుకున్న పోర్చుగీసు నావికుడు ఫెర్డినాండ్ మాజిలాన్.

1845
రబ్బర్ బ్యాండ్‌ను కనుగొన్న స్టీఫెన్ పెర్రీ.





1921
లండన్‌లో మొదటి కుటుంబ నియంత్రణ దవాఖానను ప్రారంభించిన డాక్టర్ మేరి స్టోప్స్.

అమెరికా విదేశాంగ మంత్రి రెక్స్ టిల్లర్సన్‌ను ట్రంప్ తొలిగించటం అమెరికా ప్రభుత్వంలో తీవ్ర చర్చకు దారితీసింది. ట్రంప్ తాను అనుకున్న విధానాలను విచక్షణారహితంగా అమలుచేసేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శలొస్తున్నాయి. టిల్లర్సన్‌ను తొలిగించి సీఐఏ డైరెక్టర్‌గా ఉన్న మైక్ పాంపోను నియమించుకోవటం పట్ల కూడా వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఆలోచనాపరులైన వారందరినీ అడ్డుతొలిగించుకుంటున్న ట్రంప్ అమెరికాను ఏ తీరాలకు చేర్చుతారోనన్న భయాలు వ్యక్తమవటం సహజమే.

ది హిందూ

బీజేపీ శ్రేణులకు యూపీ ఉప ఎన్నికల ఓటమి మింగుడుపడటం లేదు. మోదీ- షా సారథ్యంలో బీజేపీని విజయాల బాటన నడిపి వ్యూహపరులుగా పేరు తెచ్చుకొని, గుండెకాయ లాంటి యూపీలో ఓడిపోవటంతో అంతర్మథనం మొదలైంది. ఎస్పీ-బీఎస్పీ కూటమి ప్రమాదాన్ని మోదీ-షా ద్వయం పసిగట్టలేకపోవటం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతున్నది. వ్యూహం లోపమేనా, లేదా మరేదైనా ఉన్నదా అన్నదానిపై బీజేపీ అగ్ర నాయకత్వం ఆలోచనల్లో పడింది. ఒకరకంగా యూపీ ఉప ఎన్నికలు బీజేపీకి మేలుకొలుపు.

ది టైమ్స్ ఆఫ్ ఇండియా

దౌత్య వివాదం

భారత పాకిస్థాన్ దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్న సూచనలు కనిపిస్తున్న దశలో మళ్ళా ఉద్రిక్తతలు రగులడం విచారకరం. వృద్ధులు, పిల్లలు, మతిస్థిమితంలేని ఖైదీలను పరస్పరం విడుదల చేసుకోవాలని రెండు దేశాలు ఇటీవలే అంగీకరించాయి. ఈ సుహృద్భావం నెలకొన్న తరుణంలో దౌత్యవేత్తల వేధింపుల వివాదం పెచ్చరిల్లడం ఆందోళన కలిగిస్తున్నది. ఢిల్లీలోని తమ దౌత్యవేత్తలను, వారి కుటుంబాలను వేధిస్తున్నారంటూ ఆరోపించిన పాకిస్థాన్ సంప్రదింపుల కోసం తమ రాయబారిని పిలిపించుకున్నది. భారత్ కూడా పాకిస్థాన్‌పై ఇటువంటి ఆరోపణలే చేస్తున్నది. ఇస్లామాబాద్‌లోని తమ దౌత్యవేత్తలను, వారి కుటుంబాలను వేధిస్తూ, మరోవైపు తామే బాధితులం అన్నట్టుగా పాకిస్థాన్ చెప్పుకుంటున్నదని భారత్ ప్రత్యారోపణలు చేసింది. దాదాపు రెండు నెలలుగా రెండు దేశాలు ఆరోపణలు చేసుకుంటున్నాయి. వారం రోజులుగా వేధింపులు ఎక్కువయ్యాయని ఇరుపక్షాలూ అంటున్నాయి. శత్రు దేశానికి చెందిన వారయినా సరే, రాయబారికి భద్రత కల్పించడం రాజనీతి. దౌత్యవేత్తలకు అనేక విధాల మినహాయింపులు కూడా ఉంటాయి. 1961 నాటి వియెన్నా ఒడంబడిక దౌత్య సంబంధాల నిర్వచించింది. శత్రుదేశాల మధ్య అయినా, యుద్ధ సమయంలోనైనా దౌత్య మర్యాదలు పాటించడం ధర్మం. అంతర్జాతీయ న్యాయసూత్రాలు బలపడి, దౌత్యవేత్తలను ఆదరించాలనే సంస్కృతి బలపడిన నేటికాలంలో ఇంకా దౌత్యవేత్తల వేధింపుల ఆరోపణలు రావడం రెండు దేశాల మధ్య దిగజారిన సంబంధాలను సూచిస్తున్నాయి.

'అత్యవసరమైతే తప్ప, రాయబార కార్యాలయ ప్రాంతం నుంచి బయటకు వెళ్లకండి. దౌత్య సంబంధ నెంబర్ గుర్తింపు ఉన్న వాహనాలలోనే వెళ్ళండి తప్ప ఇతర వాహనాలు వాడవద్దు'- ఇదీ భారత విదేశాంగశాఖ ఇస్లామాబాద్‌లోని దౌత్యవేత్తలకు చేసిన తాజా హెచ్చరిక. పాకిస్థాన్‌లో తమను, తమ కుటుంబాలను తీవ్రంగా వేధిస్తున్నారని భారత దౌత్యవేత్తలు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి మూడు గంటల సమయంలో అగంతకులు వచ్చి ఇంటి తలుపు తట్టడం, కారులో వెళుతున్నవారిని వెంటాడటం, వీధుల్లో గుర్తుతెలువని వ్యక్తులు అడ్డుపడి కాయించుకొని లొల్లి పెట్టుకోవడం మొదలైన రీతుల్లో వేధిస్తున్నారని దౌత్యవేత్తలు ఆరోపిస్తున్నారు. భారత దౌత్యవేత్తల నివాసాలకు విద్యుత్, నీటి సరఫరాను నిలిపివేశారనేది మరో తీవ్ర ఆరోపణ. భారత కార్యాలయ భవన నిర్మాణ కార్మికులను కూడా వేధిస్తున్న ఆరోపణ ఉన్నది. ఢిల్లీలోని పాకిస్థాన్ దౌత్యవేత్తలు కూడా వేధింపు ఆరోపణలు చేస్తున్నారు. బడికిపోతున్న తమ పిల్లలను కూడా అటకాయించారని వారు ఆరోపించారు. తమ దౌత్యవేత్తను వేధిస్తున్న వీడియో దృశ్యాలను పాకిస్థాన్ విడుదల చేసింది. దౌత్యవేత్త వాహనం ముందు మరొకరి కారు మెల్లగా నడుస్తూ అడ్డుకోవడం, ఇరువైపులా ద్విచక్రవాహనాలపై గుర్తుతెలియని వ్యక్తులు వెంటపడటం ఈ దృశ్యాలలో ఉంది. తమ వాహనాలను సోదా చేస్తున్నారని కూడా పాకిస్థాన్ అంటున్నది. ఈ వేధింపులను ఆపకపోతే దౌత్యవేత్తలను, వారి కుటుంబాలను వెనుకకు పిలిపించుకుంటామని హెచ్చరించింది. క్లబ్బుల సభ్యత్వం గొడవ రెండు నెలలుగా సాగుతున్నది. ఢిల్లీలోని క్లబ్బులలో తమ దౌత్యవేత్తలకు పది రెట్లు ఎక్కువ వసూలు చేస్తున్నారని పాకిస్థాన్ ఆరోపించింది. ఇస్లామాబాద్ క్లబ్బులో తమ దౌత్యవేత్తలకు సభ్యత్వం ఇవ్వడం లేదని భారత్ అంటున్నది.

> **అరువై ఏండ్లు దాటిన వృద్ధులను, మతస్థిమితం కోల్పోయిన వారిని విడుదల చేసుకోవాలని ఇటీవల విదేశాంగమంత్రి సుష్మా స్వరాజ్ ప్రతిపాదించారు. దీనికి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి అనుకూలంగా స్పందించారు. అరువై ఏండ్లు దాటితే విడుదల చేయాలని, పద్దెనిమిది ఏండ్ల లోపు పిల్లలను కూడా విడుదల చేసుకోవాలని ఆయన సూచించారు. జుడిషియల్ కమిటీ విధానాన్ని పునరుద్ధరించుకోవడానికి ఇరుదేశాలూ అంగీకరించాయి. ఇటువంటి సుహృద్భావం వెల్లివిరుస్తున్న తరుణంలో దౌత్యవేత్తల వేధింపుల వివాదం చెలరేగకపోవలసింది.**

కశ్మీర్ ప్రాంతంలోని అధీన రేఖ దగ్గర ఉద్రిక్తత ఇంకా సడలనే లేదు. అయినా సరే, ఇటీవల రెండు దేశాల జైళ్ళలో మగ్గుతున్న పౌర ఖైదీలను విడుదల చేసుకునే విషయమై ముందడుగు పడ్డది. అరువై ఏండ్లు దాటిన వృద్ధులను, మతస్థిమితం కోల్పోయిన వారిని విడుదల చేసుకోవాలని ఇటీవల విదేశాంగమంత్రి సుష్మా స్వరాజ్ ప్రతిపాదించారు. దీనికి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి అనుకూలంగా స్పందించారు. అరువై ఏండ్లు దాటితే విడుదల చేయాలని, పద్దెనిమిది ఏండ్ల లోపు పిల్లలను కూడా విడుదల చేసుకోవాలని ఆయన సూచించారు. జుడిషియల్ కమిటీ విధానాన్ని పునరుద్ధరించుకోవడానికి ఇరుదేశాలూ అంగీకరించాయి. ఇటువంటి సుహృద్భావం వెల్లివిరుస్తున్న తరుణంలో దౌత్యవేత్తల వేధింపుల వివాదం చెలరేగకపోవలసింది. రెండు పక్షాలు కోరుకున్నప్పుడే సత్సంబంధాలు నెలకొంటాయి. ఏ ఒక్క దేశం తుంటరి పనికి దిగినా కయ్యం తప్పదు. సాధారణంగా దౌత్య సంబంధాలలో దెబ్బకుదెబ్బ సూత్రం అమలవుతూ ఉంటుంది. ఒకరు దౌత్యవేత్తను వేధిస్తే, ఎదుటిపక్షం కూడా అదేరీతిలో స్పందిస్తుంది. 'కూరిమి గల దినములలో నేరములెన్నడును కలుగ నేరవు.. మరియా కూరిమి విరసంబైన నేరములే తోచుచుండు నిక్కము సుమతీ' అన్నట్టుగా మంచి సంబంధాలుంటే, అపార్థాలకు తావుండదు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంటే, కలిసి చర్చించుకొని పరిష్కరించుకుంటాయి. పాకిస్థాన్ ఇంకా సైనిక ప్రభావంలో ఉన్న దేశం. పెద్ద దేశాల ప్రభావం నుంచి బయటపడలేదు. భారత్ చుట్టూరా దేశాలను ప్రభావితం చేయాలని చైనా ప్రయత్నిస్తున్నది. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌తో భారత్ నేర్పుగా వ్యవహరించాలె. తాజా వివాదాలను పరిష్కరించుకొని సత్సంబంధాలను వృద్ధి చేసుకోవడం రెండు దేశాలకూ మంచిది.

ముక్తసరి



దేవులపల్లి ప్రభాకరరావు

ప్రాంతీయ భారతి

ప్రజాస్వామ్యంలో పరిణామాలు కొన్నిసార్లు ఆలస్యంగా, కొన్ని సందర్భాల్లో అమిత వేగంతో, హఠాత్తుగా సంభవిస్తుంటాయి. విశేషించి బహుళపక్ష ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎప్పుడు ఏ పరిణామాలు సంభవిస్తాయో చెప్పడం సులభం కాదు. అందువల్లనే కావొచ్చు, జనాభా దృష్ట్యా ప్రపంచంలో ప్రథమ స్థానం (135 కోట్ల జనాభాతో) ఆక్రమిస్తున్న పొరుగుదేశం, మరుగుదేశం (అక్కడంతా మరుగే, రహస్యమే-ఎడ్గార్‌స్నో రెడ్ స్టార్ పుస్తకాలను చదివితే వెల్లడవుతుంది) కమ్యూనిస్టు చైనాలో డెబ్బై ఏండ్ల నుంచి ఇప్పటివరకు పార్టీ ఒక్కటే, ప్రభుత్వం ఒక్కటే, దేశాధినేత, ప్రభుత్వం అధ్యక్షుడు, పార్టీ అధ్యక్షుడు ఒక్కడే. ఆయనే జిన్ పింగ్.

ఇక ఆయన ఎన్నేండ్లయినా, ఎన్ని పర్యాయాలైనా అధినేతగా అధికారంలో, పదవిలో కొనసాగవచ్చు, ఇంతకుముందు మావో, డెంగ్ కొనసాగినట్లు. 'బహుళపక్షాలు మనకు పనికిరావు' అన్న క్సిజిన్ పింగ్ సూక్తిని, ఆయన ఇతర సూక్తులను, బోధనలను చైనా రాజ్యాంగంలో ప్రవేశపెట్టారు. 'రాజ్యాంగం దండుగ, నా మాటే పండుగ' అని కూడా ఆయన రేపు అనవచ్చు. ఇక్కడి సంగతి, ఈ స్వతంత్ర భారతదేశం సంగతి వేరు. ఈ దేశం ప్రజాస్వామ్య వ్యవస్థలో బహుళ పక్షాలు, ప్రాంతీయ శక్తులు ప్రాధాన్యం వహిస్తున్నాయి, దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో, నిర్దేశించడంలో, ప్రజాస్వామ్యం రూపురేఖలను తీర్చిదిద్దడంలో జాతీయ పార్టీలుగా చలామణి అవుతున్న పార్టీలతో పోల్చినప్పుడు ప్రాంతీయపార్టీలు, ప్రాంతీయశక్తులే కీలకపాత్ర నిర్వహిస్తున్నాయి. డెబ్బై ఏండ్ల తర్వాత ఇటీవల బీజేపీ ఈశాన్య భారతదేశంలోని ఎనిమిది రాష్ర్టాల్లో ఏడింటిలో సామ, దాన, భేద దండోపాయాలతో, గవర్నర్ల అండదండలతో ఎట్టకేలకు అడుగుపెట్టగలిగింది. డెబ్బై ఏండ్ల గెంటివేత, బహిష్కరణ, అస్పృశ్యత తర్వాత ఈశాన్య భారతంలో అడుగుపెట్టే అవకాశం అందివచ్చినప్పుడు ఆనందం అర్ణవం కావడం సహజమే. 35 ఏండ్లు సీపీఐ (ఎం) ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన త్రిపురలో తమ జెండా ఎగురగానే బీజేపీ అధినేత, ప్రధాని మోదీజీ పరవశుడై 'శూన్యంలో నుంచి శిఖరం అధిరోహించాం' అని అన్నాడు. ఇండియా మీడియాలో ఈ మాటలు తాటికాయలంత అక్షరాలతో ప్రచురితమైనాయి. మోదీజీ ఈ మాటలు అన్న ఏడు రోజులకే బీజేపీ శిఖరం నుంచి శూన్యంలోకి, లేక పాతాళంలోకి కూలిపోవలసి వచ్చింది. ఈశాన్య రాష్ర్టాల్లో, ముఖ్యంగా ఇటీవల నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర మూడు రాష్ర్టాల్లో బీజేపీని, మోదీజీని కొండెక్కించింది అక్కడి ప్రాంతీయ శక్తులు, ప్రాంతీయపార్టీలు. ఏడు రోజులయిందో లేదో యూపీలో (గోరఖ్‌పూర్, ఫూల్‌పుర్ లోక్‌సభ స్థానాల్లో), బీహార్‌లో బీజేపీని, మోదీజీని కొండమీది నుంచి కిందకి నెట్టేసింది ప్రాంతీయ శక్తులు, ప్రాంతీయ పార్టీలే! మోదీజీ మెచ్చిమెచ్చి ఎంపిక చేసిన గోరఖ్‌పూర్ ఆదిత్యనాథ్‌జీ ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటుచేసి ఇంకా ఏడాది కాలేదు. అప్పుడే యూపీ ప్రజలు (దేశంలో అన్నిటికంటే పెద్ద రాష్ట్రం, 2014 లోక్‌సభ స్థానాల్లో డెబ్బై కంటే ఎక్కువ స్థానాల్లో కండ్లు మూసుకొని బీజేపీని గెలిపించిన రాష్ట్రం)ఆదిత్యనాథ్ అస్తవ్యస్త పాలనతో, అపసవ్య, నకారాత్మక, అసహన ధోరణితో, మోదీజీ వాగాడంబరతతో విపరీతంగా విసిగిపోయి, మొహం మొత్తి గోరఖ్‌పూ ర్, ఫూల్‌పుర్ స్థానాల్లో చావుదెబ్బ కొట్టారు. తెలంగాణ రాష్ట్రం అవతరించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగేండ్లు అవుతున్నది. తరతరాల దారిద్ర్యాన్ని, అణచివేత, దోపిడీ దుష్ట ఫలితాలను అంతం చేసి బహుముఖ అభ్యుదయంతో సకలజనుల సౌభాగ్యం సాధించడానికి చిత్తశుద్ధితో అంకితమైన కేసీఆర్ ప్రభుత్వం ఏండ్ల తరబడి కొనసాగాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. ఇదీ ఒక సోకాల్డ్ జాతీయ పార్టీ బీజేపీ పాలనకు ఒక అచ్చమైన ప్రాంతీయ పార్టీ ప్రగతిశీల పాలనకు మధ్య ఉన్న తేడా!

స్వతంత్ర భారత రాజ్యాంగం మూడు, నాలుగేండ్ల మేధోమథనం ఫలితంగా రూపొంది ఈ దేశానికి ప్రజాస్వామిక ఫెడరల్ వ్యవస్థను ప్రసాదించింది. ఫెడరల్ వ్యవస్థను పటిష్ఠపరిచే బదులు తూట్లుపొడిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రాంతీయ భావనలు, ప్రాంతీయ ఆశలు, అభీష్టాలు, ఆవేశాలు, ప్రాంతీయశక్తులు జాతీయ సమైక్యతకు, దేశభక్తికి విఘాతం కలిగిస్తాయన్న దురభిప్రాయాల వల్ల దేశమంతటా తీవ్ర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అటానమీ – స్వయం ప్రతిపత్తి – ఆకాంక్షిస్తూ కొన్నేండ్ల కిందటి జమ్ము-కశ్మీర్ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తీర్మానాన్ని ఆమోదించినట్లయితే ఈరోజు ఆ రాష్ట్రం అగ్నిగుండం కాకపోయేది. స్వయం ప్రతిపత్తికి అంగీకరిస్తే పంజాబ్‌లో ఖలిస్తాన్ నినాదం వినిపించకపోయేది. రాష్ర్టాల, ప్రాంతాల పొట్టమాడ్చి కేంద్ర ప్రభుత్వం తన గుప్పిట్లోని అంతులేని అధికారాలను విచక్షణారహితంగా దుర్వినియోగం చేస్తున్నదనడానికి అనేక నిదర్శనాలున్నాయి. ఏ సందర్భంలోనైనా సామెతల ప్రయోగం లేకుండా మాట్లాడని మిత్రుడు, మౌఖిక సాహిత్య సంపన్నుడు యాదగిరి మొన్నొక రోజు వస్తూవస్తూనే 'మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె' అన్నాడు. కూర్చుని, నీళ్లుతాగి వివరించి చెప్పు అన్నాను. 'ఈ మధ్యనే భార్య, పిల్లలతో వచ్చి వారం రోజులు పర్యటించిన కెనడా ప్రధాని ట్రూడోకు సముచిత మర్యాదలు చేయలేదు, సరే. తర్వాత వచ్చిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యువెల్ మక్రాన్‌ను, ఆయన సతీమణిని వారణాసిలో, గంగానదీతీరంలో 'లాహిరి లాహిరి లాహిరిలో.. ఓహో జగమే ఊగెనుగా, తూగెనుగా' అంటూ పడవ విహారం చేయించారు, వాటేసుకున్నారు, సరే. కానీ, ఒక వంక రాష్ర్టాలకు నిధుల్లేవంటూ, భారత సైన్యానికి పాత తుపాకులిస్తూ పదిహేను దేశాల్లో సౌరశక్తి అభివృద్ధి కోసమని భారత ప్రధాని వేలకోట్ల డాలర్ల భారీ పెట్టుబడి సహాయాన్ని ప్రకటించడం అన్యాయం. ఇంటిలో ఈగలు బయట పల్లకీలు అంటూ యాదగిరి ఆవేశపడ్డాడు. మనం ఆకలితో అలమటిస్తున్నా పులావ్‌లు తింటున్నట్లు నటించడం ఇప్పటి విదేశాంగ నీతి అని యాదగిరికి అర్థంకాదు. కేంద్రం అధికారాల మీద విరుచుకు పడుతూ యాదగిరి 'కందకు లేని దురద కత్తికెందుకు?' అని అన్నాడు. 'కొన్నేండ్ల నుంచి మూలనపడి ఉన్న మహిళల బిల్లు గురించి మాట్లాడరు. తలాక్ బిల్లు ఆమోదం కోసం తాపత్రయపడుతున్నారు. ఈ రోజు ప్రణయ కలహాలతో, ఇంకేవైనా చిక్కులతో తలాక్ అనుకున్నా రేపు తిరిగి కలిసే అవకాశం లేకుండా ఈ తలాక్ బిల్లు చిచ్చుపెడుతుంది. ముస్లిం భర్తలందరినీ జైళ్లకు పంపించే తలాక్ బిల్లుతో ముస్లిం సమాజం అశాంతి పాలవుతుంది. చట్టాలు, జైళ్లు, నిర్బంధాలతో అవసరంలేకుండా ముస్లిం సమాజం తననుతాను స్వచ్ఛందంగా సంస్కరించుకోవడానికి పాలకులు దోహదపడటం లేదు' అంటూ యాదగిరి బాధపడ్డాడు.

> **దేశమంతటా ప్రాంతీయ మనోభావాలకు కాహళులుగా ఉపకరించే ఎన్నో ప్రాంతీయపార్టీలు ఉబికివచ్చాయి. ఈ పరిణామంతో జాతీయ పార్టీల బలం తగ్గి, ముక్కలై అవి ప్రాంతీయపార్టీల స్థాయికి వచ్చాయి. తత్ఫలితంగా, కేంద్రంలో పెత్తనం కోసం పలుపార్టీల కూటములు అవతరించడం అనివార్యమైంది. యూపీఏ, ఎన్డీయే వంటివి. 2014 లోక్‌సభ ఎన్నికల నాటికి వివిధ రాష్ర్టాల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన ముప్ఫై మూడు ప్రాంతీయపార్టీలు 20 కోట్ల కంటే ఎక్కువ మంది ఓటర్ల, దాదాపు 39 శాతం మంది ఓటర్ల మద్దతు పొందడం (మొదటి స్థానంలో ఉన్న బీజేపీ కంటే ఎక్కువ శాతం ఓట్లు), లోక్‌సభలోని 543 స్థానాల్లో 217 స్థానాలను గెలువడం విశేషం.**

కేంద్రం చట్టాలు విధానాలు, చర్యలు ఇంతకాలం రాష్ర్టాల, ప్రాంతాల ఆర్థిక క్షీణతకు, రాజకీయ అస్థిరత్వానికి సమిధలుగా ఉపకరించాయనడంలో సందేహంలేదు. కేంద్రం, జాతీయపక్షాలుగా, పార్టీలుగా చలామణి అవుతున్న పార్టీలు రాష్ర్టాల, ప్రాంతాల ఆకాంక్షలను, అస్తిత్వ ఆరాటాలను సకాలంలో గుర్తించి, గౌరవించి, జాప్యంలేకుండా చర్యలు తీసుకున్నట్లయితే దేశం పరిస్థితి భిన్నంగా ఉండేది. స్వాతంత్ర్యానంతరం ప్రాంతీయశక్తులు, ఆ శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీలు వాటి గొంతు గట్టిగా వినిపించడానికి ఇరువై ఏండ్లయింది. 1967 నుంచే ప్రాంతీయశక్తులు రాజకీయంగా ప్రాబల్యం వహించడం మొదలైంది. అప్పటి ఏకైక జాతీయపార్టీ భారత జాతీయ కాంగ్రెస్ ప్రాబల్యం సన్నగిల్లడం, ఆ పార్టీ గుత్తాధిపత్యంలో బీటలురావడం మొదలైంది. ఉత్తర భారతంలో ప్రాంతీయపార్టీల సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వాలు ఏర్పడినాయి. అప్పటి మద్రాసు రాష్ట్రంలో సీఎన్ అన్నాదురై నాయకత్వంలో ద్రవిడ మున్నేత్రకజగం (డీఎంకే) తమిళ రాజ్యం నినాదానికి తలాక్ ఇచ్చి తొలిసారి అధికారంలోకి వచ్చింది. అన్నాదురై ప్రయోగం, అటు జమ్ము-కశ్మీరులో షేక్ అబ్దుల్లా నేషనల్ కాన్ఫరెన్స్ ఆధిపత్యం, పంజాబ్‌లో అకాలీదళ్ ప్రాబల్యం, ముంబైలో శివసేన విజృంభణ దేశమంతటా ప్రాంతీయపార్టీల అవతరణకు ప్రోత్సాహం కలిగించాయి. క్రమంగా దేశమంతటా ప్రాంతీయపార్టీల అవతరణకు ప్రోత్సాహం కలిగించాయి. దేశమంతటా ప్రాంతీయ మనోభావాలకు కాహళులుగా ఉపకరించే ఎన్నో ప్రాంతీయపార్టీలు ఉబికివచ్చాయి. ఈ పరిణామంతో జాతీయ పార్టీల బలం తగ్గి, ముక్కలై అవి ప్రాంతీయపార్టీల స్థాయికి వచ్చాయి. తత్ఫలితంగా, కేంద్రంలో పెత్తనం కోసం పలుపార్టీల కూటములు అవతరించడం అనివార్యమైంది. యూపీఏ, ఎన్డీయే వంటివి. 2014 లోక్‌సభ ఎన్నికల నాటికి వివిధ రాష్ర్టాల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన ముప్ఫై మూడు ప్రాంతీయపార్టీలు 20 కోట్ల కంటే ఎక్కువమంది ఓటర్ల, దాదాపు 39 శాతం మంది ఓటర్ల మద్దతు పొందడం (మొదటి స్థానంలో ఉన్న బీజేపీ కంటే ఎక్కువశాతం ఓట్లు), లోక్‌సభలోని 543 స్థానాల్లో 217 స్థానాలను గెలువడం విశేషం. ఆయా ప్రాంతాల, వర్గాల, రాష్ర్టాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి జీవనప్రమాణాలు పెరిగి, జీవితాలు మెరుగుపడే రీతిగా రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం తన అధికారాలు కొన్నింటిని త్యజించకతప్పదు. ప్రాంతీయ భారతి విస్తరణ, పరిణతి, ప్రాబల్యం, ప్రాధాన్యం భారత ప్రజాస్వామ్య చరిత్రలో మహత్తర పరిణామాలు. 'నాకుగాదులు లేవు, నాకుషస్సులు లేవు' అన్న వేదనారవం వినిపించని తెలంగాణ రాష్ట్ర నిర్మాణం ప్రాంతీయ భారతిలో ప్రముఖ పాత్ర నిర్వహించేరోజు రావడం శుభపరిణామం.

అబద్ధపు ప్రచారాలేల?

బడ్జెట్



విశ్వేశ్వర్ మంగళపల్లి

కొందరు 'రాష్ర్టాన్ని అప్పుల్లోకి నెట్టేస్తున్నారు' అని ఈజీ గా మాట్లాడుతున్నారు. మొన్న కిషన్‌రెడ్డి, నిన్న తమ్మినేని, షబ్బీర్ అలీ కూడా ముందువెనుకా ఆలోచించకుండా ఈ మాటలు అనేశారు. వాళ్లు తెలిసి అంటున్నారా, తెలియక అంటున్నారా, వాళ్ళ ప్రామాణికాలేంటివి అని చెప్పకుండా ఈ మాటలు అనడం వాళ్ల మిడిమిడి జ్ఞానానికి లేక వక్రబుద్ధికి సంకేతాలు అవుతాయే గానీ మరేమీ కాదు.

ఒక రాష్ట్రం తీసుకునే అప్పు మంచి కోసమా, చెడు కోసమా అనే ఒక అంతిమ అవగాహన రెండు ముఖ్యమైన అంశాల మీద ఆధారపడి ఉంటది. 1.ఆ అప్పును దేనికి వినియోగిస్తున్నారు? 2. ఆ అప్పు ఇప్పుడు ఆ రాష్ర్టానికి ఉన్న స్థూల ఉత్పత్తిలో ఎంత శాతం ఉన్నది అన్నవి ప్రధానమైనవి. ఈ రెండు కొలమానాలకు కేంద్ర ప్రభుత్వమూ కొన్ని నిర్దిష్టమైన నిబంధనలు పెట్టింది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ నిష్పత్తి 24–25 శాతం దాటరాదు.

సీఎం కేసీఆర్ మొన్న అసెంబ్లీలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అప్పు ఈ నాలుగేండ్లలో 72,000 కోట్ల నుంచి 1,42,000 కోట్ల వరకు పెరిగిందని తెలిపారు. అలాగే 2017–18 ఆర్థిక సంవత్సరం చివరి వరకు ఆ అప్పు 1,46,000 కోట్ల వరకు వెళ్తుందని కూడా చెప్పారు. ఇది కాకుండా ఇప్పుడు ప్రకటించిన బడ్జెట్‌లో 2018–19 ఆర్థిక సంవత్సరం వరకు తెలంగాణ రాష్ట్ర అప్పు 1,80,238 కోట్లకు చేరుతుందని ప్రకటించారు. ఇది జరిగే స్థూల ఉత్పత్తిలో 21.3 శాతం మాత్రమే. అంటే పైన చెప్పిన కేంద్రం పెట్టిన నిబంధనల కంటే చాలా తక్కువ. చాలా రాష్ర్టాలు ఈ పరిమితిని ఇప్పటికే దాటిపోయాయి. ఈ స్థితిలో వాళ్ళు ఇంకా ఎక్కువ అప్పు తీసుకునే పరిస్థితిలో లేరు. మహారాష్ట్ర ఫడ్నవీస్ గానీ, ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు గానీ, ఉత్తరప్రదేశ్ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాలు కానీ చేస్తామన్న రుణమాఫీ ఎందుకు చెయ్యలేదో, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అసలు రుణమాఫీ ఊసు ఎందుకు ఎత్తవో అనేదానికి కారణాలు ఎక్కడో వెతుక్కోనవసరం లేదు. ఒకసారి వాళ్ళ స్థూల ఉత్పత్తి, అప్పుల నిష్పత్తులు చూస్తే సరిపోతుంది. ఇక్కడే మనం ఆర్థికశాస్త్రం నుంచి రాజకీయాల్లోకి అడుగు పెడుతాం.

మార్చి 2019 నాటికి మహారాష్ట్ర రెవెన్యూ లోటులో ఉన్నది. ముప్ఫై వేల కోట్ల రైతు రుణ మాఫీ చేస్తే ఈ రెవెన్యూ లోటు ఇంకా పెరుగుతుంది. అది మంచి సంకేతం కాదు. అందుకోసం ఫడ్నవీస్ ప్రభుత్వం రుణమాఫీకి ఎంతదూరంగా ఉండగలిగితే అంత దూరంగా ఉంటుంది. యూపీ ఎన్నికల ముందు మోదీ, అమిత్ షా, ఆదిత్యనాథ్ రైతు రుణమాఫీ అని దిక్కులు దద్దరిల్లేలా అరిచారు. ఎన్నికల్లో గెలువగానే కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీ తనకేం తెలియదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. యూపీలో రుణమాఫీ విషయం రాష్ట్ర ప్రభుత్వమే చూసుకోవాలని అంటున్నారు. అందుకే ఉత్తరప్రదేశ్‌లో రుణమాఫీ కోసం ఎదురు చూసే రైతులు కోకొల్లలుగా కనపడుతారు. దీని ప్రభావం గోరఖ్‌పూర్, ఫూల్‌పుర్ పుష్ప విలాపానికి కారణమైందని చెప్పొచ్చు. ఇప్పుడు పంజాబ్‌లో కూడా కెప్టెన్ అమరీందర్ సింగ్ కూడా డోలాయమాన స్థితిలో ఉన్నారు. మరోవైపు పంజాబ్ పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి ఉన్నది. అయినా ఎన్నికల్లో మాత్రం విచ్చలవిడిగా వాగ్దానాలు చేశారు.

తెలంగాణలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేశామని చెబుతున్నారు. నిజానికి అది మనకున్న పరిస్థితుల దృష్ట్యా అసాధ్యం. ఒక విధంగా చెప్పాలంటే అలవిగాని వాగ్దానాలతో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు.

అప్పులు బాగా పెరిగితే, వాటిమీద కట్టవలసిన వడ్డీ రాష్ట్ర రెవెన్యూ సర్‌ప్లస్ స్టేటస్ మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నది. అప్పుడు మాది ధనిక రాష్ట్రం అని చెప్పే పరిస్థితులు సన్నగిల్లుతాయి. ఇక్కడ గమనించవలసిన విషయమేమంటే ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఈ అప్పులు తీసుకుంటూ, వచ్చే సంవత్సరం కూడా ఇంకింత పెరుగుతున్న రెవెన్యూ సర్‌ప్లస్ ఉంటుందని చెబుతున్నది. ఇది సత్యదూరం కాదు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్ర జీడీపీ, పన్నుల వసూళ్లు గత మూడేండ్లుగా బలంగా పెరుగుతున్నాయి. ఈ పెరుగుదలకు ఎన్నో అంతర్జాతీయ, జాతీయ, స్థానిక కారణాలుండవచ్చు. నా ఉద్దేశంలో కొన్ని బలమైన స్థానిక కారణాలు ఉన్నాయి. కరెంటు కష్టాలు తొలిగిపోవడం, పాలసీమహల్ (Policy environment: EODB, TS-iPASS, Various global meets, trade shows etc) శాంతిభద్రతలు, మౌలికమైన సదుపాయాల మీద రాష్ట్రం పెడుతున్న పెట్టుబడులతో(ఇరిగేషన్, రోడ్లు, పవర్ ప్లాంట్స్) తెలంగాణలో వ్యాపార వాతావరణం మెల్లమెల్లగా పెరుగుతున్నది.

అప్పుల్లో కూడా రకరకాలుంటాయి.కొన్ని స్వల్ప, దీర్ఘకాల అప్పులు ఉండగా, కొన్ని తాత్కాలిక అప్పులు ఉంటాయి. అన్నింటిని ఒకే లెక్కలో చూడలేం. అప్పులు తీసుకొని వాటిని సక్రమంగా మౌలిక సదుపాయాలకు, గ్రామీణ ఆర్థిక పరిపుష్టత కోసం వినియోగిస్తే ఆ అప్పు సద్వినియోగపరిచినట్టే. ఛార్టర్డ్ ఫ్లైట్స్ తీసుకొని ఉజ్బెకిస్థాన్, సింగపూర్, దావోస్‌లకు పోయి అక్కడ దిస్ ఇస్ బెండకాయ ఫ్రై, దిస్ ఇస్ కొత్తిమీర రైస్, దిస్ ఇస్ పులుసు, దిస్ ఇస్ ఇగురు అని ఖర్చు పెడితే లభించే ఫలితం శూన్యమే. అలాంటి పనికిరాని ప్రచార ఆర్భాటాలతో ఒరిగేదేమీ ఉండదని కండ్ల ముందు కనబడుతున్నదే.

> **బడ్జెట్, ప్రణాళికా వ్యయాలు దేనిపై ఆధారపడి ఉంటాయో, దేనిపై ఖర్చు చేస్తే ఉత్పత్తి, వృద్ధిరేటు పెరుగుతుందో తెలియని వారంతా మాట్లాడితే ఇలాగే ఉంటుంది. అలాంటి నాయకులకు, కొందరు ఆంధ్ర, తెలంగాణ జర్నలిస్టులకు ఎకనామిక్స్‌లో ఒక అరగంట పరీక్ష పెడితే మంచిగుంటది. పరీక్షల పాస్ అయితేనే బడ్జెట్ మీద మాట్లాడాలనే నిబంధనలు పెట్టాలే. దాని తర్వాత ఎవరెవ్వరు నోరు విప్పుతారో చూడాలి..!**

తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పులో 'సింహ భాగం' కాళేశ్వరం, డబుల్ బెడ్‌రూం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, మహబూబ్‌నగర్ ప్రాజెక్టులకు వినియోగిస్తున్నారు. ఇవన్నీ కూడా దీర్ఘకాలికంగా రాష్ట్ర జీడీపీని పెంచేవే. జీడీపీ పెరిగితే ఆదాయమూ పెరుగుతుంది. ఆదాయం పెరిగితే అప్పులను తీర్చే శక్తి పెరుగుతుంది. ఇట్లా రాష్ట్ర అప్పుల ను చూడకుంటే కొందరు చెప్పే అబద్ధాలే నిజమనిపిస్తాయి.

బడ్జెట్, ప్రణాళికా వ్యయాలు దేనిపై ఆధారపడి ఉంటాయో, దేనిపై ఖర్చు చేస్తే ఉత్పత్తి, వృద్ధిరేటు పెరుగుతుందో తెలియని వారంతా మాట్లాడితే ఇలాగే ఉంటుంది. అలాంటి నాయకులకు, కొందరు ఆంధ్ర, తెలంగాణ జర్నలిస్టులకు ఎకనామిక్స్‌లో ఒక అరగంట పరీక్ష పెడితే మంచిగుంటది. పరీక్షల పాస్ అయితేనే బడ్జెట్ మీద మాట్లాడాలనే నిబంధనలు పెట్టాలే. దాని తర్వాత ఎవరెవ్వరు నోరు విప్పుతారో చూడాలి..!

జనగళం

విజయ విళంబీ స్వాగతం!

కోయిల కోయంటూ స్వాగతంగా
సన్నాయి మోగించగా
ఆమని రంగురంగుల.. పూలతోరణాలు కట్టగా
విలక్షణ విళంబీ.. ఇంకా విలంబం దేనికి?
సులక్షణంగా సాగిరా..!
అవినీతి జాతకాల్ని.. అంతమయ్యేలా కడిగెయ్
అన్నం పెట్టే రైతన్నలకు
అంగవస్త్రాల్నిచ్చే నేతన్నలకు
ఏడాదిపొడవునా ఆనందాలు నింపు..
మంగళకరంగా.. మామిడి తోరణాలు కట్టిన
మాయింటికిక వచ్చేయ్...!!.

– డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, 9246541699

అమెరికా ఉగాది

మొదటిసారిగా
ఉగాదిని ఆంగ్లంలో ఆహ్వానిస్తున్నా
మొదటిసారిగనే
తెలుగుదనం ఆంగ్లంలోకి తర్జుమా చేస్తున్నా
పాత మట్టి రేణువులను తీసుకొచ్చి
ఈ కొత్త ఆకాశంలో
వసంతం పువ్వుల్లా ఎగజల్లుతున్నా..
ఎంత తరచి చూసినా
కవిత్వం జీవితానికొక కనలేనని
జీవితం షడ్రుచుల మేళవింపేననీ
అక్షరాలా గుర్తు చేస్తున్నదీ కోయిల పాట..!

– దాసరాజు రామారావు

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@namasthetelangaana.com Fax-040-23291118

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078,
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.

మనుషుల అక్రమ రవాణా కేసులో..
దలేర్ మెహందీకి రెండేండ్ల జైలు


దలేర్ మెహందీ

పాటియాలా: మానవ అక్రమ రవాణా కేసులో ప్రముఖ పంజాబీ బాంగ్రా పాప్ గాయకుడు దలేర్ మెహందీని పాటియాలా కోర్టు దోషిగా తేల్చింది. దలేర్ మెహందీ మానవ అక్రమ రవాణాకు పాల్పడ్డాడని రుజువు కావడంతో ఆయనకు రెండేండ్ల జైలు శిక్ష విధిస్తూ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జస్టిస్ నిధి సైనీ తీర్పు చెప్పారు. జైలు శిక్షతో పాటు రూ.వేయి జరిమానా కూడా విధించారు. కాగా, వ్యక్తిగత జామీనుపై దలేర్ మెహందీ విడుదలయ్యాడు. బక్షీష్ సింగ్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు దలేర్ మెహందీ, ఆయన సోదరుడు షంషేర్ మెహందీలపై 2003లో పాటియాలా పోలీసులు కేసు నమోదు చేశారు. తన మ్యూజికల్ ట్రూప్ కార్యక్రమాల్లో భాగంగా అమెరికాకు వెళ్లే తన సభ్యులతో పాటు అక్కడికి వెళ్లాలనుకునే మరికొందరిని అక్రమంగా తీసుకెళ్లేందుకు దలేర్ సోదరులు ప్రయత్నించారని బక్షీష్ సింగ్ ఫిర్యాదు చేశారు. తనను కూడా కెనడా తీసుకెళ్తానని చెప్పి తీసుకెళ్లలేకపోయాడని ఆయన తన ఫిర్యాదులో తెలిపారు. దలేర్ సోదరులకు వ్యతిరేకంగా ఇదే తరహాలో మరో 35 ఫిర్యాదులు అందాయి. 1998, 1999లో చేపట్టిన రెండు పర్యటనల్లో మ్యూజికల్ ట్రూప్‌లో 10 మంది ఇతరుల్ని అమెరికా తీసుకెళ్లి వారు అక్కడ అక్రమంగా ఉండేట్లుగా చేయడంలో దలేర్ మెహందీ సోదరులు సహకరించారన్న ఆరోపణలున్నాయి. ఢిల్లీ కన్నాట్ ప్లేస్‌లోని దలేర్ కార్యాలయంలో సోదాలు జరిపిన పాటియాలా పోలీసులు... అక్రమ రవాణాకు సంబంధించిన పలు డాక్యుమెంట్లు సీజ్ చేసి కోర్టుకు సమర్పించారు.

విడాకులకు జూ.ట్రంప్ దంపతుల దరఖాస్తు

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమారుడు జూనియర్ డొనాల్డ్ ట్రంప్(40), ఆయన భార్య వనీసా హేడన్ (40) విడిపోవాలనుకుంటున్నారు. వారు విడాకుల కోసం మన్‌హటన్ కోర్టులో గురువారం దరఖాస్తు దాఖలు చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక తెలిపింది. మోడల్ అయిన వనీసాను 2003లో ఒక ఫ్యాషన్ సందర్భంగా డొనాల్డ్ ట్రంప్ తన కుమారుడు జూనియర్ ట్రంప్‌కు పరిచయం చేశారు. 2005లో వనీసా, జూనియర్ ట్రంప్ వివాహం చేసుకున్నారు. వారికి ఐదుగురు పిల్లలు కలిగారు. 12 ఏండ్ల వైవాహిక జీవితం తరువాత తామిద్దరం పరస్పర సమ్మతితో విడిపోవాలనుకుంటున్నట్లు జూనియర్ ట్రంప్ దంపతులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. నెల క్రితం వనీసా ఇంటికి ఎవరో ఒక బెదిరింపు లేఖతోపాటు ఏదో పౌడర్ ఉన్న కవర్‌ను పంపారు. దానిని తెరిచిన వనీసా, ఆమె తల్లి ఆ పౌడర్ ఏదైనా అపాయకరమైన విషపదార్థం కావచ్చునన్న భయంతో హాస్పిటల్‌లో చేరారు. కవర్‌లో ఉన్న పౌడర్ జొన్నపిండి అని తరువాత పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. కాగా, ఈ విషయమై అనుమానంతో ఇంతగా ప్రతిస్పందించడం తగదు అని జూనియర్ ట్రంప్ అప్పుడు వ్యాఖ్యానించారు. మసాచుసెట్స్‌కు చెందిన ఒక వ్యక్తి ఆ కవర్‌ను పంపినట్లు దర్యాప్తులో తేలింది.


జూనియర్ డొనాల్డ్ ట్రంప్, వనీసా హేడన్

ఇర్ఫాన్‌ఖాన్‌కు న్యూరోఎండోక్రైన్ ట్యూమర్



ముంబై: బాలీవుడ్ విలక్షణ నటుడు ఇర్ఫాన్‌ఖాన్ న్యూరోఎండోక్రైన్ క్యాన్సర్ బారిన పడ్డారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేశారు. చర్మం లోపలి కణజాలంతోపాటు అంతర్గత శరీర భాగాలకు కూడా విస్తరించే అరుదైన క్యాన్సర్‌తో తాను బాధపడుతున్నట్టు వెల్లడించారు. చికిత్స కోసం విదేశాలకు వెళ్లినట్టు పేర్కొన్నారు. ఈ వ్యాధి నయం కావడం చాలా కష్టంతో కూడుకున్నదని.. దానిని ఎదుర్కొని నిలిచే ధైర్యాన్ని, మద్దతును బంధువులు, స్నేహితులు తనకు అందిస్తున్నట్టు చెప్పారు. 51 ఏండ్ల ఇర్ఫాన్ ఖాన్ తన మీడియా ప్రకటనను అమెరికన్ రచయిత మార్గరేట్ మిచెల్ 'గాన్ విత్ ది వైండ్' పుస్తకంలోని 'మనం ఆశించినది మనకు ఇవ్వడానికి జీవితం ఎటువంటి బాధ్యత వహించదు' అనే మాటలతో ప్రారంభించారు. తనకు న్యూరోఎండోక్రైన్ ట్యూమర్ ఉందని తెలిసినప్పటి నుంచి ఇప్పటివరకు దానిని అంగీకరించడం చాలా కష్టంగా ఉన్నట్టు పేర్కొన్నారు. అయితే తనతో ఉన్న బంధువులు, స్నేహితులు ఇస్తున్న ధైర్యంతోపాటు స్వయంగా అంతర్గత బలాన్ని కూడగట్టుకుని జీవితంపై ఆశతో ఉన్నట్టు బాధాతప్త హృదయంతో వెల్లడించారు. చికిత్స కోసం తాను ప్రస్తుతం విదేశాల్లో ఉన్నానని.. ప్రతి ఒక్కరూ తనకు శుభాకాంక్షలు తెలియజేయడం కొనసాగించాలని విన్నవించారు. తన ఆరోగ్యంపై వచ్చిన పుకార్లను ఖండిస్తూ న్యూరో అంటే కేవలం మెదడుకు సంబంధించినది మాత్రమే కాదని చెప్పారు. అలాగే తన ఆరోగ్యం గురించి లేనిపోనివి ఊహించుకోకుండా ఉన్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తన కోసం ఎదురుచూస్తున్న వారికి మరిన్ని విషయాలు చెప్పేందుకు తిరిగి రావాలని కోరుకుంటున్నానని చెప్పారు.



నాసా విడుదల చేసిన రామసేతు ఉపగ్రహ చిత్రం

రామసేతుకు హాని జరుగనివ్వం

షిప్ చానల్ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైతే ప్రణాళికను మార్చుతాం
సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్

న్యూఢిల్లీ, మార్చి 16: జాతి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పురాతన రామసేతు కట్టడానికి ఎలాంటి ప్రమాదంగానీ, నష్టంగానీ జరుగనివ్వమని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ ప్రాంతంలో ప్రతిష్ఠాత్మక సేతుసముద్రం షిప్ చానల్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతున్నదని, అయితే ఈ నిర్మాణం వల్ల రామసేతు కట్టడానికి ప్రమాదం పొంచి ఉన్నదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొంది. ఈ ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటామని, రామసేతు కట్టడానికి హాని జరుగకుండా చర్యలు చేపడుతామని, అవసరమైతే ప్రాజెక్టు నిర్మాణ ప్రణాళికలో మార్పులు చేయడానికీ సిద్ధమేనని తెలిపింది. ఈ మేరకు శుక్రవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. షిప్ చానల్ ప్రాజెక్టు వల్ల రామసేతుకు ప్రమాదం పొంచి ఉన్నదని, దీనిని అడ్డుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ ఎంపీ సుబ్రమణ్యస్వామి సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాన్ని విచారించిన ధర్మాసనం కేంద్రం తన అభిప్రాయాన్ని తెలియజేయాలని గతంలో ఆదేశించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ముందు కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. కేంద్ర నౌకాయాన శాఖ తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ పింకీ ఆనంద్ వాదనలు వినిపిస్తూ షిప్ చానల్ ప్రాజెక్టు ప్రభావం రామసేతుపై పడనివ్వమని, ఎలాంటి నష్టం జరుగనివ్వమని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు.

జడ్జి లోయా మరణం..
స్వతంత్ర దర్యాప్తుపై తీర్పు రిజర్వ్


జడ్జి లోయా

న్యూఢిల్లీ, మార్చి 16: సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి లోయా వివాదాస్పద మృతి మీద స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని దాఖలైన పలు పిటిషన్లపై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. వివాదాస్పద సోహ్రాబుద్దీన్ షేక్ నకిలీ ఎన్‌కౌంటర్ కేసును విచారిస్తున్న జడ్జి లోయా మహారాష్ట్రలో ఓ పెండ్లికి వెళ్తుండగా గుండెపోటు వచ్చి మరణించినట్లు వైద్య నివేదిక వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా ఆరోపణలు ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో జడ్జి లోయా మృతిపై పలు అనుమానాలున్నాయని పేర్కొంటూ స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే జడ్జి లోయా మరణంపై కొందరిని టార్గెట్ చేసుకొని ఈ పిటిషన్లు దాఖలు చేశారని మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ కేసులో నుంచి అమిత్ షాను తప్పించడంపై సీబీఐ ఎందుకు అప్పీల్‌కు వెళ్లలేదని ప్రశ్నించారు. వాదనలను విన్న చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం స్వతంత్ర దర్యాప్తుపై తీర్పును రిజర్వ్ చేసింది.

శాస్త్రఫలాలు క్షేత్రస్థాయికి చేరాలి

శాస్త్రవేత్తలూ.. మీ పరిధిని విస్తరించుకోండి ■ ప్రయోగశాలల నుంచి క్షేత్రాల్లోకి రండి ■ ఆవిష్కరణల్లో అగ్రదేశాల సరసన నిలువాలి
విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెంచాలి ■ 105వ సైన్స్ కాంగ్రెస్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ పిలుపు

ఇంఫాల్, మార్చి 16:

శాస్త్రవేత్తలు తమ పరిధిని విస్తరించుకోవాలని, పరిశోధన ఫలాలు ప్రయోగశాల నుంచి క్షేత్రస్థాయికి చేరాలని, సామాన్యులకు మేలు చేకూర్చాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. వినూత్న రీతిలో పరిశోధలు సాగించాలని, దేశాభివృద్ధికి తోడ్పడేలా ఆవిష్కరణలు ఉండాలని సూచించారు. మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లోని మణిపూర్ యూనివర్సిటీలో 105వ సైన్స్ కాంగ్రెస్‌ను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభించి మాట్లాడారు. ఘనమైన చరిత్ర, గొప్ప సంస్కృతి భారత్ సొంతమని, శాస్త్ర, సాంకేతికను వినియోగించి వాటికి పునర్వైభవం తీసుకురావాలని కోరారు. ఆవిష్కరణల్లో అగ్ర దేశాల సరసన నిలువాలని ఆకాంక్షించారు. భావి భారత నిర్మాణంలో సరికొత్త టెక్నాలజీని విస్తృతంగా వినియోగించాలని, తద్వారా దేశ శ్రేయస్సు, అభివృద్ధికి బాటలు వేయాలని శాస్త్రవేత్తలను కోరారు. ప్రజలకు విద్య, ఆరోగ్యం, బ్యాంకింగ్ వంటి సేవలను మరింత చేరువ చేసేందుకు టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు అందించే లక్ష్యంతో సైన్స్ అండ్ టెక్నాలజీని అభివృద్ధి చేయాలని సూచించారు. సామాన్య ప్రజలు సాంఘిక, ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు సైన్స్ ఉపయోగపడాలన్నారు.

విద్యార్థులతో మాట్లాడండి

ప్రయోగశాలలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, శాస్త్రవేత్తలు వారిని కలిసి సైన్స్‌పై అవగాహన పెంచేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రధాని కోరారు. శాస్త్రవేత్తలు ఏడాదిలో 100 గంటలపాటు 9-12 తరగతి చదువుతున్న 100 మంది విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటు చేసుకొని, సైన్స్ అండ్ టెక్నాలజీపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇది తన వ్యక్తిగత విన్నపమని చెప్పారు. తద్వారా యువతలో పరిశోధనల పట్ల ఆసక్తి కలుగుతుందన్నారు. 2022 నాటికి దేశంలో 100 గిగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంట్లను నెలకొల్పాలని కేంద్రం లక్ష్యంగా విధించుకున్నదని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్‌లో లభిస్తున్న సౌరఫలకాల కన్నా సమర్థవంతమైన సౌరఫలకాలను ఆవిష్కరించాలని శాస్త్రవేత్తలను కోరారు. తద్వారా వాటిని దేశీయంగా ఉత్పత్తి చేసి అదే ధరకు అందించవచ్చని చెప్పారు. 2030 నాటికి సంప్రదాయేతర ఇంధన వనరుల వాటాను 40 శాతానికి పెంచడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు.




ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు.. ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ

సగానికి పడిపోయిన ప్రతినిధుల సంఖ్య

సైన్స్ కాంగ్రెస్ సదస్సు మార్చి 20వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరుగనున్నది. షెడ్యూల్‌ను చివరి నిమిషంలో మార్చడంతో హాజరయ్యే ప్రముఖుల సంఖ్య తగ్గిందని సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ అధ్యక్షులు అచ్యుత సమంత తెలిపారు. గతంలో జనవరి 3-7 వరకు తెలంగాణలోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించాలని నిర్ణయించామని, అప్పుడు 12 మంది నోబెల్ గ్రహీతలతోపాటు దాదాపు 12,000 మంది దేశ విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నట్లు సమాచారం ఇచ్చారన్నారు. అయితే క్యాంపస్‌లోని పరిస్థితుల కారణంగా సదస్సు నిర్వహించలేమని ఓయూ ఉన్నతాధికారులు చెప్పడంతో షెడ్యూల్ మారిందని చెప్పారు. దీంతో నోబెల్ గ్రహీతలు రాలేకపోతున్నారని, హాజరయ్యేవారి సంఖ్య ఐదు వేలకు తగ్గిందని చెప్పారు. ప్లీనరీ సెషన్లను రద్దు చేశామన్నారు.

దేశాభివృద్ధికి 'ఈశాన్య ఇంజిన్'

భారత ప్రగతికి ఈశాన్య రాష్ట్రాలు కొత్త ఇంజిన్ అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమ రాష్ట్రాలతో సమానంగా ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశ ప్రగతి సంపూర్ణమవుతుందని పేర్కొన్నారు. మణిపూర్‌లో శుక్రవారం ఆయన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ, నాలుగేండ్ల (తమ ప్రభుత్వం ప్రారంభమైనప్పటి) నుంచి ఈ ప్రాంతం అభివృద్ధిపథంలో పయనిస్తున్నదని చెప్పారు. 2014 వరకు మణిపూర్‌లో 1200 కి.మీ. జాతీయ రహదారులు మాత్రమే ఉండగా, తాము మరో 460 కి.మీ. రోడ్లను జాతీయ రహదారులుగా ప్రకటించామని తెలిపారు.

జోరుగా ఎన్నికల బాండ్ల విక్రయం

మొదటి విడుతలోనే రూ.222 కోట్ల బాండ్ల కొనుగోళ్లు

న్యూఢిల్లీ: రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చేందుకు రూపొందించిన ఎన్నికల బాండ్ల విక్రయాలు మొదటి విడుతలోనే జోరుగా జరిగాయి. ఈనెల ఒకటో తేదీన బాండ్ల విక్రయం ప్రారంభం కాగా 9 వ తేదీ వరకు రూ.222 కోట్ల విలువైన బాండ్లను దాతలు కొనుగోలు చేశారని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పీ రాధాకృష్ణన్ ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో లోకసభకు తెలిపారు. రాజకీయ పార్టీలకు విరాళాలు అందజేసే ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు వీలుగా గత ఏడాది 2017-18 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఎన్నికల బాండ్ల విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం కింద రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వాలనుకునే దాతలు ఎస్‌బీఐ బ్యాంకుశాఖల నుంచి మాత్రమే ఈ బాండ్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఎన్నికల బాండ్ల పథకంపై నోటిఫికేషన్ ఈ ఏడాది జనవరిలోనే జారీ చేశారు.

2 వేల నోటును నిలిపివేయడం లేదు

లోక్‌సభలో స్పష్టంచేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ: రూ.2000 నోటును భవిష్యత్తులోనూ రద్దుచేయబోమని, అలాంటి ప్రతిపాదన ఏదీ తమ పరిశీలనలో లేదని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. ఐదు నగరాల్లో పది రూపాయల ప్లాస్టిక్ నోట్ల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని నిర్ణయించినట్టు లోక్‌సభలో శుక్రవారం తెలిపింది. రూ.2000 నోటును నిలిపివేసే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా? అని సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్యశాఖ సహాయమంత్రి పీ రాధామోహన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

ప్రాంతీయశక్తుల పునరేకీకరణ!

› మొదటిపేజీ తరువాయి...

ఆ కూటమికి కోలుకోలేని దెబ్బేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.


ఎన్డీయేకు టీడీపీ రాంరాం

అమరావతి, నమస్తే తెలంగాణ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించనందుకు అసంతృప్తితో శుక్రవారం అధికార ఎన్డీయే కూటమి నుంచి వైదొలుగుతున్నట్లు ఆ రాష్ట్ర సీఎం, టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అంతకుముందు ఢిల్లీలోని ఎంపీలు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో అత్యధికులు విడిపోవాలని చంద్రబాబుకు సూచించారు. దీంతో ఎన్డీయే నుంచి వైదొలుగుతున్నట్లు లోక్‌సభ స్పీకర్, రాష్ట్రపతికి తెలియజేయాలని ఎంపీలను చంద్రబాబు ఆదేశించారు. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే లోక్‌సభలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ పార్టీ నేత తోట నరసింహం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గురువారం వైసీపీ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి టీడీపీ మద్దతు ప్రకటించింది. ఏపీలో అధికార, విపక్షాలుగా ఉన్న టీడీపీ, వైసీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలకు కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, అన్నాడీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఏఐఎంఐఎం మద్దతు ప్రకటించాయి. బీజేపీ మిత్రపక్షం శివసేన కూడా మద్దతు తెలిపే అవకాశాలు మెండుగా ఉన్నాయి. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానానికి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కానీ దీనిపై టీడీపీ, వైసీపీ రాజకీయం చేయొద్దని కోరారు. సభ ఆర్డర్‌లో లేకుండా అవిశ్వాస తీర్మానాలను చేపట్టలేనన్న స్పీకర్ సుమిత్ర మహాజన్ లోక్‌సభను సోమవారానికి వాయిదా వేశారు. ఏపీలో అధికార టీడీపీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఎన్డీయే మిత్రపక్షం బీహార్ సీఎం నితీశ్ కుమార్ (జేడీయూ) కూడా తమకూ ప్రత్యేక హోదా కల్పించాలని ఆందోళన చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఒక పార్టీ ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానానికి లోక్‌సభలో కనీసం 50 మంది సభ్యుల మద్దతు అవసరం. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొనుండటం ఇదే తొలిసారి. ఏపీకి ప్రత్యేక హోదా కల్పించనందుకు ఎన్డీయే నుంచి వైదొలుగాలని టీడీపీ తీసుకున్న నిర్ణయాన్ని పశ్చిమబెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినాయకురాలు మమతా బెనర్జీ స్వాగతించారు. 'రాజకీయ అస్థిరత, అకృత్యాలకు, ఆర్థిక విపత్తులకు వ్యతిరేకంగా విపక్షాలు ఉమ్మడిగా కలిసి పని చేయాల్సి ఉంది' అని మమత పేర్కొన్నారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా ఏపీ రాజకీయ పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతునిస్తామన్నారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదా కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం క్షమార్హం కాదన్నారు. ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ పలు కారణాలతో మోదీ ప్రభుత్వంపై అవిశ్వాసానికి మద్దతునిస్తున్నట్లు తెలిపారు. కానీ టీడీపీ, వైసీపీల అవిశ్వాస తీర్మానాలపై అధికార బీజేపీ ఆందోళన చెందుతున్నట్లు కనిపించడం లేదు. ప్రధాని మోదీ పట్ల లోక్‌సభకు పూర్తి విశ్వాసం ఉన్నదని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి అనంతకుమార్ తెలిపారు. 536 స్థానాలు గల లోక్‌సభలో బీజేపీకి సొంతంగా 274 మంది సభ్యుల బలం ఉన్నది. ఈ నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం వీగిపోయినా.. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ దోషిగా నిలబడే పరిస్థితి నెలకొంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

మావి సూత్రబద్ధ రాజకీయాలు: టీడీపీ ఎంపీ తోట నరసింహం

'మావి సూత్రబద్ధ రాజకీయాలు. ఎన్డీయేలో మిత్రపక్షంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం అనైతికం అని మా అధినేత చంద్రబాబు భావించారు. మేం ఎన్డీయే నుంచి వైదొలిగినట్లు ప్రకటించగానే ఉదయం 9.30 గంటలకు స్పీకర్ సుమిత్ర మహాజన్‌కు అవిశ్వాస తీర్మానం అందజేశా' అని మీడియాతో టీడీపీ లోక్‌సభ పక్ష నేత తోట నరసింహం చెప్పారు. టీడీపీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ మాట్లాడుతూ వైసీపీ, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆరోపించారు.

కూటమి ప్రయత్నాల్లో కాంగ్రెస్



మరోవైపు ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటు దిశగా యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్, బీజేపీయేతర పార్టీలతో చర్చలు వేగవంతం చేశారు. ఇక ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో అధికార బీజేపీ పట్ల ప్రజల వ్యతిరేకత క్రమంగా పెరుగుతున్నదనే అభిప్రాయాలున్నాయి. దాదాపు రెండు దశాబ్దాలుగా ఒడిశాలో అధికారంలో ఉన్న బీజేడీ అధ్యక్షుడు, సీఎం నవీన్ పట్నాయక్ మీడియాతో మాట్లాడుతూ మోదీ సర్కార్ మునుగుతున్న నావ అనడం పరిస్థితుల్లో మార్పును తెలియజేస్తున్నది.


రిజర్వేషన్లు పెంచాలని శుక్రవారం పార్లమెంట్ హౌస్ మెట్ల వద్ద టీఆర్ఎస్ ఎంపీల నిరసన

అవిశ్వాసంపై పార్టీలో చర్చించి నిర్ణయం: ఎంపీ వినోద్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కేంద్రంపై వివిధ పార్టీలు ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానంపైఎలా స్పందించాలన్న అంశంపై టీఆర్ఎస్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలుస్తున్నది. ఇటీవల జరిగిన పార్లమెంటరీపార్టీ సమావేశంలో దీనిపై చర్చించలేదు. తాజాగా కేంద్రంపై కొన్ని పార్టీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిపై ఎంపీ బీ వినోద్‌కుమార్ స్పందిస్తూ పార్టీ రాష్ట్ర కార్యవర్గం, పార్లమెంటరీ పార్టీ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటారని 'నమస్తే తెలంగాణ'తో చెప్పారు.

లోక్‌సభలో బలాబలాలు

545 స్థానాలు గల లోక్‌సభలో ప్రస్తుతం ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

బీజేపీ సొంత బలం	:272
మిత్రపక్షాలతో కలిసి ఎన్డీయే బలం	: 315
యూపీఏ (కాంగ్రెస్, ఆ పార్టీ మిత్రపక్షాలు)	: 52
ఇతర పార్టీలు	: 163

'రాఫెల్'తో ఖజానాకు 36వేల కోట్ల నష్టం


రక్షణ బడ్జెట్‌లో 10శాతం సొమ్ము అవినీతిపరులపాలు ■ కేంద్రంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ ధ్వజం



న్యూఢిల్లీ, మార్చి 16: రాఫెల్ ఒప్పందం వల్ల ఖజానాకు రూ.36,000 కోట్ల నష్టం వాటిల్లిందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ మేరకు రాఫెల్ విమానాల తయారీ కంపెనీ పేర్కొన్న వివరాలను ట్విట్టర్‌లో వెల్లడించారు. ఈ విమానాల కొనుగోలుకు యూపీఏ హయాంలో నిర్ణయించిన ధరకు, ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వం చెల్లిస్తున్న ధరకు మధ్య చాలా వ్యత్యాసం ఉన్నదని తెలిపారు. శుక్రవారం రాహుల్ ట్వీట్ చేస్తూ.. 'రక్షణశాఖ మంత్రి నిర్మల సీతారామన్ చెప్తున్న విషయాలన్నీ అబద్ధం. రాఫెల్ యుద్ధ విమానాలను ఒక్కోదాన్ని రూ.570 కోట్ల చొప్పున కొనుగోలు చేయాలని యూపీఏ హయాంలో నిర్ణయించాం. ఖతార్ దేశం ఒక్కో విమానాన్ని రూ.1319 కోట్లకు కొన్నది. కానీ, మోదీ ప్రభుత్వం ఒక్కో విమానానికి రూ.1670 కోట్లు వెచ్చిస్తున్నది. రూ.570 కోట్లకు వచ్చే విమానానికి రూ.1670 కోట్లు ఖర్చు చేయడమేంటి?. ఒక్కో విమానంపై అదనంగా రూ.1100 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇలా రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు వల్ల ఖజానాకు రూ.36,000 కోట్ల నష్టం వాటిల్లింది. ఈ నష్టం రక్షణశాఖ బడ్జెట్‌లో పదిశాతం. అంటే పదిశాతం సొమ్ము అవినీతి పరుల పాలవుతున్నది' అని పేర్కొన్నారు. అదనపు నిధుల కోసం సైన్యం కేంద్రాన్ని అడుక్కుతినాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రాఫెల్ విమానాల కొనుగోలుపై ఇంత రాద్ధాంతం జరుగుతున్నా ప్రధాని మోదీ ఇప్పటి వరకూ నోరు విప్పలేదని, ఆయన మౌనం దేనికి సంకేతమని ప్రశ్నించారు.

ఏపీకి ప్రత్యేక ప్యాకేజీకి కట్టుబడి ఉన్నాం

అరుణ్ జైట్లీ వెల్లడి



న్యూఢిల్లీ: ఏపీకి ప్రత్యేక హోదాకు సమానమైన ప్యాకేజీ ఇచ్చేందుకే కట్టుబడి ఉన్నామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాధానం కోసం వేచి చూస్తున్నట్లు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఏపీకి ప్రత్యేక ప్యాకేజీ అమలుకు విధివిధానాలపై 2016 సెప్టెంబర్‌లోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. కానీ గత జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం నిధుల మార్గాన్ని మార్చాలని చేసిన సూచననూ కేంద్రం ఆమోదించిందని జైట్లీ తెలిపారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి కబురు లేదని పేర్కొన్నారు. ఏపీకి అవసరమైన నిధులు విడుదల చేసే విషయమై ఎటువంటి జాప్యం లేదన్నారు. 14వ ఆర్థిక సంఘం సిఫారసులకు వల్ల ప్రత్యేక హోదా కల్పించలేకపోతున్నట్లు చెప్పారు.

'గోరక్షణ' హత్య కేసులో
11 మంది దోషులు

రాంచి: గోసంరక్షణ పేరుతో గత ఏడాది ఓ వ్యక్తిని కొట్టి చంపిన కేసులో 11 మందిని ఝార్ఖండ్ విచారణ కోర్టు దోషులుగా పేర్కొన్నది. గత ఏడాది జూన్‌లో గొడ్డు మాంసం తీసుకెళ్తున్నాడనే అనుమానంతో ఓ వ్యక్తిపై దాడిచేసి చంపడంతోపాటు కారును తగులబెట్టారు. అలీముద్దీన్ అలియాస్ అస్గర్ అన్సారీ మారుతీ వ్యాన్‌లో వెళ్తుండగా రామ్‌గఢ్ జిల్లాలోని బాజర్టాండ్ గ్రామం వద్ద కొందరు వ్యక్తులు అడ్డుకొని, దాడిచేశారు. గాయపడ్డ అన్సారీ దవాఖానలో చనిపోయాడు. ఈ కేసులో దోషులను నిర్ధారించిన న్యాయస్థానం ఈ నెల 20న వారికి శిక్షలను ఖరారు చేయనుంది.

తల్లి ఇంత అందంగా ఉంటే.. నిర్భయ ఇంకా ఎంత అందంగా ఉండేదో!

కర్ణాటక మాజీ డీజీపీ వివాదాస్పద వ్యాఖ్యలు

బెంగళూరు: కర్ణాటక మాజీ డీజీపీ సంగ్లియానా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నిర్భయ తల్లి ఇంత అందంగా ఉంటే.. ఇక నిర్భయ ఎంత అందంగా ఉండేదో అని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో మహిళలను సత్కరించడానికి గురువారం ఓ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మాజీ డీజీపీ సంగ్లియానా, నిర్భయ తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగ్లియానా మాట్లాడుతూ 'నిర్భయ చనిపోయినప్పటికీ ఆమె తల్లి ఆశా దేవి ఎంతో ధైర్యంగా ఉన్నారు. సమాజంలో తోటి మహిళలకు సాయం చేస్తున్నారు. అంతేకాదు ఆశాదేవి అందగత్తె.. ఆమె ఇంత అందంగా ఉంటే ఇక నిర్భయ ఎంత అందంగా ఉండేదో' అని అన్నారు. ఇంతటితో ఆగక మహిళలకు సలహాలిచ్చారు. దుండగులను ఎదురించ లేకపోతే ముందు లొంగిపోవాలని, ఆ తర్వాత వారిపై చర్యలు చేపట్టాలని సూచించారు. అప్పుడే హత్యకు గురికాకుండా ప్రాణాలు కాపాడుకోవడం సాధ్యమన్నారు. సంగ్లియానా వ్యాఖ్యలపై పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్భయ తల్లి ఆశా దేవి స్పందిస్తూ 'ఆయన వ్యక్తిగత వ్యాఖ్యలకు దిగడం కన్నా మా పోరాటాన్ని గుర్తిస్తే బాగుండేది. ఇప్పటికీ సమాజంలో ఆలోచన ధోరణిలో మార్పు రాలేదన్న విషయం సంగ్లియానా వ్యాఖ్యలతో స్పష్టమవుతున్నది' అని పేర్కొన్నారు.


బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో నిర్భయ తల్లిదండ్రులతో ఐపీఎస్ అధికారిణి రూప, మాజీ డీజీపీ సంగ్లియానా (ఎడమ)

ప్రచారం కోసం ఆరోపణలు తగవు

■ మాజీ మావోయిస్టుకు జైళ్ల శాఖ డీజీ వీకే సింగ్ హితవు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రచారం కోసం మాజీ మావోయిస్టు శ్రీరాములు శ్రీనివాస్ అలియాస్ సుదర్శన్ ఆరోపణలు చేయడం తగదని జైళ్ల శాఖ డీజీ వీకే సింగ్ అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 13న బెయిల్‌పై విడుదలైన సుదర్శన్ జైళ్లశాఖపై ఆరోపణలు చేశారని డీజీ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆరోపణలపై ఆధారాలు ఇవ్వాలని కోరితే స్పందించలేదన్నారు.



శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సభ్యులు

పర్యావరణహితంగా పరిశ్రమలు ఉండాలి

గవర్నర్ నరసింహన్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: అన్నిరంగాల్లో సాధిస్తున్న సాంకేతిక అభివృద్ధిని సద్వినియోగం చేసుకోవాలని గవర్నర్ నరసింహన్ పిలుపునిచ్చారు. టెక్నాలజీ అభివృద్ధి చెందడం ఎంతో అవసరమని, అయితే దానివల్ల మనిషి ఉనికి కోల్పోకూడదన్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో శుక్రవారం జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో గవర్నర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సాంకేతికతను నేటి తరం దుర్వినియోగం చేయడం తగదని గవర్నర్ అన్నారు. పరిశ్రమల యాజమాన్యాలు డబ్బు సంపాదనకే ప్రాధాన్యమివ్వకుండా, వాటిని పర్యావరణహితంగా నిర్వహించాలని సూచించారు. కొన్ని చానళ్లు రేటింగ్ కోసం ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయన్నారు. ఆర్టీఐ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సీఎస్ ఎస్కే జోషి, ఐటీ, పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, సీఐఐ సదరన్ రీజియన్ డిప్యూటీ చైర్మన్ దినేశ్, తెలంగాణ చైర్మన్ వీ రాజన్న, వైస్‌చైర్మన్ సంజయ్‌సింగ్ పాల్గొన్నారు. సీఐఐ తరపున హరితహారం అవార్డులను గవర్నర్ అందజేశారు.

హైదరాబాద్‌లో టర్కీ వారోత్సవాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సంస్కృతి, సంప్రదాయాలను పరస్పరం ప్రచారం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతికశాఖ, టర్కీ నిర్ణయించాయి. శుక్రవారం సచివాలయంలో టర్కీ దేశరాయబారి అద్నాన్ అల్తాయ్ అల్టినోర్స్ పర్యాటక సాంస్కృతికశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశంతో సమావేశమయ్యారు. టర్కీ పర్యాటక సాంస్కృతిక సంప్రదాయాలను హైదరాబాద్‌లో పరిచయం చేసేవిధంగా టర్కీ సాంస్కృతిక వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. తెలంగాణ సంస్కృతిని టర్కీలో పరిచయం చేసేవిధంగా ఇస్తాంబుల్‌లో తెలంగాణసాంస్కృతిక వారోత్సవాలను నిర్వహిస్తామని బుర్రా వెంకటేశం ప్రకటించారు. టర్కీ నుంచి పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రత్యేక పథకాలను రూపొందిస్తామని తెలిపారు.

ప్రాజెక్టుల జాప్యానికి కాంగ్రెస్ కుట్ర

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి ఆగ్రహం
- ప్రతిపక్షాల ప్రచారానికి, ఇక్కడి పరిస్థితులకు పొంతన లేదు: అల్లం నారాయణ
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులను సందర్శించిన మీడియా బృందం



ఏదుల రిజర్వాయర్ సమీపంలో టన్నెల్‌లో పనులను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి , అల్లం నారాయణ తదితరులు

వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేయకుండా అడ్డుపడాలన్నదే కాంగ్రెస్ కుట్రలో భాగమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. గడిచిన మూడున్నరేండ్లలో ప్రాజెక్టులకు అనేక అడ్డంకులు సృష్టించి కాలయాపనకు కారణంగా కాంగ్రెస్ నిలిచిందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేయించి ఏడాదిన్నరపాటు పనుల ఆలస్యానికి కారణమైందన్నారు. కేవలం 200 మీటర్ల తేడాతో ఉన్న ఈ పెద్ద ప్రాజెక్టును అడ్డుకోవాలని కాంగ్రెస్ పెద్ద కుట్రను తలపెట్టిందన్నారు.శుక్రవారం రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో విలేకరుల బృందం పాలమూరు ప్రాజెక్టులపై అధ్యయన యాత్ర చేపట్టింది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు సమీపంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల టన్నెల్, రిజర్వాయర్ బండింగ్, ఎంజీకేఎల్ఐ మొదటి లిఫ్ట్, ఎల్లూరు రిజర్వాయర్, వాటర్‌గ్రిడ్ ప్రధాన కేంద్రం, వనపర్తి జిల్లా ఏదుల రిజర్వాయర్ సమీపంలో ఏర్పాటవుతున్న టన్నెల్ పనులను పరిశీలించింది. కేఎల్ఐలోని మూడో లిఫ్ట్ గుడిపల్లి వద్ద మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. ఆసియాలోనే పెద్ద ప్రాజెక్టుగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్నా రన్నారు. పెండింగ్‌లో పడేసిన నాలుగు ప్రాజెక్టులను ఉమ్మడి పాలమూరును సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో మూడున్నరేండ్లలో పనులన్నీ పూర్తి చేసి చివరి దశకు తీసుకొచ్చినట్లు చెప్పారు.

పనులు వేగంగా సాగుతున్నాయి : అల్లం నారాయణ

సాగునీటి ప్రాజెక్టులపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారానికి, వాస్తవ పరిస్థితికి ఏ మాత్రం పొంతన లేదని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పేర్కొన్నారు. కర్ణాటక నుంచి వచ్చిన రాష్ట్ర మీడియా బృందానికి కాళేశ్వరం ప్రాజెక్టును చూపించినట్టు వివరించారు. ఇక్కడి ప్రాజెక్ట్ పనులు వేగంగా సాగుతున్నాయని, ఇన్నాళ్లు కరువుతో పాలమూరు, ఫ్లోరైడ్ నీటితో నల్లగొండ జిల్లా ప్రజలు బాధలను అనుభవించారన్నారు. ఇన్ని ఇబ్బందులు పడ్డ ఈ జిల్లాల ప్రజలకు ప్రభుత్వం అత్యంత వేగంగా చేపడుతున్న ప్రాజెక్ట్ పనులతోనే న్యాయం జరుగుతున్నదన్నారు. ప్రాజెక్టలతోనే తలెత్తే సమస్యలను సహేతుకంగా పరిష్కారం చేసుకుంటూ ప్రభుత్వం ముందుకెళ్తున్నదని చెప్పారు. బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి అస్కని మారుతీసాగర్, ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్, మీడియా ప్రతినిధులు ఉన్నారు.

కృత్రిమగుండె రూపకల్పన దిశగా..

మణికొండ: హైదరాబాద్‌లోని సీబీఐటీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు రూపొందించిన కృత్రిమగుండె భాగాలను అమెరికాలోని పిట్స్‌బర్గ్ వర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు జిమ్ అంటకీ, ప్రొఫెసర్ హార్వే బోరోవిట్జ్ శుక్రవారం పరిశీలించారు. కృత్రిమగుండె పనితీరును చూసి సీబీఐటీ విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. సీబీఐటీ మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో గుండెపంపును తయారుచేయగా ఈసీఈ విభాగం సెన్సార్లను, ఈఈఈ విభాగం బ్యాటరీని రూపొందించాయి. మార్కెట్లో కృత్రిమగుండె ధర రూ.25 లక్షలవరకు ఉంది. సీబీఐటీ రూపొందించిన విడిభాగాల తయారీ ఖర్చు మూడు లక్షల వరకు ఉందని అంటున్నారు. ఆరునెలల్లో పరిశోధన పూర్తవుతుందని సీబీఐటీ ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి తెలిపారు.



సీబీఐటీ కళాశాలలో కృత్రిమ గుండె పని తీరును పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి

కృత్రిమగుండె విడిభాగాలను పందులు, గొర్రెలకు అమర్చి పనితీరును నిర్ధారించుకున్న తర్వాత మార్కెట్‌లోకి విడుదలచేస్తామన్నారు. కృత్రిమ గుండె కోసం కళాశాల అధ్యక్షుడు మాలకొండారెడ్డి రూ.20 లక్షలు మంజూరు చేశారన్నారు.

సైయంట్‌కు హెచ్‌ఎఫ్ఎస్ ప్రశంస

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఏరోస్పేస్ సహా ఇంజినీరింగ్ రంగాల్లో అంతర్జాతీయస్థాయికి ఎదిగిన సైయంట్ సేవలు ప్రశంసనీయ రీతిలో ఉన్నాయని హెచ్‌ఎఫ్ఎస్ బ్లూప్రింట్ రీసెర్చ్ సంస్థ అధ్యయనంలో తేలింది. తమ సేవలను సంస్థ నివేదికలో ప్రశంసించినట్టు సైయంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆనంద్‌పరమేశ్వరం శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

ఏసీబీ కస్టడీకి పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెండైన హెచ్‌ఎండీఏ అధికారి పురుషోత్తంరెడ్డిపై ఓ బిల్డర్ చేసిన ఫిర్యాదుతో నమోదైన రెండో కేసులో విచారణ మొదలైంది. ఈ కేసులో నిందితులుగా పురుషోత్తంరెడ్డితోపాటు అతడి బావమరిది శ్రీనివాస్‌రెడ్డి కూడా ఉన్నారు. మొదటి కేసులో అరెస్టయి, జైలులో ఉన్న వీరిద్దర్నీ విచారించేందుకు వారంరోజుల కస్టడీకి అనుమతించాలని ఏసీబీ కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం, ఆరు రోజుల కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీచేసింది.

ఓపెన్‌స్కూల్ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్) 2018-19 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశ ప్రకటనను ఎన్ఐఓఎస్ కార్యదర్శి శుక్రవారం జారీచేశారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. ఈ నెల 16 నుంచి సెప్టెంబర్ 15 వరకు మొదటిదశలో, సెప్టెంబర్ 16 నుంచి మార్చి 15, 2019 వరకు రెండోదశలో ప్రవేశాలకు గడువు విధించారు.

గిరిజన సంస్కృతిపై వీడియో చిత్రీకరణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గిరిజన తెగల సంస్కృతి, సంప్రదాయాలను పదిలంగా భవిష్యత్‌తరాలకు అందించేందుకు వీడియో రూపొందించాలని గిరిజన సంక్షేమశాఖ నిర్ణయించింది. చిత్రీకరణపై ఆసక్తిఉన్నవారు ఆయాఅంశాల్లో దృశ్య చిత్రీకరణకు ఈ నెల 27 వరకు 040-23319947, 7382620487 నంబర్లలో సంప్రదించాలని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ క్రిస్టినా జెడ్ ఛోంగ్తూ సూచించారు.

హైకోర్టు ఆదేశాలతో..
కార్మికుడి వేతనం పెంపు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విద్యుత్ ప్రమాదంలో చేతిని కోల్పోయిన కార్మికుడికి హైకోర్టు ఆదేశాలతో వేతనం పెరిగింది. నాగర్‌కర్నూల్ జిల్లా రాచూర్‌కు చెందిన వెంకటేశ్వర్లు గతంలో విద్యుత్ ప్రమాదంలో చేతిని కోల్పోయాడు. దీనిపై బాధితుడు హైకోర్టును ఆశ్రయించగా, మానవతా దృక్పథంతో ఉపాధి చూపించాలని టీఎస్ఎస్పీడీసీఎల్ అధికారులకు ఆదేశాలు జారీచేసింది. కోర్టు ఆదేశాలను అమలుచేయాలనే ఉద్దేశంతో అధికారులు కేవలం రూ.5 వేల నెలసరి వేతనం ఇస్తూ ఆఫీస్ సబార్డినేట్ పోస్టు ఇచ్చారు. ఈ విషయాన్ని బాధితుడు కోర్టుకు వివరించారు. తక్కువ వేతనంతో ఎలా జీవిస్తారని విద్యుత్‌శాఖ అధికారులను కోర్టు ప్రశ్నించడంతో వేతనాన్ని రూ.12 వేలకు పెంచుతూ శుక్రవారం హైకోర్టుకు నివేదించారు.

కాంగ్రెస్ నేతల పిటిషన్‌పై
విచారణ వాయిదా

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కాంగ్రెస్ నేతలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్ దాఖలుచేసిన వ్యాజ్యంపై విచారణను హైకోర్టు ఈ నెల 19కి వాయిదావేసింది. శాసనసభసభ్యత్వం రద్దు, నల్లగొండ, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు శాసనసభలో ప్రాతినిధ్యం లేదని జారీచేసిన నోటిఫికేషన్లను సవాల్ చేస్తూ గురువారం ఉమ్మడి హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. శాసనసభా వ్యవహారాలకు ఆటంకం కలిగించారనే కారణంతో బహిష్కరణకు గురైన కోమటిరెడ్డి, సంపత్ దాఖలుచేసిన వ్యాజ్యంపై శుక్రవారం జస్టిస్ బీ శివశంకర్ రావు నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. వారి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రభుత్వం తన వాదనలను కొనసాగించేందుకు వీలుగా తదుపరి విచారణను సోమవారానికి వాయిదావేసింది.

సెన్సెక్స్	నిఫ్టీ
33,176	10,195
↘ 509	↘ 165

ముడి చమురు (బ్రెంట్) ↘ 65.82 డాలర్లు

క్యాబ్ డ్రైవర్ల నిరవధిక సమ్మె

ముంబై, మార్చి 16: ఉబర్, ఓలా సంస్థల వైఖరిని నిరసిస్తూ వాటి క్యాబ్ డ్రైవర్లు మార్చి 18వ తేదీ అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, పుణె లాంటి ముఖ్య నగరాలతో పాటు మరికొన్ని ఇతర నగరాల్లో వారు ఈ సమ్మె చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'ఓలా, ఉబర్ సంస్థలు మాకు చాలా పెద్ద హామీలిచ్చాయి. కానీ నేడు మాకు ఖర్చులు కూడా రావడం లేదు. నెలకు కనీసం రూ.1.5 లక్షల ఆదాయం వస్తుందన్న ఆశతో మేము ఒక్కో క్యాబ్‌పై రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకూ పెట్టుబడి పెట్టాం. కానీ ఇప్పుడు మేము ఆశించిన దానిలో సగం ఆదాయం కూడా రావడం లేదు. ఓలా, ఉబర్ సంస్థలు అనుసరిస్తున్న తప్పుడు యాజమాన్య పద్ధతులే ఇందుకు కారణం' అని ఈ సమ్మెను నిర్వహించబోతున్న ఎంఎన్‌వీఎస్ (మహారాష్ట్ర నవనిర్మాణ్ వాహతుక్ సేన) సంఘానికి చెందిన సంజయ్ నాయక్ శుక్రవారం పీటీఐ వార్తా సంస్థకు వివరించారు. ఓలా, ఉబర్ సంస్థలు డ్రైవర్ల ఆధీనంలోని వాహనాలకు కాకుండా తమ సొంత వాహనాలకు తొలి ప్రాధాన్యమిస్తున్నాయని, దీంతో వ్యాపార పరంగా తాము తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తున్నదని ఆయన ఆరోపించారు.

పెరిగిన కరెంటు ఖాతా లోటు

- మూడో త్రైమాసికంలో రూ.88 వేల కోట్లు
- స్థూల దేశీయోత్పత్తిలో 2 శాతానికి చేరిక

ముంబై, మార్చి 16: ప్రస్తుత ఆర్థిక సంవత్సర (2017-18) మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో కరెంటు ఖాతా లోటు (దేశం ఆర్జించిన విదేశీ మారక ద్రవ్యానికి, ఖర్చుకు మధ్య తేడా) మరింత పెరిగింది. రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో 720 కోట్ల డాలర్లు (దాదాపు రూ.47 వేల కోట్లు)గా ఉన్న కరెంటు ఖాతా లోటు మూడో త్రైమాసికంలో 1,350 కోట్ల డాలర్ల (దాదాపు రూ.88 వేల కోట్ల)కు పెరిగిందని, గత ఆర్థిక సంవత్సర (2016-17) మూడో త్రైమాసికంలో ఇది 800 కోట్ల డాలర్లు (దాదాపు రూ.52 వేల కోట్లు)గా ఉన్నదని రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) శుక్రవారం వెల్లడించింది. గత ఏడాది మూడో త్రైమాసికం చివరి నాటికి స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 1.4 శాతం (800 కోట్ల డాలర్లు)గా ఉన్న కరెంటు ఖాతాలోటు ప్రస్తుత ఆర్థిక సంవత్సర రెండో త్రైమాసికం చివరి నాటికి 1.1 శాతానికి (720 కోట్ల డాలర్లకు) తగ్గగా, మూడో త్రైమాసికం చివరి నాటికి 2 శాతానికి (1,350 కోట్ల డాలర్లకు) పెరిగిందని, ఈ త్రైమాసికంలో దేశ వాణిజ్య లోటు (ఎగుమతులకు, దిగుమతులకు మధ్య అంతరం) 4,410 కోట్ల డాలర్లకు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని రిజర్వు బ్యాంకు ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. మొత్తం మీద గత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ చివరి నాటికి జీడీపీలో 0.7 శాతంగా ఉన్న కరెంటు ఖాతా లోటు ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి తొమ్మిది నెలలు ముగిసే నాటికి రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగి 1.9 శాతానికి చేరిందని, గత ఆర్థిక సంవత్సరంలోని తొలి తొమ్మిది నెలలు ముగిసే నాటికి 8,270 కోట్ల డాలర్లుగా ఉన్న వాణిజ్య లోటు ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ చివరి నాటికి 11,890 కోట్ల డాలర్లకు పెరగడమే ఇందుకు కారణమని రిజర్వు బ్యాంకు స్పష్టం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సర మూడో త్రైమాసికంలో సేవల రంగ నికర రాబడులు 17.8 శాతానికి పెరిగాయని, సాఫ్ట్‌వేర్ సేవలతో పాట ప్రయాణ రంగ రాబడులు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని, అలాగే ప్రైవేట్ ట్రాన్స్‌ఫర్ రిసిట్స్ ఏడాది క్రితంతో పోలిస్తే 16 శాతం వృద్ధిచెంది 1,760 కోట్ల డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ తెలిపింది. ఇదిలావుంటే, గత ఆర్థిక సంవత్సర మూడో త్రైమాసికంలో 970 కోట్ల డాలర్లుగా ఉన్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఈ ఆర్థిక సంవత్సర మూడో త్రైమాసికంలో దాదాపు 55 శాతం క్షీణించి 430 కోట్ల డాలర్లకు పడిపోయాయని రిజర్వు బ్యాంకు వెల్లడించింది.



మహీంద్రా సమృద్ధి ఇండియా అగ్రి అవార్డు పొందినవారితో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధా మోహన్ సింగ్. చిత్రంలో మహీంద్రా గ్రూపు ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, ఎండీ పవన్ గోయెంకా

స్టాక్ మార్కెట్లో రాజకీయ కలవరం





ముంబై, మార్చి 16:

దేశీయ రాజకీయ ప్రకంపనలు స్టాక్ మార్కెట్లను చుట్టుముట్టాయి. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్‌తో తెగదెంపులు చేసుకుంటున్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రకటించడంతో మార్కెట్లు కలవరానికి గురయ్యాయి. వీటికితోడు అంతర్జాతీయ వాణిజ్య మార్కెట్లో ఆందోళనలు తీవ్రతరం కావడం ఈ పతనాన్ని మరింత పెంచింది. ఆరంభం నుంచి కుదేలవుతూ వస్తున్న సూచీలు..ఎన్డీఏ సర్కార్‌కు మరిన్ని పార్టీలు గుడ్‌బై పలుకడానికి సిద్ధమవుతున్నట్లు సంకేతాలందడంతో మదుపరులలో ఆందోళన తీవ్రమైంది. ఫలితంగా వాటాదారులు అమ్మకాలకు పాల్పడటంతో సూచీ నెల కనిష్ట స్థాయికి జారుకున్నది. అంతర్జాతీయ సంకేతాలకు తోడు చమురు, లోహ, ఐటీ, బ్యాంకింగ్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడితో వారంతం ట్రేడింగ్ ఉదయం నుంచి నష్టాలతో ప్రారంభమయ్యాయి. 137 పాయింట్ల నష్టంతో 33,548 వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. ఒక దశలో 550 పాయింట్లకు పైగా పతనం చెందిన సూచీ 33,120 స్థాయికి దిగజారింది. చివరకు కాస్త కోలుకున్నా భారీ నష్టాలనుంచి తప్పించుకోలేకపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 509.54 పాయింట్లు (1.51 శాతం) కోల్పోయి 33,176 వద్ద స్థిరపడింది. ఫిబ్రవరి 6 తర్వాత ఒకేరోజు ఇంతటి స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. అటు నిఫ్టీ 10,200 దిగువకు జారుకున్నది. 50 పాయింట్ల నష్టంతో ప్రారంభమైన సూచీ చివరకు 165 నష్టపోయి 10,195.15 వద్ద ముగిసింది. మొత్తంమీద ఈ వారంలో సెన్సెక్స్ 131.14 పాయింట్లు, నిఫ్టీ 31.70 పాయింట్లు పతనం చెందినట్లు అయింది. వ్యాపార రంగంలో యుద్ధమేఘాలు, రాజకీయ రంగంలో నెలకొన్న ఆందోళనలు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. రంగాల వారీగా చూస్తే మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ, పీఎస్‌యూ, ఇంధనం, బ్యాంకింగ్ రంగాలకు చెందిన షేర్లు 2.30 శాతం వరకు నష్టపోయాయి. కంపెనీల షేర్ల విషయానికి వస్తే టాటా మోటార్స్ అత్యధికంగా 3.67 శాతం నష్టపోగా, ఏషియన్ పెయింట్స్ 3.08 శాతం పతనం చెందింది. వీటితోపాటు అదానీ పోర్ట్స్, హీరో మోటోకార్ప్, ఎన్టీపీసీ, సన్‌ఫార్మా, కొటక్ బ్యాంక్, ఓఎన్జీసీ, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్ అండ్ టీ, డాక్టర్ రెడ్డీస్‌లు రెండు శాతానికి పైగా తమ మార్కెట్ వాటాను కోల్పోయాయి. అలాగే ఐటీసీ, టాటా స్టీల్, మారుతి, టీసీఎస్, రిలయన్స్, బజాజ్ ఆటో, పవర్‌గ్రిడ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్బీఐ, కోల్ ఇండియాలు నష్టపోయాయి. కానీ మహీంద్రా, విప్రో, యెస్ బ్యాంక్, హెచ్‌యూఎల్‌లు లాభపడ్డాయి.

509 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ | బ్లాక్ ఫ్రైడే | 10,200 పాయింట్ల దిగువకు నిఫ్టీ

రూ.1.86 లక్షల కోట్లు నష్టపోయిన మదుపరి

స్టాక్ మార్కెట్లు కుదేలవడంతో మదుపరులు రూ.1.86 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. రాజకీయంగా నెలకొన్న ఆందోళన నేపథ్యంలో మదుపరులు భారీగా అమ్మకాలకు పాల్పడంతో బీఎస్‌ఈలో లిస్టయిన సంస్థల సంపద రూ.1,86,415.38 కోట్లు తగ్గి రూ.1,43,17,308 కోట్లకు పడిపోయింది. బీఎస్‌ఈ మిడ్-క్యాప్ ఇండెక్స్ 1.07 శాతం తగ్గగా, స్మాల్-క్యాప్ ఇండెక్స్ కూడా ఒక శాతానికి పైగా పతనం చెందింది. బీఎస్‌ఈ సూచీల్లో 32 స్టాకులు 52 వారాల కనిష్ఠ స్థాయిని తాకాయి.

విద్యార్థినులకు అవాన్స్ రుణాలు

ముంబై, మార్చి 16: దేశంలో విద్యా రుణాలు అందించే అతిపెద్ద సంస్థయైన అవాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థినులకోసం ప్రత్యేక రుణ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పథకం కింద 25 శాతం ప్రాసెసింగ్ ఫీజు రాయితీతోపాటు ఒక్క శాతం చొప్పున వడ్డీరేటును తగ్గించి ఇవ్వనున్నది. వీటి కాలపరిమితి 12 సంవత్సరాలు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభమైన ఈ ఆఫర్ మార్చి 31న ముగియనున్నదని కంపెనీ సీఈవో అమిత్ గైండా తెలిపారు.

సీఐఐ తెలంగాణ చైర్మన్‌గా సంజయ్ సింగ్

- వైస్ చైర్మన్‌గా డీ రాజు



హైదరాబాద్, మార్చి 16: వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) తెలంగాణ చాప్టర్ చైర్మన్‌గా సంజయ్ సింగ్ ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా డీ రాజు నియమితులయ్యారు. 2018-19 సంవత్సరానికిగాను నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ప్రకటించింది. ఐటీసీ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా విధులు నిర్వహిస్తున్న సంజయ్ సింగ్..1999లో హోల్‌టైం డైరెక్టర్‌గా నియమితులయ్యారు. కిర్బీ బిల్డింగ్ సిస్టమ్ ఇండియా సీఈవో, ఎండీగా విధులు నిర్వహిస్తున్న డీ రాజుకు వ్యాపార రంగంలో 36 ఏండ్ల అనుభవం ఉన్నది.

ఎస్బీఐ కియోస్క్‌ల ప్రైవేటీకరణ ఆపాలి

హైదరాబాద్,నమస్తేతెలంగాణ: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) కియోస్క్ కేంద్రాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎస్బీఐ బిజినెస్ కరెస్పాండెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌ను కోరింది. గ్రామీణ ప్రాంతాల్లో కియోస్క్‌ల ద్వారా అన్ని రకాల బ్యాంకింగ్ సేవలందిస్తున్నామని అసోసియేషన్ నాయకులు తాడూరి రామారావు, నరేందర్‌లు తెలిపారు. తమ ఉపాధిని దెబ్బతీసే విధంగా ఎస్బీఐ..కియోస్క్ సేవలను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నదని, ఈ చర్యను ఆపాలని వారు ఆర్థిక మంత్రికి వినతిపత్రాన్ని శుక్రవారం సమర్పించారు.

ఆట

వారెవ్వా సింధు

ఒకుహరపై అద్భుత విజయం.. సెమీస్‌లోకి ప్రవేశం.. ఆల్ ఇంగ్లండ్ ఓపెన్



భారత బ్యాడ్మింటన్ మరో చారిత్రక సందర్భానికి చేరువైంది. కోట్లాది మంది అభిమానులు ఎన్నాళ్లుగానో వేచిచూస్తున్న సమయం రానేవచ్చింది. సహచరులు ఓవైపు నిష్క్రమించినా..వెన్నుచూపని ధీరత్వంతో సింధు తన జైత్రయాత్ర కొనసాగిస్తూనే ఉన్నది. ప్రియమైన ప్రత్యర్థి నజోమి ఒకుహరోతో నువ్వానేనా అన్నట్లు సాగిన సమరంలో సింధు విజయఢంకా మోగించింది. పోరాడితే పోయేదేమీ లేదు అన్న రీతిలో ఒకుహరను మట్టికరిపిస్తూ ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్‌లో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మరో రెండు అడుగులు వేస్తే సింధు కల సాకారమైనట్లే.

న్యూఢిల్లీ: భారత బ్యాడ్మింటన్ క్వీన్ పూసర్ల వెంకట సింధు గెలుపు ప్రస్థానం దిగ్విజయంగా కొనసాగుతున్నది. మ్యాచ్‌కు మ్యాచ్‌కు రాటుదేలుతూ ఎదురైన ప్రత్యర్థినల్లా ఓడిస్తూ దూసుకెళుతున్నది. శుక్రవారం గంటా 24 నిమిషాల పాటు జరిగిన ఉత్కంఠభరిత క్వార్టర్ ఫైనల్ పోరులో సింధు 20-22, 21-18, 21-18 తేడాతో నజోమి ఒకుహర(జపాన్)ను వరుస సెట్లలో చిత్తుచేసింది. దీంతో ముఖాముఖి పోరు కాస్తా 5-5తో సమమైంది. ఎంతో సుదీర్ఘ చరిత్ర కల్గిన ఆల్‌ఇంగ్లండ్ చాంపియన్‌షిప్‌లో తొలిసారి సెమీఫైనల్లోకి ప్రవేశించి సత్తాచాటింది సింధు. శనివారం జరిగే సెమీ ఫైనల్‌లో జపాన్ షట్లర్ అకానే యమగుచితో, సింధు సెమీస్‌లో తలపడుతుంది.



హోరాహోరీ పోరు

సింధు, ఒకుహర మధ్య క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కొదమ సింహాలను తలపించింది. విజయమో వీరస్వర్గమో అన్న రీతిలో ఈ ఇద్దరు పాయింట్ పాయింట్‌కు పోరాడినా తీరు ప్రేక్షకులను కట్టిపడేసింది. తొలి సెట్‌లో ఆది నుంచే సింధు, ఒకుహర తలపడటంతో 3-3తో సమమైంది. ఆ తర్వాత పుంజుకున్న సింధు 8-6తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక్కణ్నుంచి గేమ్ మార్చిన ఒకుహరు..సింధుకు దీటైన పోటీనిచ్చింది. దీంతో ఆధిక్యం చేతులు మారుకుంటు వచ్చింది. ఆఖర్లో అందివచ్చిన అవకాశాన్ని సింధు చేజార్చుకోగా, ఇదే అదనుగా వరుస పాయింట్లు దక్కించుకుని 22-20తో ఒకుహర సెట్‌ను తన ఖాతాలో వేసుకుంది.

సింధు విజృంభణ

తొలి సెట్‌ను ప్రత్యర్థికి చేజార్చుకున్న సింధు రెండో సెట్‌లో 3-1తో శుభారంభం చేసింది. అయితే తానేం తక్కువ కాదన్నట్లు జపాన్ అమ్మాయి విజృంభించి ఆధిక్యం తగ్గించుకుంటూ వచ్చింది. మరోవైపు ప్రత్యర్థికి తగ్గట్లు తన వ్యూహాన్ని అప్పటికప్పుడు మార్చుకుంటూ పదునైన స్మాష్‌లు, నెట్‌గేమ్‌తో సింధు చెలరేగడంతో బ్రేక్ సమయానికి 11-10 ఆధిక్యంలో నిలిచింది. ఈ క్రమంలో సమయం వృథా చేయడాన్ని గమనించిన చైర్ అంపైర్ సింధు మొదటి వార్నింగ్ ఇచ్చాడు. అయితే ఒకుహర అనవసర తప్పిదాలకు పాల్పడటం సింధుకు కలిసొచ్చింది. దీన్ని అనుకూలంగా మలుచుకున్న ఈ తెలుగమ్మాయి రెండో సెట్‌ను 21-18తో దక్కించుకుని గేమ్‌లో నిలిచింది.

'మూడు'లోనే అదే

నిర్ణయాత్మక మూడో సెట్‌లోనూ ఇద్దరు నువ్వానేనా అన్నట్లు కలపడ్డారు. 4-1తో ఆధిక్యంలో దూసుకొచ్చిన ఏడోసీడ్ ఒకుహర ఆ తర్వాత ఒత్తిడిలోనై తప్పిదాలకు పాల్పడింది. దీన్ని తనకు అనుకూలంగా మలుచుకున్న సింధు 10-8తో పైచేయి సాధించింది. ఇద్దరు పాయింట్లు దక్కించుకునే క్రమంలో భారీ ర్యాలీలు ఆడారు. దీంతో ఓవైపు శరీరం అలసటకు గురవుతున్నా..శక్తినంతా కూడదీసుకుంటూ గెలుపు కోసం ఆఖరిదాకా ప్రయత్నించడంతో స్కోర్లు 16-16, 17-17తో సమంగా సాగింది. ఆలస్యం చేస్తుందన్న కారణంతో అంపైర్ ఎల్లోకార్డ్ ఇచ్చాడు. దీన్ని కసిగా మలుచుకున్న సింధు వరుసగా మూడు పాయింట్లతో సెట్‌తో పాటు గేమ్‌ను కైవసం చేసుకుని సింహనాదం చేసింది.

> "గేమ్ హోరాహోరీగా సాగుతుందని ముందే తెలుసు. పాయింట్లు అంత సులువుగా దక్కుతాయని అనుకోలేదు. పక్కా వ్యూహంతోనే బరిలోకి దిగాను. ప్రతి పాయింట్ కోసం కష్టపడాల్సి వచ్చింది. మొదటి సెట్ కోల్పోయి తిరిగి పుంజుకుని వరుస సెట్లలో గెలువడం సంతోషాన్నిచ్చింది. టోర్నీలో తొలిసారి సెమీఫైనల్లో అడుగుపెట్టడం గర్వంగా ఉంది. క్వార్టర్స్‌తోనే పోరాటం పూర్తి కాలేదు. శనివారం నాటి యమగుచితో సెమీఫైనల్ మ్యాచ్‌కు వందశాతం శక్తిసామర్థ్యాలతో సిద్ధమవుతాను
>
> - పీ వీ సింధు

భళా.. బంగ్లా



కొలంబో: బంగ్లాదేశ్ లక్ష్యం 20 ఓవర్లలో 160 పరుగులు.. ఓ దశలో 110/5.. గెలువాలంటే 30 బంతుల్లో 50 పరుగులు చేయాలి.. క్రీజులో ఉన్న మహ్మదుల్లా (43నాటౌట్), షకీబ్ మూడు ఓవర్లలో 27 పరుగులు జోడించి జట్టును విజయం అంచులకు తెచ్చారు. ఇక గెలుపు సులువే అనుకుంటున్న తరుణంలో షకీబ్ భారీ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. దీంతో విజయసమీకరణం 12 బంతుల్లో 23 పరుగులుగా మారింది. లోయర్ ఆర్డర్‌లో అందరూ బౌలర్లే కావడంతో బంగ్లా గెలుపుపై సందేహాలు మొదలయ్యాయి. 19వ ఓవర్ మూడో బంతిని మహ్మదుల్లా బౌండరీగా మలిచినా.. చివరి బంతికి మెహిది హసన్ (0) ఔట్ చేసి ఆతిథ్య జట్టు పట్టు బిగించింది. ఇక బంగ్లా గెలువాలంటే 6 బంతుల్లో 12 పరుగులు కావాలి. ఉడానా బౌలింగ్‌కు వచ్చాడు. రెండో బంతికి ముస్తాఫిజుర్ (0) రనౌట్. అప్పటికి జట్టు స్కోరు 148/8. మూడో బంతిని బౌన్సర్ వేయగా మహ్మదుల్లా ఫోర్ బాదాడు. తర్వాత బంతి కూడా బౌన్సర్ వేసినా రెండు పరుగులు రాబట్టాడు. ఇక గెలుపు సమీకరణం 2 బంతులు 6 పరుగులు.. దాదాపుగా లంక విజయం ఖాయమే అనుకుంటున్న వేళ.. మహ్మదుల్లా అద్భుతం చేశాడు. ఐదో బంతిని ఫుల్ మిడిల్ లెగ్‌లో భారీ సిక్సర్‌గా మలిచాడు. నిదహాస్ టోర్నీలో భాగంగా జరిగిన సెమీస్‌లాంటి ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ మరో బంతి మిగిలి ఉండగానే 2 వికెట్ల తేడాతో లంకపై గెలిచి ఫైనల్లోకి ప్రవేశించింది. ఆరంభంలో తమీమ్ ఇక్బాల్ (42 బంతుల్లో 50; 4 ఫోర్లు, 2 సిక్సర్లు) సూపర్ అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. అంతకుముందు కుశాల్ పెరీరా (40 బంతుల్లో 61; 7 ఫోర్లు, 1 సిక్స్), తిసారా పెరీరా (37 బంతుల్లో 58; 3 ఫోర్లు, 3 సిక్సర్లు) చెలరేగడంతో శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లకు 159 పరుగులు చేసింది.



నా భార్యపై లైంగిక దాడి జరుగలేదు

సమగ్ర విచారణ జరుపాలి: షమీ

న్యూఢిల్లీ: గృహ హింస, మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న భారత పేస్ బౌలర్ మహ్మద్ షమీ తన భార్య హసీన్‌పై లైంగిక దాడి జరుగలేదని తెలిపాడు. హసీన్‌ను రేప్‌చేసేందుకు తన సోదరుడు ప్రయత్నించాడన్న ఆరోపణలపై షమీ స్పందించాడు. "హసీన్ చెబుతున్నట్టు డిసెంబర్ 7న నా సోదరుడు ఇక్కడ లేడు. ముర్దాబాద్‌లో ఉన్నాడు. డిసెంబర్ 6న భువనేశ్వర్ కుమార్ రిసెప్షన్‌కు నా భార్యతో కలిసి వెళ్లాను. మరుసటి రోజు ఉదయమే ఆమెతో కలిసి క్యాబ్‌లో ఇంటికి వెళ్లాం. ఆమెను ఇంట్లో దిగబెట్టిన తర్వాత నేను ఫాం హౌస్‌కు వెళ్లాను. నా సోదరుడు ముర్దాబాద్ వెళ్లిపోయాడు" అని వివరించాడు. ఇక ఈ కేసును త్వరగా విచారించాలని కోరాడు. తన భార్య హసీన్ జహాన్‌తో కలిసి ఉండటమనేది ఇక జరుగని పనే అన్నాడు. మొన్నటి వరకు తాను ఎంతో ప్రయత్నించానని, కానీ హసీన్ ఈ విషయాన్ని కోర్టులోనే తేల్చుకునేందుకు సిద్ధపడిందన్నాడు." బీసీసీఐ లేదా అవినీతి నిరోధక కమిటీ లేదా స్థానిక పోలీసులు లేదా ఏదైనా సంస్థకు నా విన్నపం. ఈ కేసును సీరియస్‌గా తీసుకుని విచారణ చేపట్టండి. దీనితో ఎన్నో జీవితాలు ముడిపడి ఉన్నాయి. ఇది నా కుటుంబం, నా ఇంటికి సంబంధించినది. ఆ సంబంధాలను కాపాడేందుకు నేను ఎంతో ప్రయత్నించా. ఒక్క శాతం అవకాశం ఉన్నా ప్రయత్నించా. కానీ హసీన్ ఇంటర్వ్యూ చూసిన తర్వాత నాకు నమ్మకం పోయింది. ఆమె కోర్టులోనే తేల్చుకునేందుకే సిద్ధపడిందని అర్థమయింది" అని షమీ వెల్లడించాడు. షమీ ఐపీఎల్ భవితవ్యం కూడా ప్రశ్నార్థకంగా మారింది. డేర్‌డెవిల్స్ జట్టులో ఉన్న ఇతడు ఐపీఎల్‌లో ఆడుతాడా లేదా అనేది అవినీతి నిరోధక కమిటీ (ఏసీయూ) చీఫ్ నీరజ్ కుమార్ ఇచ్చే నివేదికపై ఆధారపడి ఉంటుందని బీసీసీఐ తాత్కాలిక అధ్యక్షుడు సీకే ఖన్నా తెలిపాడు. కేసును విచారిస్తున్న ఏసీయూ చీఫ్ నీరజ్‌కుమార్ ఇందుకోసం వారం రోజుల గడువు కోరాడు.

వ్యక్తిగత విషయాల్లో తలదూర్చలేం

ఫిక్సింగ్ విషయంలో షమీ తప్పు చేయలేదని తేలితే అతని కాంట్రాక్టు తిరిగి దక్కుతుందని ఏసీయూ చీఫ్ నీరజ్ తెలిపాడు. షమీ భార్య చేసిన ఆరోపణలు తమకు తెలుసని అయితే వారి వ్యక్తిగత విషయం బీసీసీఐ పరిధిలోకి రాదని తేల్చాడు. ఐపీఎల్ చైర్మన్ రాజీవ్ శుక్లా సైతం నివేదిక వచ్చే వరకు తానేమీ చెప్పలేనన్నాడు. ఈ విషయంపై బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరబ్ గంగూలీ మాట్లాడుతూ.." సమస్య త్వరలోనే సద్దుమణుగుతుందని అనుకుంటున్నా. ఇదీ షమీ వ్యక్తిగత విషయం.దీనిపై నేనేమీ వ్యాఖ్యానించదలుచుకోలేదు" అని తెలిపాడు.



యునైటెడ్ కింగ్‌డమ్‌లో మే నెల నుంచి ఆగస్టు వరకు జరిగే 'టీఏయుకే టీ-20 క్రికెట్ లీగ్-2018 పోస్టర్‌ను హైదరాబాద్‌లో శుక్రవారం ఆవిష్కరిస్తున్న సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, హెచ్‌సీఏ కార్యదర్శి శేష్ నారాయణ, టోర్నీ నిర్వాహకులు రాకేశ్ పటేల్, సురేశ్, రత్నాకర్, అశోక్, మల్లారెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ

ఫారం-VI

ప్రాథమిక (నోటిఫికేషన్)

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రాష్ట్ర రూల్ 19 సబ్ సెక్షన్ (1) ను అనుసరించి

కలెక్టర్ ఫైల్ నం. G3/1523/2016 తేది:15-03-2018
రెవెన్యూ డివిజనల్ అధికారి ఫైల్ నం.H/510/2018 తేది:13-03-2018
గజిట్ నం.186/2018 తేది:14-03-2018

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం దిగువ నిర్దిష్ట పరిచిన సిద్దిపేట జిల్లాలోని, సిద్దిపేట (అర్బన్) మండలములోని నర్సాపూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.50.34 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా మనోహరాబాద్-కొత్తపల్లి B.G. రైల్వే లైన్ నిర్మాణం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

సెక్షన్ 6(2) క్రింద (చట్టం30/2013) లో పేర్కొనిన ప్రకారం రైల్వేలైన్ కు సామాజిక ప్రభావం అధ్యయనం అవసరం లేదు.

కావున సిద్దిపేట జిల్లా, సిద్దిపేట (అర్బన్) మండలములోని నర్సాపూర్ గ్రామము విస్తీర్ణం ఎ.50.34 గుంటలు గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారికి భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

షెడ్యూల్

గ్రామము: నర్సాపూర్ మండలము: సిద్దిపేట (అర్బన్) జిల్లా: సిద్దిపేట

క్రమ సంఖ్య	సర్వే నం	భూమి స్వభావం	భూమి రకం	భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం	భూమి పట్టాదారు/అనుభవదారు/ఆక్రమిదారు పేరు మరియు చిరునామా	సరిహద్దులు తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	నిర్మాణాలు/వృక్షములు మరియు ఇతరములు (సంఖ్య మరియు రకంతో సహా)
1	139/అ1	పట్టా	మెట్ట		బండారి సత్యం తండ్రి / భర్త (వీరయ్య)	VB	140	138	143	బోర్లు, బావులు, [illegible]
2	139/అ2	పట్టా	మెట్ట		బండారి నర్సింలు తండ్రి / భర్త (వీరయ్య)	VB	140	138	143	-do-
3	139/అ3	పట్టా	మెట్ట		బండారి పర్శరాములు తండ్రి వీరయ్య	VB	140	138	143	-do-
4	139/ఆ	పట్టా	మెట్ట		బండారు రేవంత్ తండ్రి / భర్త (నర్సయ్య)	VB	140	138	143	-do-
5	139/ఇ	పట్టా	మెట్ట		బండారు సాయిలు తండ్రి / భర్త (గట్టయ్య)	VB	140	138	143	-do-
6	139/ఈ	పట్టా	మెట్ట		బండారు మల్లయ్య తండ్రి / భర్త (గట్టయ్య)	VB	140	138	143	-do-
[illegible]										
185	241/4	పట్టా	మెట్ట		జంగోని లక్ష్మయ్య తండ్రి /భర్త (సాయిలు)	225	240	225	242	-do-
186	241/అ	పట్టా	మెట్ట		ఎర్రబోలు రామవ్వ /(బాల్ రెడ్డి)	225	240	239	242	-do-
187	241ఆ1 241ఇ1 241ఉ1	పట్టా	మెట్ట		[illegible]	225	240	239	242	-do-
				0.29						
188	242/అ	పట్టా	మెట్ట		[illegible]	243	284	241	247	బోర్లు, బావులు, [illegible]
[illegible]										
239	284/ఇ1	పట్టా	మెట్ట		జంగోని లక్ష్మవ్వ తండ్రి /భర్త (సాయిలు)	247	234	240	283	-do-
240	284/ఇ2	పట్టా	మెట్ట		జంగోని రాజయ్య తండ్రి /భర్త (జంగోని)	247	234	240	283	-do-
241	284/ఈ	పట్టా	మెట్ట		[illegible]	247	234	240	283	-do-
242	284/ఈ1	పట్టా	మెట్ట		జంగోని శివ ప్రసాద్ తండ్రి /భర్త ([illegible])	247	234	240	283	-do-
243	284/ఉ1	పట్టా	మెట్ట		జంగోని సాయిలు తండ్రి /భర్త ([illegible])	247	234	240	283	-do-
				1.11						
మొత్తం విస్తీర్ణం				50.34						

ఇట్టి ప్రకటన భూ సేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013. సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు సరైన భూ నష్ట పరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

[illegible]

సెక్షన్ 11(4) ప్రకారం [illegible]

సెక్షన్ (15) ప్రకారం [illegible] (60) దినములలో [illegible]

సం/-	సం/-	సం/-	సం/-
తహసీల్దార్ సిద్దిపేట (అర్బన్) మండలము	రెవెన్యూ డివిజనల్ అధికారి, సిద్దిపేట	జాయింట్ కలెక్టర్ సిద్దిపేట జిల్లా	జిల్లా కలెక్టర్ సిద్దిపేట జిల్లా



ఈ నగరానికి ఏమైంది..?

శుక్రవారం నగరంలోని తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఉస్మాన్‌గంజ్, అబిడ్స్ చౌరస్తాతోపాటు పలు ప్రాంతాల్లో రోడ్డుపై వెళ్తున్న ద్విచక్రవాహనదారులు అకస్మాత్తుగా అదుపుతప్పి జారి పడిపోయారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్‌పై ఒకరి తర్వాత ఒకరు వరుసగా జారిపడి పలువురు గాయపడ్డారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది వెంటనే రోడ్డుపై మట్టిపోశారు. ఇక్కడ ఆయిల్ లీక్ అయ్యి రోడ్డుపై పడ్డట్టు భావిస్తుండగా, మిగతా ప్రాంతాల్లో ఆమ్లవర్షాలు పడినట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే అధికారులు ధ్రువీకరించలేదు. తెలుగుతల్లి ఫ్లైఓవర్‌పై వాహనదారులు అదుపుతప్పి పడిపోయిన దృశ్యమిది.

- అబిడ్స్, నమస్తే తెలంగాణ

బడ్జెట్ కేటాయింపులపై హర్షం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: బడ్జెట్లో రజకుల అభివృద్ధికి పెద్దమొత్తంలో నిధులు కేటాయించడంపై తెలంగాణ రజక సంఘాల రాష్ట్ర సమన్వయ కమిటీ ప్రతినిధులు శుక్రవారం ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ కన్వీనర్ కే సత్యనారాయణ, శ్రీనివాస్, ఎంఎన్ రావు, శంకర్, రామస్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు సర్కారు అండ

నాయీబ్రాహ్మణులకు రూ.250 కోట్లు కేటాయించడంపై నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాసమల్ల బాల్‌కిషన్ శుక్రవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

పరిశ్రమల రాయితీలు వ్యాట్‌లో సర్దుబాటు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను ఈ ఆర్థిక సంవత్సరం వ్యాట్‌లో సర్దుబాటు చేయాలని వాణిజ్యపన్నులశాఖ అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.240 కోట్లను వ్యాట్‌లో సర్దుబాటు చేయాలని రాష్ట్ర పారిశ్రామిక వేత్తల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. వాణిజ్యపన్నులశాఖ ముఖ్యకార్యదర్శి సోమేశ్‌కుమార్ శుక్రవారం సచివాలయంలో పారిశ్రామికవేత్తలతో సమావేశమై సర్దుబాటుకు అంగీకరించారు. ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్‌కు తెలంగాణ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ కృతజ్ఞతలు తెలిపింది.



ఇటీవలే సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వీసీ సజ్జనార్ శుక్రవారం గవర్నర్ నరసింహన్, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి కేటీఆర్‌ను ఆయన కార్యాలయంలో కలిసిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యమిది.

నేడు బల్దియా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు

ముందంజలో టీఆర్‌ఎస్‌కేవీ అనుబంధ జీహెచ్‌ఎంఈయూ

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: జీహెచ్‌ఎంసీ కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రధాన కార్యాలయంతోపాటు సర్కిల్, జోనల్ కార్యాలయాల్లోని 25 కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ పూర్తికాగానే బ్యాలెట్ బాక్సులను ప్రధాన కార్యాలయానికి తరలించి ఆరు గంటలకు ఓట్ల లెక్కింపు చేపడుతారు. రాత్రి తొమ్మిది గంటల్లోగా ఫలితం వెల్లడయ్యే అవకాశం ఉన్నది. జీహెచ్‌ఎంసీలోని పారిశుధ్య కార్మికులు, నాలుగో తరగతి ఉద్యోగులు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు కలిపి 5,570 మందికి ఓటుహక్కు ఉన్నది. ఎన్నికల్లో తొమ్మిది సంఘాలకు పోటీచేసే అర్హత ఉన్నా జీహెచ్‌ఎంఈయూ, బీఎంఎస్, ఐఎన్‌టీయూసీ, ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ బరిలో నిలిచాయి. టీఆర్‌ఎస్‌కు అనుబంధంగా ఉన్న మూడు సంఘాలతోపాటు హెచ్‌ఎంఎస్, ఇతర సంఘాల్లోని చీలికవర్గాలు గోపాల్ నేతృత్వంలోని టీఆర్‌ఎస్‌కేవీకి మద్దతు ప్రకటించాయి. దీంతో జీహెచ్‌ఎంఈయూ, బీఎంఎస్ మధ్యే ప్రధాన పోటీ నెలకొన్నది. హోరాహోరీగా జరిగిన ప్రచారంలో జీహెచ్‌ఎంఈయూ మొదటినుంచీ ముందంజలో ఉన్నది. డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ, హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తదితరులు జీహెచ్‌ఎంఈయూకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గురువారం ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌కు వివిధ జోన్ల నుంచి కార్మికులు ర్యాలీలుగా తరలివచ్చారు. ప్రభుత్వం అర్హులైన ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పించడం, వేతనాలు పెంచడం, హెల్త్‌కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం, ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తుండడం జీహెచ్‌ఎంఈయూకి కలిసొస్తుందని చెప్తున్నారు.

కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వలేదని.. తహశీల్దార్ కార్యాలయంపై దాడి

- బీజేపీ నాయకుడి నేతృత్వంలో దాడికి దిగిన మాంగార్ బస్తీవాసులు
- ముగ్గురు మహిళా ఉద్యోగులుసహా ఆరుగురు సిబ్బందికి గాయాలు

మెహిదీపట్నం: కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదన్న కోపంతో 30 మంది బస్తీవాసులు కలిసి తహశీల్దార్ కార్యాలయంపై దాడి చేసి సిబ్బందిని కొట్టిన ఘటన ఆసిఫ్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో జరిగింది. మల్లేపల్లి డివిజన్‌లోని అఫ్జల్‌సాగర్ మాంగార్‌బస్తీకి చెందిన బీజేపీ నాయకుడు నరేన్ నేతృత్వంలో దాడి జరిగినట్టు ఆసిఫ్‌నగర్ తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి హుమాయూన్‌నగర్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. మాంగార్‌బస్తీకి చెందిన లఖన్ అనే వ్యక్తి ఎస్సీ ధ్రువీకరణ పత్రం కోసం శుక్రవారం కార్యాలయానికి వచ్చాడు. సాంకేతిక కారణాల వల్ల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం కుదరదని అధికారులు చెప్పారు. ఈ విషయాన్ని లఖన్ తమ బస్తీకి చెందిన బీజేపీ నాయకుడు నరేన్‌కు వివరించాడు. దీంతో నరేన్, అతడి అనుచరులు ఆసిఫ్‌నగర్ తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి సిబ్బందిపై దాడికి తెగబడ్డారు. కనబడ్డవారినందరినీ విచక్షణారహితంగా చితకబాదారు. మహిళా ఉద్యోగులపైనా దాడి చేశారు. దీంతో సీనియర్ అసిస్టెంట్ నాగార్జున్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అనిరుధ్, స్పెషల్ ఆర్‌ఐ శ్రీకాంత్, వీఆర్‌ఏ పూర్ణ, వీఆర్వో రేఖ, డేటా ఎంట్రీ ఆపరేటర్ శైలజకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న హుమాయూన్‌నగర్ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి వచ్చి గాయపడినవారిని చికిత్స కోసం దవాఖానకు తరలించారు. హైదరాబాద్ ఆర్డీవో చంద్రకళ, ఆసిఫ్‌నగర్ తహశీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు హుమాయూన్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఎన్‌ఎల్‌ఎన్ రాజు తెలిపారు.

సుడోకు

డైలీ సుడోకు 152 సమాధానం

4	3	6	1	7	8	2	5	9
5	7	8	2	9	6	1	4	3
9	2	1	3	4	5	6	7	8
6	9	3	4	8	1	7	2	5
7	1	2	5	6	9	3	8	4
8	4	5	7	2	3	9	1	6
1	8	9	6	5	7	4	3	2
2	6	7	8	3	4	5	9	1
3	5	4	9	1	2	8	6	7

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

డైలీ సుడోకు -153

4	8	7		5			6	
9			4					3
2		6		8	9	5		
		4		1	5	6		
1					4		5	
	7	8	2					
					8		7	
7	5						3	
	2			3	7	4	1	

జిందగీ పేజీ పై మీ అభిప్రాయాలు, సలహాలు తెలియజేయండి.
zindagi@ntdaily.news
www.ntzindagi.com
/nt.zindagi

హైదరాబాద్
శనివారం 17 మార్చి 2018
WWW. NTNEWS.COM



మానవ సృష్టికి జీవం పోసేది రుతుక్రమం. తల్లి గర్భ గుడిలో మనిషి చిరునామా పురుడుపోసుకోవాలంటే ప్రతినెలా ఈ చర్య జరిగితీరాల్సిందే! ఆ చర్యే లేకపోతే మన జీవం లేదు. అలాంటి పవిత్రమైన ఆ నాలుగు రోజుల గురించి మాట్లాడాలంటే మన దేశంలో తప్పుతో కూడిన సిగ్గు వెంటనే వచ్చేస్తుంది. ఒకరకంగా అవి నిషిద్ధమైన రోజులు. అయితే మొన్నటి వరకు రహస్యంగా మారిన ఈ తంతు గురించి.. మహిళా లోకం ఒక్కసారిగా గొంతెత్తింది. ఒక్కసారిగా నిశబ్దాన్ని ఛేదించి రుతుక్రమం, శానిటరీ ప్యాడ్ల గురించి మాట్లాడింది. ఇప్పుడు మరోసారి మాట్లాడాల్సిన తరుణం వచ్చింది. అవే 'మెనుస్ట్రియల్ కప్స్'. వీటి గురించి కచ్చితంగా మాట్లాడాలి అంటున్నది అంజు అరోరా! ఈ కప్‌ల వల్ల ఆరోగ్య లాభాలు, ఉపయోగాలు మాట్లాడితేనే నలుగురికీ తెలుస్తాయని అంటున్నది.!

కప్పుల గురించి మాట్లాడదామా!



మెనుస్ట్రియల్ కప్ అంటే.. రుతుక్రమంలో మహిళలు శానిటరీ ప్యాడ్, బట్టకు బదులు వాడే కప్పు. రుతుక్రమ కప్ అనేది చిన్నగా, సౌకర్యవంతంగా, గంట ఆకారంలో ఉంటుంది. ఇది సిలికాన్ లేదా లాటెక్స్ రబ్బరుతో తయారవుతుంది. దీనివల్ల ఎన్నో లాభాలు ఉండడంతో ఇప్పుడు చదువుకున్న కొంతమంది స్త్రీలు మాత్రమే ఈ కప్పుల గురించి మాట్లాడుతున్నారు. వాటి ఉపయోగాలు తెలిసి అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని తపన పడుతున్నారు. వారిలో ఒకరు అంజు అరోరా.

కార్పొరేట్ ఉద్యోగం వదిలి..

అంజు అరోరా.. మన హైదరాబాద్‌కు చెందిన మహిళ. గతంలో ఓ పెద్ద కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగి. 2012 నుంచి రుతుక్రమంపై మాట్లాడుతూనే ఉన్నది. తనకు తెలిసిన కొత్త విషయాలను నలుగురు మహిళలకు చెబుతూ.. వారిని చైతన్యవంతుల్ని చేస్తూనే ఉన్నది. గతంతో రుతుక్రమ సమయంలో మహిళలు బట్టలు వాడేవారు. వాటివల్ల కొన్ని అనారోగ్య సమస్యలు, సుఖవ్యాధులు వచ్చేవి. కాలక్రమేణా శానిటరీ ప్యాడ్ల వాడకం మొదలైంది. దీనిని ఆసరాగా చేసుకొని పలు కార్పొరేట్ కంపెనీలు కెమికల్స్‌తో కూడిన ప్యాడ్లను విరివిగా వినియోగంలోకి తెచ్చాయి. అవి సౌకర్యవంతంగా ఉన్నా.. వాటి కెమికల్స్ వల్ల మహిళలు బయటకు చెప్పుకోలేని సమస్యలను ఎదుర్కొంటున్నారు. పైగా ప్రతినెలా ఒక మహిళా రూ. 30 రూపాయలు ఖర్చు చేయాల్సివచ్చేది. ఈ సమస్యలకు పరిష్కారం దిశగా ఆలోచించింది అంజు అరోరా. తెలిసినవారి ద్వారా రుతుక్రమ కప్పును వాడి చూసింది. అప్పుడు తాను పొందిన అనుభూతిని, దాని వల్ల తాను పొందిన లాభాలను, మళ్లీ దానిని ఉపయోగించే పద్ధతిని ఎంతోమందికి చెప్పింది. అలా రుతుక్రమ కప్పులను వాడాలని అప్పటి నుంచి ప్రచారం చేస్తూనే ఉన్నది.



నలుగురు కలిసి మాట్లాడితేనే..!

ఈ విషయం గురించి నలుగురు మహిళలు కలిసి మాట్లాడితేనే ఆరోగ్యవంతమైన మహిళలను చూడొచ్చని అంటున్నది అంజు అరోరా. అంతేకాకుండా కప్పుల గురించి తెలిసిన వారికి చెప్పాలని అంటున్నది. దీనిని ఓ చాలెంజ్‌గా తీసుకొని ప్రచారం చేయాలని కోరుతున్నది. 'చాలామంది మహిళలు ఇలాంటి విషయాలను నలుగురితో పంచుకోవడానికి ఇష్టపడరు. నేను రెండేళ్లుగా ఈ కప్పులను వాడుతున్నాను. వాటి వల్ల నేను ఎన్నో లాభాలు పొందాను. చిరాకు, అసహ్యం, దిగులు నుంచి బయటపడ్డాను. అందుకే స్వీయ అనుభవాన్ని చెబుతూ.. మహిళలను చైతన్య పరుస్తున్నాను' అని చెబుతున్నది అంజు.

కప్పుల వల్ల ఉపయోగాలెన్నో!!

రుతుక్రమ స్రావాన్ని బట్ట లేదా ప్యాడ్ పీల్చుకుంటుంది. ఇలా మధ్యాహ్నం, సాయంత్రానికి ఒకసారి ప్యాడ్ మార్చాలి. అయితే రుతుక్రమ కప్పు వల్ల ఉపయోగం ఏంటంటే.. పీరియడ్స్ సమయంలో ప్యాడ్/బట్టకు బదులుగా మెత్తగా ఉండే కప్పును జనాంగంలోకి అమర్చాలి. ఇది మెత్తగా ఉండడం వల్ల లోపలి శరీరానికి త్వరగా అతుక్కుపోతుంది. తద్వారా రుతుస్రావం ఆ కప్పులోనే నిలిచిపోతుంది. ఆ కప్పును దాటి బయటకు వచ్చే అవకాశమే లేదు. ఇంకా ఏమైనా అనుమానం, భయం ఉంటే శానిటరీ ప్యాడ్‌కు బదులుగా మళ్లీమళ్లీ ఉపయోగించుకునే వీలు కలిగిన క్లాత్ ప్యాడ్‌నూ ధరించవచ్చు. ఇలా ఆ రోజులూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఆ కప్పును తీసి శుభ్రం చేసుకొని మళ్లీ వాడుకోవచ్చు. ఇలా ప్రతి నెలా ఇదే పద్ధతిని పాటించవచ్చు. ఈ కప్పుల వాడకం వల్ల సౌకర్యవంతంగా, ఆరోగ్యంగా ఉండొచ్చు. ప్రతినెలా డబ్బునూ ఆదా చేసుకోవచ్చు.

దీర్ఘకాలిక, పర్యావరణ ప్రయోజనాలు..

రుతుక్రమ కప్పు, నాప్కిన్/బట్ట కంటే 2 నుంచి 3 సార్లు ఎక్కువగా పనిచేస్తుంది (సుమారు 12 గంటల వరకూ). సౌకర్యాలు లేనిచోట రాత్రాంతా ఉపయోగించుకోవడానికి ఇది చాలా సహాయంగా ఉంటుంది. దీనిని ధరించి పరిగెత్తడం, యోగా, ఈదడం, సాధారణ, కష్టతరమైన పనులూ చేయవచ్చు. లోపల ఇది చాలా అనుకూలంగా ఉంటుంది కాబట్టి క్రీడాకారిణులైతే నిర్భయంగా వారికి నచ్చిన ఆటలు ఆడుకోవచ్చు. ప్రయాణం చేసేటప్పుడు కప్పులు చాలా అనువుగా ఉంటాయి. ఒక బట్ట పీల్చగల ద్రవం కంటే ఐదురెట్ల మొత్తాన్ని రుతుక్రమ కప్పు సేకరిస్తుంది. అధిక స్రావం ఉండే మహిళలకు ఇది చక్కని పరిష్కారం. రుతుక్రమ కప్పులు గాలిని రక్తంతో కలువకుండా అడ్డుకుంటుంది కాబట్టి దుర్వాసన వచ్చే అవకాశమే లేదు. రుతుక్రమ కప్పులు రక్తాన్ని పీల్చుకోవు కాబట్టి.. జనాంగం పొడిబారకుండా ఉంటుంది. వీటిని ధరించడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు దరి చేరవు. ఒక్కో కప్పును 2-3 యేండ్లు జాగ్రత్తగా ఉపయోగించుకోవచ్చు. ఒక మహిళ ఉత్తమ బ్రాండ్ల రుతుక్రమ కప్పులు తన జీవితకాలంలో 15 వాడుతుంది. ప్యాడ్లను ఒక మహిళ తన జీవిత కాలంలో సుమారు పదివేలకు పైగా వాడుతుంది. ఆ విధంగా పర్యావరణ చెత్తను కూడా కప్పులు అరికడుతాయి.

కప్పులపై విస్తృత ప్రచారం..

ఇన్ని ఉపయోగాలున్నాయి కాబట్టే అంజు అరోరా గురువు శిల్పిసింగ్‌తో కలిసి విస్తృత ప్రచారం చేపడుతున్నది. వీరి ఆధ్వర్యంలో నారీ ఫౌండేషన్‌ను స్థాపించి మహిళలకు అవగాహన కల్పిస్తున్నది. వాటిని ఎలా వాడాలి? వాడేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వాటి ఉపయోగాలను చెబుతున్నది. ఇందుకు ప్రత్యేకంగా వర్క్‌షాపులు నిర్వహిస్తున్నది అంజు అరోరా. నారీ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు అరవైకి పైగా వర్క్‌షాపులు నిర్వహించింది. దాదాపు 9 వేలకు పైగా విద్యార్థినులు, మహిళలకు అవగాహన కల్పించింది. అంతేకాకుండా ఎక్కడైనా మహిళల సమూహం ఉన్న దగ్గర కూడా ఈ కప్పుల ఉపయోగాలను వివరిస్తున్నది. హైదరాబాద్‌లోని పలు సొసైటీలు, కార్పొరేట్ సంస్థలు, పాఠశాలలు, కాలేజీలు, హెల్త్ కమ్యూనిటీలు, అంగన్‌వాడీల్లో కప్పుల గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నది.



రవికుమార్ తోటపల్లి




ఆరుపతకాల అమ్మాయి!

పలు కార్యక్రమాల్లో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచాలని, వారిలోని టాలెంట్ బయటకు తీయాలన్న ఉద్దేశంతో నిర్వహించిన ఈ ఆటల పోటీలు సత్ఫలితాలనిచ్చాయి. అక్కడ నిర్వహించిన 16 రకాల పోటీల్లో అనీ జైన్ అనే అమ్మాయి ఏకంగా ఆరు పతకాలు సాధించి అందరి దృష్టినీ ఆకర్షించింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కి చెందిన అనీ జైన్ స్విమ్మింగ్ విభాగంలో వందమీటర్ల ఫ్రీ స్టైల్, యాభై మీటర్ల బ్రీస్ట్‌స్ట్రోక్, వందమీటర్ల మెడ్లీ రీలే, యాభై మీటర్ల ఫ్రీ స్టైల్ ఈవెంట్లలో తన ప్రతిభను ప్రదర్శించి నాలుగు బంగారు పతకాలు, ఒక వెండి పతకం, ఒక కాంస్య పతకం సాధించింది. ఈ పోటీల్లో ఆరు పతకాలు గెలుచుకున్న ఏకైక అథ్లెట్‌గా అనీ జైన్ రికార్డు సృష్టించింది. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినీ, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి నిర్వహిస్తున్నది ప్రభుత్వం. ఈ పోటీల్లో సెలెక్ట్ అయిన అథ్లెట్లకు ఎనిమిది సంవత్సరాలు ఏడాదికి ఐదు లక్షల చొప్పున వారి వారి ఆటల్లో స్పాన్సర్‌షిప్ ఇస్తారు. ఈ పోటీల్లో అలాంటి బంపర్ ఆఫర్ గెలుచుకున్న అనీ జైన్ ఎనిమిది సంవత్సరాల వయసు నుంచే స్విమ్మింగ్ ప్రాక్టీస్ చేస్తున్నది. 'ఖేలో ఇండియా పోటీల్లో పాల్గొనే అవకాశం రావడం నా అదృష్టం. ఇక్కడ నా ప్రతిభను నిరూపించుకున్నాను. ఏదో ఒకరోజు దేశం తరపున ప్రాతినిధ్యం వహించి దేశానికి, తల్లిదండ్రులకు పేరు తెస్తా' అంటున్నది అనీ జైన్.

అది 31 జనవరి 2018.. ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఖేలో ఇండియా స్కూల్ గేమ్స్ ప్రోగ్రామ్ ప్రారంభించారు. ఆ కార్యక్రమంలో కేంద్ర క్రీడాశాఖ మంత్రి కూడా ఉన్నారు. 16 రకాల ఆటలు.. అండర్ - 17 లెవల్లో ఎంతోమంది బాలబాలికలు ఆ పోటీల్లో పాల్గొంటున్నారు. కానీ అందరి దృష్టినీ ఆకర్షించింది ఒక అమ్మాయి.

పాట తోడుగా ఉంటే..



రైళ్లోగానీ.. బస్సులోగానీ ఎవరి తోడు లేకుండా ఒంటరిగా వెళ్లాల్సి వస్తున్నదా? ఎవరితోనైనా మాట్లాడుదామనుకుంటే అపరిచితులతో మాట్లాడలేం. మరి ఎలా? బోర్ కొట్టేస్తుంటుంది కదా. అందుకే ఏదైనా పాట పాడితే ఒంటరిగా ఉన్నాననే ఫీలింగ్ రాదు.

ఫొటోలో కనిపిస్తున్న అమ్మాయి పేరు స్టీవీ. ఎవరైనా తోడుగా ఉంటేనే బయటకు వెళ్తుంది. వీలుకాకపోయినా ఆమెకోసమైనా వీలు చేసుకొని వెళ్తుంటారట కుటుంబ సభ్యులు. కొన్నిసార్లు స్నేహితులు వెళ్తుంటారట. అయితే ఇటీవల తప్పనిసరి పరిస్థితుల్లో ఓ సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి వచ్చిందట. కానీ ఎవరూ తోడుగా లేరు. ఓ ఇరవై ముప్పై కిలోమీటర్లు ప్రయాణించగానే ఏదో గుబులు మొదలైందట. ఒక్కసారిగా ఏడ్చేస్తుండడంతో అందరూ ఆమెను వింతగా చూశారు. అదింకా బాధించింది స్టీవీని. ధైర్యం తెచ్చుకున్నది. ఎవరేమనుకున్నా సరే అని గట్టిగా తనకు నచ్చిన పాటలు పాడడం ప్రారంభించింది. ఎంత గట్టిగా అంటే పక్క బోగీవాళ్లు కూడా ఏం జరిగిందో అని వచ్చారట. అలా పాడుతూనే గమ్యం చేరుకున్నది. తానే కాదు ఎవరైనా ఏదైనా సమస్యలో ఉన్నప్పుడు లేదా ఒంటరిగా ప్రయాణించాల్సి వచ్చినపుడు గానీ ఇష్టమైన పాటలు గట్టిగా పాడితే మనసు తేలికై బోర్ కొట్టదని ఆమె చెప్పింది. ఈ విషయాన్ని మానసిక నిపుణులు చెప్పినట్లు స్టీవీ పేర్కొన్నది.



అడుగండి చెబుతా

భుజం కీలు కూడా అరుగుతుందా?

నా వయసు 65 యేండ్లు. నా కుడిభుజంలో ఏడాది నుంచి నాకు నొప్పి వస్తుంది. రాత్రి సమయంలో నొప్పి వల్ల నిద్ర నుంచి మెలకువ వచ్చేస్తున్నది. భుజం కదిలించడానికి కూడా ఇబ్బందిగా ఉంటున్నది. డాక్టర్‌కు చూపిస్తే ఎక్స్‌రే చూసి భుజం కీలు అరిగింది, షోల్డర్ ఆర్థరైటిస్ అన్నారు. ఇలా భుజం కూడా అరుగుతుందా? నా సమస్యకు పరిష్కారం ఏమిటి?

రంగనాథం, మెట్‌పల్లి



డాక్టర్ బి. చంద్రశేఖర్
షోల్డర్ అండ్ స్పోర్ట్స్ మెడిసిన్ స్పెషలిస్ట్
సన్‌షైన్ హాస్పిటల్స్
సికింద్రాబాద్

కేవలం మోకాలు కీలు మాత్రమే అరుగుతుందని చాలా మంది అపోహ పడుతారు. శరీరంలో ఉండే ఏ కీలైనా అరుగవచ్చు. భుజం కీలు కూడా కొంతమందిలో అరుగుతుంది. దీనిని షోల్డర్ ఆర్థరైటిస్ అంటారు. దీనిని వృద్ధాప్య సమస్యలో ఒకటిగా చెప్పుకోవచ్చు. కొంత మందిలో భుజానికి తగిలిన పాత గాయం వల్ల కూడా ఈ సమస్య రావచ్చు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ కూడా కారణం కావచ్చు. సమస్య ప్రారంభంలో మందులు ఫిజియోథెరపీతో కొంత ఉపశమనం దొరుకుతుంది. కానీ కీలు ఎక్కువగా అరిగిన వారికి రీప్లేస్‌మెంట్ ఒకటే మార్గం. మోకాలుకు చేసే కీలు మార్పిడి వంటిదే. ఇది ఆధునిక చికిత్స. ఆపరేషన్ జరిగిన కొన్ని వారాల్లోనే నొప్పి పూర్తిగా తగ్గిపోయి భుజం కదలికలు మెరుగయ్యి రోజువారీ పనులు చేసుకోగలుగుతారు.

32యేండ్లుగా షూట్ చేస్తుంది!

మొదటిసారి జయశ్రీ దూరదర్శన్‌లో ట్రైనీగా ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు నిన్ను చూస్తుంటే.. చాలా బక్కగా ఉన్నావ్.. కెమెరా, ట్రైపాడ్ మోయగలవా? అన్నారు. కానీ ఆ తర్వాత ఢిల్లీలో జరిగే ప్రతీ రిపబ్లిక్ డే పరేడ్‌కి సంబంధించిన అద్భుత ఘట్టాలను ఆమె మాత్రమే షూట్ చేసే స్థాయికి ఎదిగింది. ఎలక్ట్రానిక్స్ డిప్లొమా, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ చేసిన 55ఏండ్ల జయశ్రీ తన 23వ ఏట దూదర్శన్‌లో కెమెరావుమెన్‌గా కెరీర్ మొదలుపెట్టింది. ఇప్పటి వరకు ఎట్టి పరిస్థితుల్లో కూడా కెమెరా వదల్లేదు. 32ఏండ్లుగా భుజాన కెమెరా మోస్తూ ఎక్కడెక్కడికో వెళ్తూ ఎన్నో షూట్లు చేస్తున్నది. కొన్నిసార్లు వారాలకు వారాలకు ఇంటికి, పిల్లలకు దూరంగా ఉండాల్సి వస్తుంది. ఆమె తండ్రి జవానుగా పనిచేసి రిటైరయ్యారు. 'ఒక సైనికుడి కూతురుగా ఇంటికి దూరంగా ఉంటూ విధి నిర్వహణలో పాల్గొనడం నాకు కొత్తేం కాదు. చిన్నప్పటి నుంచి నాన్నను చూసి నేర్చుకున్నా. ఎప్పుడైనా ఏదైనా ముఖ్యమైన ప్రోగ్రామ్ నేను షూట్ చేయలేకపోతే నా కంటే ఎక్కువ నా పిల్లలు, మా వారే ఎక్కువగా ఫీలవుతారు. నా ఎదుగుదలకు కారణం నా కుటుంబం నన్ను అర్థం చేసుకోవడం, నా వృత్తిని గౌరవించడం మాత్రమే' అంటున్నది జయశ్రీ. అటల్ బిహారీ వాజపేయి భారత ప్రధానిగా ఉన్నప్పటి నుంచి ఇప్పటి ప్రధాని నరేంద్ర మోడీ వరకు అందరూ పాల్గొన్న ప్రధాన కార్యక్రమాలు, గణతంత్ర దినోత్సవ పెరేడ్‌లను జయశ్రీ కవర్ చేసింది. 2004లో సునామీ వచ్చినప్పుడు కూడా భయపడకుండా కెమెరాలో ఆ విజువల్స్ బంధించిన ధైర్యశాలి జయశ్రీ.

చూస్తే చాలా సన్నగా ఉన్నావ్.. నువ్వు కనీసం కెమెరా మోయగలవా? అన్నారు. నిన్ను చూస్తుంటే నాకు సిగ్గేస్తుంది.. నువ్వు కెమెరాతో పనిచేయడం ఏంటి? అన్నారు. ఇప్పుడామె ఒక అద్భుతం. ఆమె చేతులు ఎన్నో చరిత్రాత్మక ఘట్టాలను షూట్ చేసింది.






సన్‌స్క్రీన్ లోషన్లు వాడుతున్నారా?

ఎండాకాలం వచ్చేసింది. ఎండలో తప్పనిసరి బయటకు వెళ్లాల్సి వస్తే చర్మం కందిపోకుండా సన్‌స్క్రీన్ లోషన్లు రాసుకోవడం మామూలే. కానీ.. వాటి వల్ల ఏం జరుగుతుందో తెలుసా?

సన్‌స్క్రీన్ లోషన్లు రాసి చర్మాన్ని కాపాడుకోవాలనుకోవడం తప్పేం కాదు. కానీ ఏది పడితే అది చర్మానికి రాసుకుంటే తిప్పలు తప్పవంటున్నారు పరిశోధకులు. సన్‌స్క్రీన్ లోషన్ల వల్ల చర్మానికి మేలు కంటే కీడే ఎక్కువ అంటున్నారు వారు. తాజాగా చేసిన పరిశోధనలో సన్‌స్క్రీన్ లోషన్లు రాసుకోవడం వల్ల చర్మానికి డి విటమిన్ సరిగ్గా అందడం లేదట. ఈ కారణంగా శరీర ఆరోగ్యానికి, ఎముకల పటుత్వానికి ముప్పు జరుగుతుందట. ఎక్కువ సేపు ఆఫీసులో, ఏసీ గదుల్లో, ఇంటి లోపలి వైపు గడుపుతూ ఉదయం, సాయంత్రం ఎండకు దూరంగా ఉంటున్నారు. ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే చర్మానికి లోషన్లు రాసుకొని వెళ్లడం వల్ల సూర్యుడి నుంచి శరీరానికి అందే డి విటమిన్ అందడం లేదని ఈ అధ్యయనంలో తేలింది. కండరాల పటిష్టతను, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడే డి విటమిన్ లోపిస్తే ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం పడుతుంది. కాబట్టి ప్రతిరోజూ కనీసం అరగంటైనా ఎండలో గడుపాలంటున్నారు శాస్త్రవేత్తలు.

నమస్తే తెలంగాణ
చిత్రం
[హైదరాబాద్]
శనివారం 17 మార్చి 2018

'రంగస్థలం'లో నా ఆత్మను వెతుక్కున్నాను!



'రంగస్థలం' చిత్రంలో రామ్‌చరణ్

'నేను దాదాపు 25 ఏళ్లు పల్లెటూల్లోనే పెరిగాను. దాంతో పల్లెటూరితో నాకు మంచి అనుబంధం ఏర్పడింది. ఈ సినిమా చేయడం వల్ల మళ్లీ నా అనుబంధాన్ని, నా ఆత్మను వెతుక్కున్నాను. నేను రూపొందించిన వన్ నేనొక్కడినే, నాన్నకు ప్రేమతో చిత్రాలు యుఎస్‌ఏలో మంచి వసూళ్లు సాధించాయి. నేను అక్కడికి వెళ్లినప్పుడు ఒకాయన 'మీరు చేసిన సినిమాలు హాలీవుడ్ స్థాయిలో వున్నాయి. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే సినిమాలు కూడా చేయొచ్చు కదా' అన్నారు. అది విని సిగ్గేసింది. ఆ మాటలకు సమాధానమే 'రంగస్థలం' అన్నారు సుకుమార్. ఆయన దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'రంగస్థలం'. రామ్‌చరణ్ కథానాయకుడు. సమంత కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, మోహన్ చెరుకూరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ 'గురువారం 'రంగస్థలం' ఆడియోను నేరుగా మార్కెట్‌లోకి విడుదల చేశాం. ఇంతకు ముందే 'ఎంత సక్కగున్నవే..., రంగా రంగా రంగస్థలానా.., రంగమ్మ మంగమ్మ.. అంటూ సాగే గీతాల్ని విడుదల చేశాం. మరో రెండు పాటల్ని జూక్ బాక్స్ ద్వారా విడుదల చేశాం. అందులోని 'జిల్ జిల్ జిగేల్ రాణి...' ఐటమ్ సాంగ్, ఆగట్టు కుంటావా?..ఈ గట్టుకుంటావా..' అనే పాటల్ని ఎంజాయ్ చేయొచ్చు. వీటితో పాటు సినిమాలో ఓ సర్‌ప్రైజ్ సాంగ్ వుంది. దాన్ని చంద్రబోస్ పాడారు. ఈ పాటను తెరమీద చూడాల్సిందే. చిత్రాన్ని ఈ నెల 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నాం. 1980 నేపథ్యంలో సాగే కథ ఇది. తప్పకుండా అందరికి నచ్చుతుంది. ఆ కాలం దాటి వచ్చిన వారికి మళ్లీ ఆ అనుభూతుల్ని గుర్తుచేస్తుంది. ఏం మిస్సయ్యారో ఈ జనరేషన్ తెలుసుకునే అవకాశం వుంది. మంచి టెక్నీషియన్‌లు కుదరడం వల్ల నా పని సులువు అయింది. కళాదర్శకుడు రామకృష్ణ, మౌనిక అద్భుతంగా సెట్స్ వేశారు. సెట్ చూసి ఆశ్చర్యపోయాను. ఉచ్ఛ స్థితిలో వున్న దేవి శ్రీప్రసాద్, చంద్రబోస్ ఈ చిత్రానికి పనిచేశారు. చంద్రబోస్ 10 నుంచి 15 నిమిషాల్లోనే పాట రాసిచ్చారు' అని తెలిపారు. నవీన్ ఎర్నేని మాట్లాడుతూ ' ఈ నెల 18న వైజాగ్‌లోని ఆర్కే బీచ్‌లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించనున్నాం. ఈ కార్యక్రమానికి చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. ఈ వేడుకను అత్యంత భారీగా ప్లాన్ చేస్తున్నాం. నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. సినిమాపై పూర్తి నమ్మకంతో వున్నాం. యుఎస్‌ఏకు సంబంధించిన ప్రింట్స్‌ని ముందే పంపించే ఏర్పాట్లు చేస్తున్నాం' అన్నారు. చంద్రబోస్ మాట్లాడుతూ 'మంచి సాహిత్యానికి మంచి సంగీతం కుదిరింది. ఇంత మంచి చిత్రానికి పనిచేసే అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు థ్యాంక్స్. అందరూ పల్లెటూరి నుంచి వచ్చినవాళ్లే కాబట్టి పాటలు బాగా నచ్చాయి' అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు యలమంచిలి రవిశంకర్, మోహన్, కళాదర్శకుడు రామకృష్ణ, మౌనిక పాల్గొన్నారు.



రవిశంకర్, నవీన్, సుకుమార్




'సవ్యసాచి' చిత్రంలో నాగచైతన్య

అభినవ సవ్యసాచి

'శక్తి, యుక్తి కలబోసిన ధీరోదాత్తుడైన యువకుడతను. లక్ష్యం కోసం రణానికైనా, మరణానికైనా సిద్ధమంటాడు. తనను నమ్మిన వారి శ్రేయస్సు కోసం అతనొక పవిత్ర కార్యాన్ని నెరవేర్చాల్సి వస్తుంది. భారతంలో అర్జునుడిలా లక్ష్యసాధనకోసం బయలుదేరతాడు. ఆ యువకుడు జయించిన అభినవ కురుక్షేత్రం ఏమిటో తెలియాలంటే మా సినిమా చూడాల్సిందే' అంటున్నారు చందు మొండేటి. ఆయన దర్శకత్వంలో నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'సవ్యసాచి'. నిధి అగర్వాల్ కథానాయిక. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై.నవీన్, వై.రవిశంకర్, మోహన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్ర ఫస్ట్‌పంచ్‌ను శుక్రవారం విడుదల చేశారు. నిర్మాతలు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'తన రెండు చేతులను ఒకే స్థాయిలో సమర్థవంతంగా ఉపయోగించగల అర్జునుడిని 'సవ్యసాచి' అంటారు. టైటిల్‌కు తగినట్లుగానే నాగచైతన్య పాత్ర చిత్రణ వుంటుంది. త్వరలో అమెరికాలో చిత్రీకరణ జరుపబోతున్నాం. కీరవాణి సంగీతం ప్రత్యేకాకర్షణగా నిలుస్తుంది. జూన్ 14న చిత్రాన్ని విడుదల చేస్తాం' అన్నారు. 'యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. మాధవన్, భూమిక ప్రత్యేక పాత్రల్లో కనిపిస్తారు. నాగచైతన్యను మాస్‌కోణంలో శక్తివంతంగా ఆవిష్కరిస్తుంది' అని దర్శకుడు చెప్పారు. రావు రమేష్, వెన్నెల కిషోర్, సత్య, తాగుబోతు రమేష్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: యువరాజ్, ఆర్ట్: రామకృష్ణ, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: చందు మొండేటి.

బోరుబావి మరణాలపై ప్రశ్నాస్త్రం

బోరుబావుల కారణంగా దేశవ్యాప్తంగా ప్రతి ఏటా ఎంతో మంది చిన్నారులు అసువులు బాస్తున్నారు. అంతరిక్ష ప్రయాణం సైతం సులభసాధ్యమైన నేటి ఆధునిక యుగంలో తొంభై అడుగులు భూమి లోపలకు చేరుకునే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న పిల్లలు చిన్న వయసులోనే శాశ్వతంగా లోకాన్ని వీడుతున్నారు. నిరుపయోగమైన బోరుబావుల్ని పూడ్చటంలో ప్రభుత్వ అధికారుల అలసత్వం, ప్రజల్లో అవగాహన లేమి లాంటి పలు మానవీయ కోణాలను ఆవిష్కరిస్తూ రూపొందించిన చిత్రమే 'కర్తవ్యం'. నయనతార కథానాయికగా గత ఏడాది తమిళంలో 'అరమ్' పేరుతో విడుదలైన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలను సొంతం చేసుకున్నది. గోపినైనర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శరత్‌మరార్, ఆర్.రవీంద్రన్ తెలుగులో అనువదించారు. ఈ శుక్రవారం చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా పేదల జీవితాల్ని వాస్తవిక కోణంలోఆవిష్కరించే చిత్రమిది. వారి బతుకుల పట్ల రాజకీయనాయకులు, ప్రభుత్వ అధికారుల్లో ఉన్న చిన్నచూపును దర్శకుడు ఇందులో చూపించారు. బోరుబావిలో పడిన ఓ చిన్నారిని కాపాడటానికి ప్రయత్నించే ఓ నిజాయితీపరురాలైన జిల్లా కలెక్టర్ (నయనతార)కు రాజకీయ నాయకుల నుంచి ఎదురయ్యే ఒత్తిడిని, అధికారానికి, వృత్తి ధర్మానికి మధ్య సంఘర్షణకు లోనయ్యే సగటు ప్రభుత్వ అధికారులు మనస్తత్వాలను కళ్లకు కట్టినట్లుగా చూపించారు. కళ్ల ముందు చిన్నారి



'కర్తవ్యం' చిత్రంలో నయనతార

కనిపిసున్నా ఆమెను కాపాడుకోలేని తల్లిదండ్రుల దైన్యస్థితిని హృదయానికి హత్తుకునేలా తెరకెక్కించారు. బోరుబావిలో పడిన చిన్నారులు వెలికితీసేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పల్లెటూళ్లకు చెందిన కొందరు సామాన్యులు అందుబాటులోకి తెచ్చినా ప్రభుత్వం వారిని ప్రోత్సహించకపోవడంతో వారు ఎవరో ప్రపంచానికి తెలియడం లేదని దర్శకుడు సినిమా ద్వారా చాటిచెప్పారు. నయనతార తన సహజ అభినయంతో సినిమాకు ప్రాణంపోసింది.



ప్రభుదేవా

డ్యాన్స్ నేపథ్యంలో

ప్రభుదేవా, బేబీ దిత్యా భాండే, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న ద్విభాషా చిత్రం 'లక్ష్మి'. ఎ.ఎల్. విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రమోద్ ఫిలింస్, ట్రిడెంట్ ఆర్ట్స్ పతాకంపై ప్రీతీక్ చక్రవర్తి, శృతి నల్లప్ప, ఆర్.రవీంద్రన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్ర టీజర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా ప్రభుదేవా మాట్లాడుతూ 'అభినేత్రి' తరువాత దీనికి సీక్వెల్‌గా 'దేవి-2' చేయాలనుకున్నాం కానీ ఆ సమయంలోనే విజయ్ ఈ కథ చెప్పి అద్భుతంగా తెరకెక్కించారు. డ్యాన్స్ నేపథ్యంలో సినిమా వచ్చి చాలా కాలం అవుతున్నది. ఇందులో కీలక పాత్రలో నటించిన బేబీ దిత్య అద్భుతమైన డ్యాన్సర్. చివరి 25 నిమిషాలు భావోద్వేగభరితంగా సాగుతుంది. సినిమా ప్రతి ఒక్కరికి నచ్చుతుందనే నమ్మకముంది' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'ప్రభుదేవాతో కలిసి పనిచేయాలనేది డ్రీమ్. ఆయనొక డ్యాన్సింగ్ లెజెండ్. స్క్రిప్ట్ పట్ల మంచి అభిరుచి వుంది కాబట్టే ఇద్దరం కలిసి ఈ సినిమా చేశాం. తెలుగు ప్రేక్షకులకు తప్పక నచ్చుతుందనే నమ్మకముంది. డ్యాన్స్ నేపథ్యంలో సాగే చిత్రమిది. బేబీ దిత్య లక్ష్మిగా టైటిల్ పాత్రని పోషించింది. ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా ఆడిషన్స్ నిర్వహించి అత్యుత్తమమైన పిల్లల్ని ఎంపిక చేసుకుని ఈ సినిమా చేశాం. తమిళంలో ఇటీవలే టీజర్‌ను విడుదల చేశాం. మంచి స్పందన లభించింది. త్వరలో తెలుగు, తమిళ భాషల్లో చిత్రాన్ని విడుదల చేస్తాం' అన్నారు. ఈ కార్యక్రమంలో శృతి నల్లప్ప, రుపాలి, ముస్కాన్, జీత్, కునాల్, రితేష్, నవ్‌జ్యోత్, ఆర్య తదితరులు పాల్గొన్నారు.

అమలా పునరాగమనం

మూడేళ్ల విరామం తర్వాత మలయాళ సుందరి అమలాపాల్ తిరిగి తెలుగు చిత్రసీమలో పునరాగమనం చేయబోతుంది. ఆమె వెంకటేష్ సరసన ఓ చిత్రంలో నటించనున్నట్లు తెలిసింది. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్‌రావిపూడి దర్శకత్వంలో 'ఎఫ్2' పేరుతో ఓ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఇందులో అమలాపాల్ కథానాయికగా ఖరారైనట్లు తెలిసింది. ఈ సినిమాతో పాటు నాగార్జున-నాని కలయికలో రూపొందనున్న సినిమాలో కూడా అమలాపాల్ కథానాయికగా నటించనుందని తెలుస్తున్నది. తెలుగులో 'నాయక్' 'ఇద్దరమ్మాయిలతో'వంటి చిత్రాలతో యువతను ఆకట్టుకుంది అమలాపాల్. 'జెండా పై కపిరాజు' తర్వాత ఆమె మరే తెలుగు చిత్రంలోనూ నటించలేదు. తమిళ దర్శకుడు ఎ.ఎల్.విజయ్‌ను పెళ్లాడిన తర్వాత సినిమాల్ని తగ్గించింది. మనస్పర్థల కారణంగా ఈ జంట గత ఏడాది విడాకులు తీసుకున్నారు.




అమలాపాల్

నచ్చకపోతే డబ్బు వాపస్!



సాత్విక్, అక్షిత

సాత్విక్ ఈశ్వర్‌ని హీరోగా పరిచయం చేస్తూ రూపొందిస్తున్న చిత్రం 'సత్యగ్యాంగ్'. ప్రభాస్ దర్శకుడు. సిద్ధయోగి క్రియేషన్స్ పతాకంపై మహేష్ కన్నా నిర్మిస్తున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నిర్మాత మాట్లాడుతూ 'అనాథల నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమిది. ఇటీవల విడుదల చేసిన పాటలకు మంచి స్పందన లభిస్తున్నది. ముఖ్యంగా చంద్రబోస్ అనాథలపై రాసిన పాటకు విశేష స్పందన వచ్చింది. మా చిత్రానికి ఆయన పాటలు రాయడం అదృష్టంగా భావిస్తున్నాను. మా నాన్నగారు ఎప్పుడో ఇచ్చిన మాట కోసం కోటి యాభై లక్షలు విలువచేసే స్థలాన్ని మా ఊరికి రాసిచ్చేశాను. రేపు ప్రేక్షకులకు సినిమా నచ్చకపోతే టికెట్ డబ్బులు తిరిగి ఇచ్చేస్తాం. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి చిత్రాన్ని వచ్చే నెల మొదటి వారంలోవిడుదల చేస్తాం' అన్నారు.


TRIDENT ARTS
NORTHSTAR ENTERTAINMENT PVT. LTD.
ఉగాది శుభాకాంక్షలతో
HIGHLY ACCLAIMED AWARD WINNING FILM
RUNNING SUCCESSFULLY
LADY SUPERSTAR
Nayanthara
in
కర్తవ్యం
PRODUCERS
SHARRATH MARAR - R. RAVINDRAN
WRITTEN & DIRECTED BY
GOPI NAINAR
EXECUTIVE PRODUCER M.SRINIVASA RAO
PETER HEIN GHIBRAN RUBEN OMPRAKASH LALGUDI N ILAYARAJA GULABI SRINU
RAJESH M. MURTHY UMA DEVI RAVI RANGANATHAN RAJU RAJA KRISHNAN NAREN-MURTHY S. KALAI SELVAN PRO. SKN
think music
SINDHU GRAFIX

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
సిద్దిపేట జిల్లా
ఫారం-సి
(నోటిఫికేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టము నెం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) ప్రకారం మరియు 10ఎ మినహాయింపు అనుసరించి)
(రూల్ 6/12 చూడుము)

కలెక్టర్ ఫైల్ నెం.జి2/754/2018,జి2/755/2018, జి2/756/2018.జి2/611/2018 , జి2/757/2018 — తేది: 16/03/2018
రెవిన్యూ డివిజనల్ అధికారి, గజ్వేల్ ఫైల్ నెం. డి4/458/2018 — తేది: 15/03/2018
గెజిట్ నెం.194/2018, 195/2018, 196/2018,197/2018,198/2018 — తేది: 15/03/2018

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారు దిగువ నిర్దిష్టపరచిన సిద్దిపేట జిల్లాలోని మర్కూక్ మండలములోని 'దామరకుంట' గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.78.15 గుంటలు, 60.14 గుంటలు, కర్కపట్ల గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.46.36 గుంటలు, పాములపర్తి గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.30.11 గుంటలు, శివార్ వెంకటాపూర్ గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.30.10 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఎ.246.06 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ క్రింద కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ తుర్కపల్లి/గజ్వేల్ కెనాల్ నిర్మాణము కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించనైనది.

కావున సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలములోని దామరకుంట, కర్కపట్ల, పాములపర్తి, శివార్ వెంకటాపూర్ గ్రామములలో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం ఎ.246.06 గుంటలు గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

షెడ్యూల్-1

గ్రామము : దామరకుంట | మండలం : మర్కూక్ | జిల్లా : సిద్దిపేట

క్రమ సంఖ్య	సర్వే నెంబర్	సర్వే నెంబర్	టైటిల్ రకం	భూమి రకం	ప్రయోజనం వ్యక్తి పేరు మరియు చిరునామా	సేకరణ క్రింద ఉన్న విస్తీర్ణం	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	నిర్మాణాలు
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1	165	165/అ	పట్టా	మెట్ట	శ్రీనివాస్(రాజయ్య ప్రొద్దుటూరి)	2.10	165	191	192	166	చెట్లు, బావులు, పైపు లైన్లు, బోర్లు వగైరా
2		165/ఈ	పట్టా	మెట	పొదటూరి రాజయ్య (నారాయణ)						
3		165/ఉ1	పట్టా	మెట్ట	బాలయ్య (బల్ నర్సయ్య వనం)						
4		165/ఉ2/1	పట్టా	మెట్ట	వనం యాదయ్య (బాల్ నర్సయ్య)						
5		165/ఉ2/2	పట్టా	మెట్ట	డానియల్ జోసెఫ్ (జోసెఫ్ థామస్)						
6		165/ఋ1	పట్టా	మెట్ట	వనం భిక్షపతి (పెద్ద నరసయ్య)						
7		165/ఋ2	పట్టా	మెట్ట	వనం భాగ్య (మల్లేష)						
8		165/ౠ	పట్టా	మెట్ట	వనం బాలయ్య (మల్లయ్య)						
9		165/ఌ	పట్టా	మెట్ట	వనం బాలయ్య (పెద్ద నర్సయ్య)						
10		165ఆ	పట్టా	ఖుష్కి	భిక్షపతి(అంజయ్య)						
11		165ఇ	పట్టా	ఖుష్కి	భిక్షపతి(అంజయ్య)						
12		165ఉ	పట్టా	ఖుష్కి	వనం పోశయ్య (నరసయ్య)						
13	166	166/అ	పట్టా	మెట్ట	శ్రీనివాస్ (రాజయ్య ప్రొద్దుటూరి)	1.12	166	190	165	167	చెట్లు, బావులు,పైపు లైన్లు, బోర్లు వగైరా
14		166/ఇ	పట్టా	మెట్ట	భిక్షపతి(అంజయ్య)						
15		166/ఈ	పట్టా	మెట్ట	పొదటూరి రాజయ్య (నారాయణ)						
16		166/ఉ1	పట్టా	మెట్ట	బాలయ్య (బల్ నర్సయ్య వనం)						
17		166/ఉ2	పట్టా	మెట్ట	డానియల్ జోసెఫ్ (జోసెఫ్ థామస్)						
18		166/ఋ1	పట్టా	మెట్ట	వనం భిక్షపతి (పెద్ద నరసయ్య)						
19		166/ఋ2	పట్టా	మెట్ట	వనంభాగ్య (మల్లేష)						
20		166/ౠ	పట్టా	మెట్ట	వనం బాలయ్య (పెద్ద నర్సయ్య)						
21		166/ఌ/1	పట్టా	మెట్ట	వనం బాలయ్య (మల్లయ్య)						
22		166/ఌ/2	పట్టా	మెట్ట	సత్తయ్య (పోశయ్య వనం)						
23		166/ఌ/3	పట్టా	మెట్ట	వనం భిక్షపతి (పెద్ద నరసయ్య)						
24		166ఆ	పట్టా	ఖుష్కి	భిక్షపతి(అంజయ్య)						
25		166ఇ	పట్టా	ఖుష్కి	భిక్షపతి(అంజయ్య)						
26		166ఉ	పట్టా	ఖుష్కి	వనం పోశయ్య (నరసయ్య)						
27		166ఌ /1	పట్టా	ఖుష్కి	వనం బాలయ్య (పెద్ద నర్సయ్య)						
28	167	167/అ/1/1	పట్టా	మెట్ట	పత్తి లక్ష్మయ్య (అన్నయ్య)	0.20	167	189	166	188	చెట్లు బావులు పైపు లైన్లు బోర్లు వగైరా
29		167/అ/1/2	పట్టా	మెట్ట	పత్తి భూమయ్య (అన్నయ్య)						
30		167/అ/1/3	పట్టా	మెట్ట	పత్తి రమేష్ (అన్నయ్య)						
31		167/అ/1/4	పట్టా	మెట్ట	పత్తి మల్లేష్ (అన్నయ్య)						
32		167/అ/1/5	పట్టా	మెట్ట	పత్తి రాములు (అన్నయ్య)						
33		167/అ/1/6	పట్టా	మెట్ట	పత్తి సత్తయ్య (అన్నయ్య)						
34		167 /అ/2	పట్టా	మెట్ట	చందుపట్ల రామ్‌చంద్రారెడ్డి(బాల్రెడ్డి)						
35		167/అ/3	పట్టా	మెట్ట	బసువల్లి బలరాం రెడ్డి(చంద్రారెడ్డి)						
36		167/అ/4	పట్టా	మెట్ట	బసువల్లి శ్రీనివాస్ రెడ్డి(చంద్రా రెడ్డి)						
37		167/ఆ/1	పట్టా	మెట్ట	పతి మల్లయ్య (భూమయ్య)						
38		167/ఆ/2	పట్టా	మెట్ట	చందుపట్ల రామ్ చంద్రరెడ్డి (బాల్రెడ్డి)						
39		167/ఆ/3	పట్టా	మెట్ట	బసువల్లి బలరాం రెడ్డి(చంద్రారెడ్డి)						
40		167/ఆ/4	పట్టా	మెట్ట	బసువల్లి శ్రీనివాస్ రెడ్డి(చంద్రా రెడ్డి)						
41		167/ఇ	పట్టా	మెట్ట	సుజాత (శ్రీనివాస్ రావ్ బత్తిని)						
42		167/ఈ	పట్టా	మెట్ట	సుజాత (శ్రీనివాస్ రావ్ బత్తిని)						
43		167/ఉ	పట్టా	మెట్ట	పత్తి ఎల్లయ్య (పుల్లయ్య)						
44		167/ఊ	పట్టా	మెట్ట	పత్తి మల్లేశం (పుల్లయ్య)						
45		167/ఋ	పట్టా	మెట్ట	పత్తి రాములు (పుల్లయ్య)						
46		167/ౠ	పట్టా	మెట్ట	పత్తి నర్సింలు (భూమయ్య)						
47		167/ౡ	పట్టా	మెట్ట	పత్తి సత్యనారయణ (భూమయ్య)						
48		167/ఌ	పట్టా	మెట్ట	పత్తి అంజనేయులు (భూమయ్య)						
49	189	189 అ/1/అ	పట్టా	మెట్ట	అఫ్జల్ మియా (జమాల్ సాహెబ్)	1.07	189	458	190	188	చెట్లు బావులు పైపు లైన్లు బోర్లు వగైరా
50		189అ /1/ఆ/1	పట్టా	మెట్ట	రాజమ్మ (అన్నయ్య పత్తి)						
51		189అ/ 1/ఆ1	పట్టా	మెట్ట	పత్తి లక్ష్మయ్య (అన్నయ్య)						
52		189అ /1/ఆ2	పట్టా	మెట్ట	పత్తి భూమయ్య (అన్నయ్య)						
53		189 అ/1/ఆ3	పట్టా	మెట్ట	పత్తి రమేష్ (అన్నయ్య)						
54		189అ/ 1/ఆ4	పట్టా	మెట్ట	పత్తి మల్లేష్ (అన్నయ్య)						
55		189అ /1/ఆ5	పట్టా	మెట్ట	పత్తి రాములు (అన్నయ్య)						
56		189అ /1/ఆ6	పట్టా	మెట్ట	పత్తి సత్తయ్య (అన్నయ్య)						
57		189అ /2	పట్టా	మెట్ట	చందుపట్ల రామ్ చంద్రరెడ్డి(బాల్రెడ్డి)						
58		189అ/3	పట్టా	మెట్ట	బసువల్లి బలరాం రెడ్డి(చంద్రారెడ్డి)						
59		189అ/4	పట్టా	మెట్ట	బసువల్లి శ్రీనివాస్ రెడ్డి(చంద్రా రెడ్డి)						
60		189ఆ/1	పట్టా	మెట్ట	పతి మల్లయ్య (భూమయ్య)						
61		189 ఆ/2	పట్టా	మెట్ట	చందుపట్ల రామ్ చంద్రరెడ్డి(బాల్రెడ్డి)						
62		189 ఆ/3	పట్టా	మెట్ట	బసువల్లి బలరాం రెడ్డి(చంద్రారెడ్డి)						
63		189 ఆ/4	పట్టా	మెట్ట	బసువల్లి శ్రీనివాస్ రెడ్డి(చంద్రా రెడ్డి)						
64		189ఇ	పట్టా	మెట్ట	సుజాత (శ్రీనివాస్ రావ్ బత్తిని)						
65		189 ఈ/1	పట్టా	మెట్ట	సత్తయ్య(నరసయ్య)						
66		189 ఈ/1అ	పట్టా	మెట్ట	పత్తి నర్సింలు (భూమయ్య)						
67		189 ఈ/1ఆ	పట్టా	మెట్ట	పత్తి అంజనేయులు (భూమయ్య)						
68		189 ఈ/1ఇ	పట్టా	మెట్ట	పత్తి సత్యనారయణ (భూమయ్య)						
69		189 ఈ/2	పట్టా	మెట్ట	బత్తిని సుజాత (శ్రీనివాస రావు)						
70		189ఉ	పట్టా	మెట్ట	పత్తి ఎల్లయ్య (పుల్లయ్య)						
71		189ఊ	పట్టా	మెట్ట	పత్తి మల్లేశం (పుల్లయ్య)						
72		189ఋ	పట్టా	మెట్ట	పత్తి రాములు (పుల్లయ్య)						
73		189 ౠ	పట్టా	మెట్ట	పత్తి నర్సింలు (భూమయ్య)						
74		189 ౡ	పట్టా	మెట్ట	పత్తి సత్యనారయణ (భూమయ్య)						
75		189ఌ	పట్టా	మెట్ట	పత్తి అంజనేయులు (భూమయ్య)						
76	192	192అ	పట్టా	మెట్ట	వనం మల్లయ్య (బాలయ్య)	0.21	192	191	193	165	చెట్లు బావులు పైప్ లైన్లు, బోర్లు వగైరా
77		192ఆ	పట్టా	ఖుష్కి	బాల్ నర్సయ్య (బాలయ్య)						
78	193	193/1	పట్టా	మెట్ట	చెర్కు నర్సింహారెడ్డి (బాల్ రెడ్డి)	0.10	193	407 /5	194	191	చెట్లు బావులు పైప్ లైన్లు, బోర్లు వగైరా
79	195	195 అ/1	పట్టా	మెట్ట	సావిత్రి (నర్సింహ రాజు దెవరాజు)	1.04	195	194	240	196	చెట్లు బావులు పైప్ లైన్లు, బోరు వగైరా
80		195 అ/2	పట్టా	మెట్ట	మాదర బాలయ్య (బాల్ నర్సయ్య)						
81		195 ఆ/1	పట్టా	మెట్ట	మాదర బాలయ్య (బాల్ నర్సయ్య)						
82		195 ఆ/2	పట్టా	మెట్ట	చెరుకు నరసింహా రెడ్డి (బాల్ రెడ్డి)						
83		195 ఇ/1	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)						
84		195ఇ /2	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)						
85		195ఇ /3	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)						
86		195ఈ	పట్టా	మెట్ట	మాదర స్వామి (మల్లయ్య)						
87		195ఉ	పట్టా	మెట్ట	పత్తి నర్సింలు (భూమయ్య)						
88		195 ఊ	పట్టా	మెట్ట	పత్తి మల్లేశం (పుల్లయ్య)						
89		195 ఋ/1	పట్టా	మెట్ట	మంతురి సత్తమ్మ (రామయ్య)						
90		195 ఋ/2	పట్టా	మెట్ట	వర్గంటి లక్ష్మి (చంద్రయ్య)						
91		195 ౠ	పట్టా	ఖుష్కి	మాదర ఎల్లయ్య (నర్సయ్య)						
92		195 ౡ	పట్టా	మెట్ట	మాదర స్వామి (మల్లయ్య)						
93		195ఌ	పట్టా	ఖుష్కి	వర్గంటి లక్ష్మి (చంద్రయ్య)						
94	196	196/ అ/1	పట్టా	ఖుష్కి	రాళ్ళ బండి పెంటయ్య చారి (బ్రమ్మయ్య చారి)	1.25	19	192	195	165	చెట్లు బావులు పైప్ బోర్లు వగైరా
95		196/ అ/2	పట్టా	ఖుష్కి	రాళ్ళబండి కృష్ణచారి (బ్రమ్మయ్య చారి)						
96		196/ ఆ	పట్టా	ఖుష్కి	గొర్రె చిన్న నర్సయ్య (సాయిలు)						
97		196/ ఇ/1/1	పట్టా	ఖుష్కి	రాళ్ళబండి పెంటయ్య చారి (బ్రమ్మయ్య చారి)						
98		196/ ఇ/1/2	పట్టా	ఖుష్కి	రాళ్ళబండి కృష్ణచారి (బ్రమ్మయ్య చారి)						
99		196/ ఇ/2	పట్టా	ఖుష్కి	గొర్రె చిన్న నర్సయ్య (సాయిలు)						
100	202	202 /ఇ1/అ	పట్టా	ఖుష్కి	విలాసాగరం సదానందం (యాదగిరి)	0.07	202	195	237	199	చెట్లు బావులు పైప్ లైన్లు, బోర్లు వగైరా
101		202/ ఇ1/ఆ	పట్టా	ఖుష్కి	మాదర నర్సయ్య (లింగయ్య)						
102		202/ ఇ2	పట్టా	ఖుష్కి	మాదర నర్సయ్య (లింగయ్య)						
103		202/ఈ	పట్టా	ఖుష్కి	చిరబోయిన నర్సిములు (మాల్లయ్య)						
104		202 అ/1	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)						
105		202 అ/2	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)						
106		202 అ/3	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)						
107		202ఆ	పట్టా	మెట్ట	మాదర స్వామి (మల్లయ్య)						
108		202ఈ	పట్టా	మెట్ట	లచ్చమ్మ (రామయ్య మాదర)						
109		202ఊ	పట్టా	ఖుష్కి	మాదర ఎల్లయ్య (నర్సయ్య)						
110		202ఋ	పట్టా	మెట్ట	చిరబోయిన నర్సిములు (మాల్లయ్య)						
111		202ౠ	పట్టా	ఖుష్కి	వరస విజయ లక్ష్మి (నర్సింగ్ రావు)						
112		202 ౠ/2	పట్టా	ఖుష్కి	వరస విజయ లక్ష్మి (నర్సింగ్ రావు)						
113		202 ౠ/3	పట్టా	ఖుష్కి	వరస విజయ లక్ష్మి (నర్సింగ్ రావు)						
114		202 ౠ/4	పట్టా	ఖుష్కి	వరస విజయ లక్ష్మి (నర్సింగ్ రావు)						
115	203	203 అ/అ	పట్టా	ఖుష్కి	వరస విజయ లక్ష్మి (నర్సింగ్ రావు)	3.29	203	237	206/ 1	157	చెట్లు బావులు పైప్ లైన్లు బోర్లు వగైరా
116		203 అ/అ/2	పట్టా	ఖుష్కి	వరస విజయ లక్ష్మి (నర్సింగ్ రావు)						
117		203అ /అ/3	పట్టా	ఖుష్కి	వరస విజయ లక్ష్మి (నర్సింగ్ రావు)						
118		203 అ/అ/4	పట్టా	ఖుష్కి	వరస విజయ లక్ష్మి (నర్సింగ్ రావు)						
119	204	204అ1	పట్టా	ఖుష్కి	గజవాడ సవిత (నరసింహం)	0.19	204	203	206 /5	204	చెట్లు, బావులు పైప్ లైన్లు బోర్లు వగైరా
120		204అ2	పట్టా	ఖుష్కి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మానేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
121		204అ3	పట్టా	ఖుష్కి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మానేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
122		204అ4	పట్టా	ఖుష్కి	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
123		204అ5	పట్టా	ఖుష్కి	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
124		204 అ/1అ	పట్టా	ఖుష్కి	గజవాడ సవిత (నరసింహం)						
125		204 అ/1ఆ	పట్టా	ఖుష్కి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
126		204 అ/1ఇ	పట్టా	ఖుష్కి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
127		204 అ/1ఈ	పట్టా	ఖుష్కి	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
128		204 అ/1ఉ	పట్టా	ఖుష్కి	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
129		204 ఆ/2అ	పట్టా	మెట్ట	గజవాడ సవిత (నరసింహం)						
130		204 ఆ/2ఆ	పట్టా	మెట్ట	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
131		204 ఆ/2ఇ	పట్టా	మెట్ట	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
132		204 ఆ/2ఈ	పట్టా	మెట్ట	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
133		204 ఆ/2ఉ	పట్టా	మెట్ట	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
134		204 ఆ/3అ	పట్టా	మెట్ట	భిక్షపతి(యాదయ్య బొందిలి)						
135		204 ఆ/3ఆ	పట్టా	మెట్ట	గజవాడ సవిత (నరసింహం)						
136		204 ఆ/3ఇ	పట్టా	మెట్ట	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
137		204 ఆ/3ఈ	పట్టా	మెట్ట	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
138		204 ఆ/3ఉ	పట్టా	మెట్ట	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
139		204ఆ /3ఊ	పట్టా	మెట్ట	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
140		204 ఇ/1అ	పట్టా	మెట్ట	గజవాడ సవిత (నరసింహం)						
141		204 ఇ/1ఆ	పట్టా	మెట్ట	జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మానేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
142		204 ఇ/1ఇ	పట్టా	మెట్ట	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మానేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
143		204 ఇ/1ఈ	పట్టా	మెట్ట	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
144		204ఇ /1ఉ	పట్టా	మెట్ట	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
145		204 ఇ/2అ	పట్టా	మెట్ట	గజవాడ సవిత (నరసింహం)						
146		204 ఇ/2ఆ	పట్టా	మెట్ట	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
147		204 ఇ/2ఇ	పట్టా	మెట్ట	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
148		204 ఇ/2ఈ	పట్టా	మెట్ట	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
149		204 ఇ/2ఉ	పట్టా	మెట్ట	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
150	205	205 /ఇ1	పట్టా	తరి	గజవాడ సవిత (నరసింహం)	0.06	205	204	206 /5	204	చెట్లు, బావులు పైప్ లైన్లు, బోర్లు వగైరా
151		205 /ఇ2	పట్టా	తరి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
152		205/ ఇ3	పట్టా	తరి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
153		205/ ఇ4	పట్టా	తరి	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
154		205/ ఇ5	పట్టా	తరి	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
155		205 ఆ1	పట్టా	మాగాణి	గజవాడ సవిత (నరసింహం)						
156		205 ఆ2	పట్టా	మాగాణి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
157		205 ఆ3	పట్టా	మాగాణి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
158		205 ఆ4	పట్టా	మాగాణి	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
159		205 ఆ5	పట్టా	మాగాణి	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
160		205 ఆ1	పట్టా	తరి	గజవాడ సవిత (నరసింహం)						
161		205 ఆ2	పట్టా	తరి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
162		205 ఆ3	పట్టా	తరి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
163		205 ఆ4	పట్టా	తరి	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
164		205 ఆ5	పట్టా	తరి	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
165		205 ఈ1	పట్టా	తరి	గజవాడ సవిత (నరసింహం)						
166		205 ఈ2	పట్టా	తరి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
167		205 ఈ3	పట్టా	తరి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
168		205 ఈ4	పట్టా	తరి	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
169		205 ఈ5	పట్టా	తరి	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
170		205 ఉ1	పట్టా	మాగాణి	గజవాడ సవిత (నరసింహం)						
171		205 ఉ2	పట్టా	మాగాణి	జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ (జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మానేజింగ్ పార్టనర్ బి.కృష్ణ)						
172		205 ఉ3	పట్టా	మాగాణి	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
173		205 ఉ4	పట్టా	మాగాణి	జ్ఞానేశ్వర్ ఎంటర్‌ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ(జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
174		205 ఉ5	పట్టా	మాగాణి	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
175	206	206/1	ప్రభుత్వము	మెట్ట	పరంబోకు (పరంబోకు)	2.38					చెట్లు బావులు పైప్ లైన్లు బోర్లు
176		206/ 2/1	లావుని పట్టా	ఖుష్కి	రాజబోయిన బాలమల్లు (బాల్ నర్సయ్య)						
177		206/ 2/2	లావుని పట్టా	ఖుష్కి	రాజహబోయిన చంద్రమోళి (బాలనర్సయ్య)						
178		206 /2/3	లావుని పట్టా	ఖుష్కి	రాజబోయిన శైలానం (బాల్ నర్సయ్య)						
179		206/3	లావుని పట్టా	ఖుష్కి	రాజబోయిన కిష్టయ్య(బలయ్య)						
180		206/4	లావుని పట్టా	మెట్ట	రాజబోయిన రాజయ్య(బలయ్య)						
181		206/5	ప్రభుత్వము	మెట్ట	ఖారీజ్ ఖాత (ఖారీజ్ ఖాత)						
182		206/6	లావుని పట్టా	మెట్ట	బక్కుల అంజయ్య (బాల్ లింగం)						
183	209	209/ అ1అ	పట్టా	ఖుష్కి	రాజమల్లయ్య (రామయ్య రాజబోయిన)	1.30	209	223	210	206 /2	చెట్లు బావులు పైప్ లైన్లు బోర్లు వగైరా
184		209/ అ1ఆ	పట్టా	ఖుష్కి	రాజబోయిన నగమల్లు (రామయ్య)						
185		209/ అ2	పట్టా	ఖుష్కి	గజవాడ సవిత (నరసింహం)						
186		209/ అ3	పట్టా	ఖుష్కి	జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ (జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ						
187		209/ అ4	పట్టా	ఖుష్కి	జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ (జ్ఞానేశ్వర్ ఎంటర్ ప్రై మేనేజింగ్ పార్టనర్ బి. కృష్ణ)						
188		209/ అ5	పట్టా	ఖుష్కి	ఉప్పలపు సంజయ్ గుప్త (సత్యనారాయణ)						
189		209/ అ6	పట్టా	ఖుష్కి	ఉప్పలపు సత్యనారాయణ (సాంబయ్య)						
190		209 ఆ/1	పట్టా	మెట్ట	రాంరెడ్డి(జంగిరెడ్డి)						
191		209 ఆ/2	పట్టా	మెట్ట	యలకమ్మ (రాములు శింగం)						
192		209 ఇ/1	పట్టా	మెట్ట	యలకమ్మ (రాములు శింగం)						
193		209 ఇ/2	పట్టా	మెట్ట	బాగ్యమ్మ (రాజయ్య శింగం)						
194		209 ఇ/3	పట్టా	మెట్ట	రాంరెడ్డి(జంగిరెడ్డి)						
195		209 ఈ/1	పట్టా	మెట్ట	యలకమ్మ (రాములు శింగం)						
196		209 ఈ/2	పట్టా	ఖుష్కి	శింగం రాజయ్య (మల్లయ్య)						
197		209ఉ	పట్టా	మెట్ట	రాంరెడ్డి(జంగిరెడ్డి)						
198		209 ఊ/1	పట్టా	మెట్ట	శింగం బాలయ్య (రామయ్య)						
199		209 ఊ/2	పట్టా	మెట్ట	సత్యనారయణ (క్రిష్టయ్య కొండ)						
200		209 ఊ/3	పట్టా	మెట్ట	రాంరెడ్డి(జంగిరెడ్డి)						
201	221	221 అ/1	పట్టా	ఖుష్కి	కమ్మరి స్వరూప (పెంటయ్య)	0.02	221	222	220	691	చెట్లు బావులు పైప్ లైన్ బోర్లు వగైరా
202		221 అ/1/1	పట్టా	మెట్ట	పెంటమ్మ (బాలయ్య కుమ్మరి)						
203		221అ /2/అ	పట్టా	మెట్ట	కమ్మరి పెంటయ్య (బ్రహ్మయ్య)						
204		221అ /2/ఆ	పట్టా	మెట్ట	కమ్మరి కృష్ణచారి (బ్రహ్మయ్య)						
205		221 అ/3	పట్టా	ఖుష్కి	కమ్మరి స్వరూప (పెంటయ్య)						
206		221 అ/4	పట్టా	మెట్ట	సత్తయ్య (క్రిష్టయ్య కమ్మరి)						
207		221 ఆ1	పట్టా	మెట్ట	కమ్మరి పెంటయ్య (బ్రహ్మయ్య)						
208		221 ఆ2	పట్టా	మెట్ట	కమ్మరి కృష్ణచారి (బ్రహ్మయ్య)						
209		221 ఇ/1	పట్టా	మెట్ట	సత్తయ్య (క్రిష్టయ్య కమ్మరి)						
210		221 ఇ/2	పట్టా	మెట్ట	కమ్మరి స్వరూప (పెంటయ్య)						
211	222	222అ	పట్టా	మెట్ట	లక్ష్మయ్య (బాలయ్య చాకలి)	2.02	222	226	220	224	చెట్లు బావులు పైప్ లైన్లు బోర్లు వగైరా
212		222 ఆ/1	పట్టా	మెట్ట	గోనే విజయ (శంకర్ రెడ్డి)						
213		222 ఆ/2అ	పట్టా	మెట్ట	పైతర శ్రీనివాస్ రెడ్డి (రాం రెడ్డి)						
214		222 ఆ/2ఆ	పట్టా	మెట్ట	పైతర రామకృష్ణరెడ్డి (రాం రెడ్డి)						
215		222 ఇ/1	పట్టా	మెట్ట	గోనే విజయ (శంకర్ రెడ్డి)						
216		222 ఇ/2అ	పట్టా	మెట్ట	పైతర శ్రీనివాస్‌రెడ్డి (రాం రెడ్డి)						
217		222 ఇ/2ఆ	పట్టా	మెట్ట	పైతర రామకృష్ణరెడ్డి (రాం రెడ్డి)						

(మిగతా 13వ పేజీలో..)

(12వ పేజీ తరువాయి)

218		222ఈ	పట్టా	మెట్ట	లక్ష్మి (నర్సింలు జాపల్లి)						
219		222ఉ	పట్టా	మెట్ట	వాకలి అశయ్య (నర్సయ్య)						
220		222ఊ	పట్టా	మెట్ట	వాకలి చిత్తమ్మ (బాలయ్య)						
221	223	223 /అ/1అ	పట్టా	ఖుష్కి	పైతర శ్రీనివాస్ రెడ్డి (రాం రెడ్డి)	1.37	223	224	222	206 /1	చెట్లు బావులు
222		223/ అ/1ఆ	పట్టా	ఖుష్కి	పైతర రామకృష్ణారెడ్డి (రాం రెడ్డి)						పైప్ లైన్లు
223		223/ ఆ/1అ	పట్టా	పట్టా	పైతర శ్రీనివాస్‌రెడ్డి (రాం రెడ్డి)						బోర్లు వగైరా
224		223/ ఆ/1ఆ	పట్టా	పట్టా	పైతర రామకృష్ణ రెడ్డి (రాం రెడ్డి)						
225		223/ ఇ/1అ	పట్టా	మెట్ట	పైతర శ్రీనివాస్ రెడ్డి (రాం రెడ్డి)						
226		223/ ఇ/1ఆ	పట్టా	మెట్ట	పైతర రామకృష్ణారెడ్డి (రాం రెడ్డి)						
227		223 ఆ1	పట్టా	మెట్ట	కస్ రెడ్డి సుధాకర్ రెడ్డి (నర్సింహారెడ్డి)						
228		223 ఆ2	పట్టా	మెట్ట	గోనే విజయ (శంకర్ రెడ్డి)						
229		223ఇ	పట్టా	మెట్ట	కొమ్మిరెడ్డి బాల్‌రెడ్డి (బాలకిష్టా రెడ్డి)						
230		223ఈ	పట్టా	మెట్ట	కొమ్మిరెడ్డి జైపాల్‌రెడ్డి (బాలకిష్టా రెడ్డి)						
231	226	226 అ/1	పట్టా	ఖుష్కి	కుమ్మరి మల్లయ్య (పెద్ద కిష్టయ్య)	0.37	226	233	227	235	చెట్లు బావులు
232		226 అ/1ఆ	పట్టా	మెట్ట	కుమ్మరి నర్సింలు (పెద్ద కిష్టయ్య)						పైప్ లైన్లు
233		226 అ/2	పట్టా	మెట్ట	కుమ్మశివరామయ్య (బుచ్చయ్య)						బోర్లు వగైరా
234		226 ఆ/1	పట్టా	మెట్ట	గోనే విజయ (శంకర్ రెడ్డి)						
235		226 ఆ/2అ	పట్టా	మెట్ట	పైతర శ్రీనివాస్‌రెడ్డి (రాంరెడ్డి)						
236		226 ఆ/2ఆ	పట్టా	మెట్ట	పైతర రామకృష్ణ రెడ్డి (రాం రెడ్డి)						
237		226 ఆ/4	పట్టా	మెట్ట	తోట కిష్టయ్య (మల్లయ్య)						
238	227	227 అ/1	పట్టా	మెట్ట	డాల్ మల్లయ్య (పెద్ద నర్సయ్య)	1.20	227	232	230	233	చెట్లు బావులు
239		227 అ/2	పట్టా	మెట్ట	డాలు నర్సయ్య (పెద్ద నర్సయ్య)						పైప్ లైన్లు,
240		227 అ/3	పట్టా	మెట్ట	వల్లం ఎల్లయ్య (సాయిలు)						బోర్లు వగైరా
241		227 అ/4	పట్టా	మెట్ట	యమ్మాని కృష్ణ మూర్తి (పెద్ద నర్సయ్య)						
242		227 ఆ/1/1	పట్టా	మెట్ట	డాలు వెంకటేశం (చిన్న నర్సయ్య)						
243		227 ఆ/1/2	పట్టా	మెట్ట	క్రిష్ణ (బన నర్సయ్య తోట)						
244		227 ఆ/2	పట్టా	మెట్ట	గ్యార బుచ్చమ్మ (మాశయ్య)						
245		227 ఆ/3/1	పట్టా	మెట్ట	యమ్మానిరాజయ్య (పెద్ద నర్సయ్య)						
246		227 ఆ/3/2	పట్టా	మెట్ట	వల్లం ఎల్లయ్య (సాయిలు)						
247		227 ఆ/4	పట్టా	మెట్ట	యమ్మాని కృష్ణమూర్తి (పెద్ద నర్సయ్య)						
248	231	231/ అ1/1	పట్టా	ఖుష్కి	కందుల బాల్‌రాజు (నర్సయ్య)	0.18	231	250	252	249	చెట్లు బావులు
249		231/ అ1/2	పట్టా	ఖుష్కి	పోచమైన నర్సింలు (రామయ్య)						పైప్ లైన్లు
250		231/ అ2/1	పట్టా	ఖుష్కి	కందుల బాల్‌రాజు (నర్సయ్య)						బోర్లు వగైరా
251		231/ అ2/2	పట్టా	ఖుష్కి	పోచమైన నర్సింలు (రామయ్య)						
252		231/ అ3/1	పట్టా	ఖుష్కి	కందుల బాల్‌రాజు (నర్సయ్య)						
253		231/ అ3/2	పట్టా	ఖుష్కి	పోచమైన నర్సింలు (రామయ్య)						
254		231/ ఆ1	పట్టా	ఖుష్కి	కందుల బాల్‌రాజు (నర్సయ్య)						
255		231/ ఆ2/1	పట్టా	ఖుష్కి	కందుల బాల్‌రాజు (నర్సయ్య)						
256		231/ ఆ2/2	పట్టా	ఖుష్కి	పోచమైన నర్సింలు (రామయ్య)						
257		231ఇ	పట్టా	ఖుష్కి	కందుల బాల్‌రాజు (నర్సయ్య)						
258	232	232	పట్టా	మెట్ట	సామయ్య (రాజయ్య దాసరి)	2.04	232	249	231	246	చెట్లు, బావులు, పైప్ లైన్లు, బోర్లు వగైరా
259	233	233 అ/1అ	పట్టా	మెట్ట	చెరుకుశ్రీనివాస్‌రెడ్డి (సంజీవ్ రెడ్డి)	0.37	233	249	232	246	చెట్లు, బావులు,
260		233 అ/1ఆ	పట్టా	మెట్ట	చెర్కు సంజీవరెడ్డి (బాల్ రెడ్డి)						పైప్ లైన్లు,
261		233 అ/1ఇ	పట్టా	మెట్ట	ఎం.కృష్ణ రెడ్డి (అనంత్ రెడ్డి)						బోర్లు వగైరా
262		233 అ/1ఈ	పట్టా	మెట్ట	ఎం.రవీందర్ రాజు (రామ రాజు)						
263		233 అ/2	పట్టా	మెట్ట	కూతురు సత్తయ్య (మల్లయ్య)						
264		233 అ/3	పట్టా	మెట్ట	కూతురు మల్లమ్మ (బాల్ నర్సయ్య)						
265		233 ఆ/1అ	పట్టా	మెట్ట	చెరుకు శ్రీనివాస్ రెడ్డి(సంజీవ్ రెడ్డి)						
266		233 ఆ/1ఆ	పట్టా	మెట్ట	చెర్కు సంజీవరెడ్డి (బాల్ రెడ్డి)						
267		233 ఆ/1ఇ	పట్టా	మెట్ట	ఎం.కృష్ణ రెడ్డి) (అనంత్ రెడ్డి						
268		233 ఆ/1ఈ	పట్టా	మెట్ట	ఎం. రవీందర్‌రాజు (రామ రాజు)						
269		233 ఆ/2	పట్టా	మెట్ట	కూతురు సత్తయ్య (మల్లయ్య)						
270		233 ఆ/3	పట్టా	మెట్ట	కూతురు మల్లమ్మ (బాల్ నర్సయ్య)						
271	236	236 అ/1	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)	0.07	236	239	235	238	చెట్లు, బావులు
272		236 అ/2	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)						పైప్ లైన్లు,
273		236 అ/3	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)						బోర్లు వగైరా
274		236ఆ	పట్టా	మెట్ట	మాదర స్వామి (మల్లయ్య)						
275	237	237 అ/1	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)	1.35	237	238	236	195	చెట్లు బావులు
276		237 అ/2	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)						పైప్ లైన్లు
277		237 అ/3	పట్టా	మెట్ట	బండెల కవిత (తిరుపతి)						బోర్లు వగైరా
278		237ఆ	పట్టా	మెట్ట	మాదర స్వామి (మల్లయ్య)						
279		237 ఇ1	పట్టా	మెట్ట	విలాసాగరం సదానందం (యాదగిరి)						
280		237 ఇ2	పట్టా	మెట్ట	మాదర నర్సయ్య (లింగయ్య)						
281		237 ఈ	పట్టా	మెట్ట	లచ్చమ్మ (రామయ్య మాదర)						
282		237 ఉ/1	పట్టా	మెట్ట	రాజయ్య (చిన మల్లయ్య పత్తి)						
283		237 ఉ/2/1	పట్టా	మెట్ట	పత్తి అంజయ్య (చిన్న మాల్లయ్య)						
284		237 ఉ/2/2	పట్టా	మెట్ట	రాములు (చిన్న మల్లయ్య పత్తి)						
285		237 ఉ/3	పట్టా	మెట్ట	రాములు (చిన్న మల్లయ్య పత్తి)						
286		237 ఉ/4	పట్టా	మెట్ట	క్రిష్ణ (చిన్న మల్లయ్య పత్తి)						
287		237ఊ	పట్టా	మెట్ట	మాదర ఎల్లయ్య (నర్సయ్య)						
288		237ఋ	పట్టా	మెట్ట	మాదర కాశమ్మ (బాలయ్య)						
289		237ౠ	పట్టా	మెట్ట	మాదర స్వామి (మల్లయ్య)						
290	238	238 అ/1	పట్టా	మెట్ట	రాజయ్య (చినమల్లయ్యపత్తి)	2.34	238	240	239	195	చెట్లు, బావులు,
291		238 అ/2/1	పట్టా	మెట్ట	పత్తి అంజయ్య (చిన్న మాల్లయ్య)						పైప్ లైన్లు
292		238అ /2/2	పట్టా	మెట్ట	రాములు (చిన్న మల్లయ్య పత్తి)						బోర్లు వగైరా
293		238 అ/3	పట్టా	మెట్ట	రాములు (చిన్న మల్లయ్య పత్తి)						
294		238 అ/4	పట్టా	మెట్ట	క్రిష్ణ (చిన్న మల్లయ్య పత్తి)						
295		238 ఆ1	పట్టా	ఖుష్కి	న్యాలపల్లి నాగమ్మ (రాములు)						
296		238 ఆ2/1	పట్టా	ఖుష్కి	న్యాలపల్లి పెంటయ్య(ఇస్తారి)						
297		238 ఆ2/2	పట్టా	ఖుష్కి	న్యాలపల్లి సత్యనారాయణ (రాములు)						
298	240	240 అ/1	పట్టా	మెట్ట	వెంకటయ్య (బాలయ్యమామిడ్ల)	1.28	240	407 /1	245 /2	195	చెట్లు, బావులు,
299		240 అ/1/1	పట్టా	మెట్ట	పత్తి అంజయ్య (చిన్న మాల్లయ్య)						పైప్ లైన్లు
300		240 అ/2/1	పట్టా	మెట్ట	మల్లేష్(ముత్తయ్య నార్ల)						బోర్లు వగైరా
301		240అ /2/2	పట్టా	ఖుష్కి	పెంటయ్య (మల్లయ్య)						
302		240అ /2/3	పట్టా	మెట్ట	లింగ యాదయ్య (మల్లయ్య)						
303		240ఆ	పట్టా	మెట్ట	సాయిలు (మల్లయ్య బచ్చన్న)						
304	249	249/ అ1	పట్టా	ఖుష్కి	అక్కిపెద్ది వాణి (విజయానంద్)	2.27	249	381	250	248	చెట్లు, బావులు,
305		249/ అ2	పట్టా	ఖుష్కి	అక్కిపెద్ది వాణి (విజయానంద్)						పైప్ లైన్లు
306		249/ ఇ1	పట్టా	ఖుష్కి	అక్కిపెద్ది వాణి (విజయానంద్)						బోర్లు వగైరా
307		249ఆ /1/1	పట్టా	మెట్ట	భాస్కర్ (రాములు చకినాల)						
308		249ఆ/ 1/2	పట్టా	మెట్ట	సద్ దాస్ విజయానంద్ (దామోదర్)						
309		249ఆ /2/1	పట్టా	మెట్ట	నరేష్ (రాములు చకినాల)						
310		249 ఆ/2/2	పట్టా	మెట్ట	సద్ దాస్ విజయానంద్ (దామోదర్)						
311		249 ఆ/1	పట్టా	మెట్ట	చంద్రశేఖర్ (బల్ నర్సయ్యచకినాలు)						
312		249 ఆ/2	పట్టా	మెట్ట	బాస్కర్ (బాల్ నర్సయ్యచకినాలు)						
